RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 18 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మే, 2, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




## ఓటర్ల జాబితాతో బర్త్, డెత్ రికార్డుల లింక్

### - కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

**న్యూఢిల్లీ,మే01:** కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన విడుదల చేసింది. బర్త్, డెత్ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్టు గురువారం ప్రకటనలో వెల్లడించింది. ఓటర్ల జాబితాకు సంబంధించి ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, పౌరులకు ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా చేయడం కోసం దీన్ని ప్రవేశపెట్టింది. దీనికోసం ఎన్నికల సంఘం(ఈసీ) ఇప్పుడు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణ నమోదుల గణాంకాలను సేకరించనుంది.

ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ చేసేందుకు ఎలక్ట్రానిక్స్ విధానంలో వివరాలను తీసుకుంటామని ఈసీ పేర్కొంది. ఈ ప్రక్రియ ద్వారా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు(ఈఆర్ఓ) మరణించిన వారి సమాచారం నేరుగా ఆర్జీఐ ద్వారా తీసుకుంటారు. దీని వల్ల మరణించిన వారి కుటుంబం నుంచి ఫామ్-7 కింద వివరాలు అందేవరకు వేచి చూడాల్సిన అవసరం ఉండదు. అనంతరం బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓ) క్షేత్రస్థాయిలో సమాచారాన్ని మరోసారి ధృవీకరిస్తారు.

## కార్మికుల సంక్షేమమే

# మా ప్రభుత్వ విధానం..

### ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండి..
### సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
### కుల గణనపై మమ్మల్ని ఆదర్శంగా తీసుకోండి..
### కేసీఆర్ చేసిన అప్పులు కట్టడానికే లక్షా 2 వేల కోట్లు అప్పు



**హైదరాబాద్, మే,1,తెలంగాణ పత్రిక:** ఆర్టీసీ కార్మికులు పంతాలకు పట్టింపులకో వెళ్లవద్దని సమ్మె ఆలోచన వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక తీసుకున్న నిర్ణయాలతో ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోందని ఇటువంటి పరిస్థితుల్లో అవతలి వారు రాజకీయ ప్రేరేపితంతో కపుడు మంటతో, అసూయతో విషపు మాటలు నమ్మి సమ్మెబాట పడితే మొత్తం ఆర్టీసీ సంస్థనే దెబ్బతింటుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించాలని మేము చేయగలిదిం ది ఏది ఉన్నా చేస్తామని అన్నారు. ఈ సంస్థ మీది అని గత ప్రభుత్వం హయాంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే బీఆర్ఎస్ పార్టీ 50 మంది కార్మికులను పొట్టనపెట్టుకుంది కానీ మీతో మాట్లాడలేదన్నారు. మేడే సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించి కార్యక్రమం లో సీఎం మాట్లాడారు. ఏ కార్మిక సంఘాల నాయకుల కైనా నా విజ్ఞప్తి ఒక్కటేనని రాష్ట్రానికి వచ్చే ఆదాయ లెక్కలన్నీ మీ ముందే ఉంచుతాను. ఏ పథకం ఆపాలో ఏపథకం ఆపకూడదో మీరే చెప్పండన్నారు.

రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యం బాగోలేదని కార్మిక సోదరులం దరూ సహ కరకించాలన్నారు. ఒక సంవత్సరం అయితే కుదురుకుంటామన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అన్ని వర్గాల కార్మికులు భాగస్వాములయ్యారని, ఉద్యమంలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ కార్మికల పాత్ర మరువలేనిద న్నారు. కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ విధానం అని సీఎం అన్నారు. మేము అధికారంలోకి వచ్చాక సింగరేణి, ఆర్టీసీలో కారుణ్యనియామకాలను సులభతరం చేశామన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కార్మికు లందరూ సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అం ఘటిత కార్మికులను పట్టించుకోలేదని విమర్శించారు. చనిపో యిన కార్మికుల పట్ల కనీసం మానవత్వంతో వ్యవహ రించలేదని ధ్వజమెత్తారు.

## ఆరెంజ్ ఎకానమీ దేశ ఆర్థిక వృద్ధికి కీలకం

### - ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,మే01:** ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైన్మెంట్ సమ్మిట్ 2025ను భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈసమ్మిట్ "కనెక్టింగ్ క్రియేటర్స్, కనెక్టింగ్ కంట్రీస్" అనే థీమ్తో నాలుగు రోజులపాటు ఈ సదస్సు జరగనుంది. కాగా ఈ సదస్సులో 100 కి పైగా దేశాల నుంచి 10,000 మంది డెలిగేట్స్, 1,000 మంది క్రియేటర్స్, 300 కంపెనీలు, 350 స్టార్టప్లు పాల్గొన్నాయి. వేవ్స్ సమ్మిట్ ప్రారంభించిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ..కంటెంట్ క్రియేటర్స్ బాధ్యతాయుత ంగా వ్యవహరించాలని "మనం మనుషులను రోబోట్లుగా మార్చకూడదని, వారిని మరింత సున్నితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.



## కులగణను ఏనాడూ పట్టించుకోని

# కాంగ్రెస్

### - తెలంగాణలోనూ తూతూత మంత్రంగా సర్వే
### - ఎవరో డిమాండ్ చేస్తే తీసుకున్న నిర్ణయం కాదు
### - కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, మే,1,తెలంగాణ పత్రిక: బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదని, దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. మండల్ కమిషన్ నివేదికను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కకు పెట్టిందన్నారు. హస్తం పార్టీ బీసీలను పక్కకుపెట్టి ముస్లింలకు ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. జనగణనలో కులగణన చేర్చాలని సుష్మాస్వరాజ్ ఆనాటి ప్రధానికి లేఖ రాశారు. దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. ఏ సామాజిక వర్గం వెనకబడి ఉందో గుర్తించవచ్చు. వెనకబడిన వర్గాల వారికి ప్రత్యేక పథకాలు రూపొందించేందుకు ఉపయోగ పడుతుంది. కులగణన నిర్ణయం తమ విజయంగా కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెప్పకొంటోంది. అలాంటప్పుడు కాంగ్రెస్ గత 60 ఏళ్లలో ఎందుకు చేయలేదు.

## ప్రణాళికబద్ధంగా పాలమూరు జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

### - రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, మే,1,తెలంగాణ పత్రిక:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ వేగవంతంగా చేయడానికి, ఉన్న సమస్యలను పరిష్కరించి అవాంతరాలను తొలగించ డానికి తాము ప్రాజెక్టులను సందర్శిస్తున్నట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి స్ప ష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగం గా నార్లాపూర్ ఏదుల వట్టెం కరివేన రిజర్వా యర్లలో 50 టీఎంసీల నీటిని నింపడానికి ఆరు నెలల సమ యం పెట్టుకొని అందుకు ఏ ఏ పనులు చేయా లో సమీక్షలో చర్చిస్తామని మంత్రి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం లో నిర్మాణంలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో పంప్ హౌస్ నార్లాపూర్ రిజర్వాయర్, ప్యాకేజీ 3 ఓపెన్ కెనాల్ పనులతో పాటు ఎంజి కే ఎల్ ఐ మొదటి లిఫ్టులోని పంప్ హౌస్ స్విచ్ యార్డ్ పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి తో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ పనులను పరిశీలించేందుకు కోసం హైదరాబాదు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో నార్లాపూర్ రిజర్వాయర్ కు చేరుకున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర మంత్రి జూపల్లి, చిన్నారెడ్డి ఉన్నారు.



## మేడే స్ఫూర్తితో కార్మిక ఐక్యత..

## సమానత్వం కోసం కలిసి నడుద్దాం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మే,1,తెలంగాణ పత్రిక:** కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తు న్నదని, వారి త్యాగం వెలకట్టలేనిదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కార్మికుల త్యాగాలకు నివాళి గా, వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతామని చెప్పా రు. మేడే సందర్భంగా కార్మిక సోదరులకు, శ్రామిక లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మేడే స్ఫూర్తితో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచిందని ఎక్స్ వేదికగా వెల్లడించారు.



## ఇజ్రాయెల్లో కార్చిచ్చు బీభత్సం..

### వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న అధికారులు

జెరూసలెం : హమాస్తో యుద్ధం కొనసాగుతున్న వేళ ఇజ్రా యెల్లో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. జెరూసలెం శివారు లోని అడవుల్లో పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగ అలముకుంది. ఈ కార్చిచ్చుతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. రంగంలోకి దిగిన అధికారులు ఆ ప్రాంతంలోని వేలాది మంది స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ కార్చిచ్చు కారణంగా ఇప్పటివరకూ 14 మంది గాయపడినట్లు స్థానిక మీడియా నివేదించింది. అయితే, ప్రాణ నష్టం గురించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు.

## హెచ్చరించినా మారని పాక్ తీరు..



### సరిహద్దుల్లో కొనసాగుతున్న కవ్వింపు చర్యలు...

శ్రీనగర్: కుక్క తోక వంకరే.. అన్న చందంగా పాకిస్థాన్ తన తీరును మార్చుకోవడం లేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడవడంపైభారత్ హెచ్చరికలు జారీచేసినా పట్టించుకోవడం లేదు. సరిహద్దుల్లో నియంత్రణ రేఖ వెంబడి ఏకపక్షంగా కాల్పులకు తెగబడుతూనే ఉన్నది. వరుసగా ఏడో రోజూ రాత్రి పాక్ రేంజర్లు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. జమ్ముకశ్మీర్లోని నియంత్రణ రేఖ వెంబడి ఉన్న కుప్వారా, ఉరి, అఖ్నూర్ సెక్టార్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ సైనికులు కాల్పులు జరిపారు. అయితే పాక్ రేంజర్ల కాల్పులను భారతఆర్మీ సమర్థవంతంగా తిప్పికొట్టారు. ఈ మేరకు సైన్యం వెల్లడించింది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్పై పాక్ అప్రకటిత కాల్పులు జరుపుతున్న విషయం తెలిసిందే.

## నల్లమల అడవిలో పెద్దపులి మృతి

**హైదరాబాద్, మే,1,తెలంగాణ పత్రిక:** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సింగరాజుపల్లె గ్రామ అటవీ సమీప ప్రాంతంలో పెద్దపులి అనుమానస్పద స్థితిలో మతి చెందింది. సింగరాజుపల్లె గ్రామ అటవీ సమీప ప్రాంతంలోని గంగిరేవు చెరువు ప్రాంతంలో పులి కళేబరాన్ని అటవీ శాఖ సిబ్బంది గుర్తించినట్లు ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా తెలిపారు. పులి 20 రోజుల క్రితం మతి చెందినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. వేటగాళ్ల ఉచ్చులో చనిపోయిందా.. అనారోగ్యంతో మృతిచెందిందా అని తెలియాల్సి ఉంది. మరణించిన పెద్దపులికి ఆత్మకూరు డిఎఫ్ఓ సాయిబాబా ఆధ్వర్యంలో అటవీ శాఖ వైద్య బృందం మరణించిన ప్రదేశంలోనే పోస్టుమార్టం చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## పదవ తరగతిలో సత్తా చాటిన అవుషాపూర్ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక ) :మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ము న్సిపల్ ఔషపూర్ గ్రామంలో గల మెరిట్ హై స్కూల్ లో చదువుతున్నటువంటి బాలాచారి తండ్రి వీరాచారి,585 డి దీక్షిత తండ్రి డి సంతోష్, 577 సిహెచ్ సాత్విక తండ్రి సిహెచ్ సాయిలు 541 విద్యార్థుల ను మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో మొదటి ర్యాంకు సాధించిన బాలచారీ తండ్రి ఇటీవల యాక్సిడెంట్ మరణించారు పేద కుటుంబము అయినందున పై చదువుల కొరకు వై యస్ రెడ్డి ట్రస్టు ఆధ్వర్యంలో పూర్తిగా సహాయం అందిస్తామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు ద్వారానే జీవితంలో నిజమైన విజయాలు సాధించవచ్చని నేటి విద్యార్థులు,ముఖ్యంగా బాలికలు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి తగిన ప్రోత్సాహం అందితే, సమాజంలో తమకంటూ పేరు నిలిపే స్థాయికి చేరుతారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి చంద్ర రెడ్డి సాయిలు వెంకటేష్ మహేష్ సంతోష్ పాల్గొనడం జరిగింది

## చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ మే 01( తెలంగాణ పత్రిక):లక్ష్మీదేవి పల్లి మండలం చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు ( సిఎస్ఈబి ) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## రెడ్ స్టార్ క్రికెట్ జట్టుకి టీ షర్ట్స్, బ్యాట్ పంపిణీ



కొడిమ్యాల మే 01. ( తెలంగాణ పత్రిక) :కొడిమ్యాల మండల కేంద్రంలో ఈ వేసవి కాలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ క్రికెట్ జట్టు కు కీ.శేఎం గుజ్జేటి మహేష్ (గ్రేహౌండ్స్ కానిస్టేబుల్) జ్ఞాపకార్థం వారి సోదరుడు గుజ్జేటిలవకుమార్. టీ షర్ట్ లను అందించారు. ఇట్టి టీ షర్ట్ లను గుజ్జేటి లవ కుమార్ మరియు ఆర్ ఆర్. స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఇట్టి యూత్ సభ్యులకు నాతే ప్రదీప్ (రిటైర్డ్ ఆర్మీ) క్రికెట్ బ్యాట్ నీ అందజేశారు.. టీంకు. టీ షర్ట్స్ అందించిన గుజ్జేటి లవ కుమార్ మరియు క్రికెట్ బ్యాట్ అందించిన నాతే ప్రదీప్ కు రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు, రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

గుండాల, తెలంగాణ పత్రిక: గుండాల మండలం బండ కొత్తపల్లి గ్రామానికి చెందిన బాదే. దాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ద్వాప కృష్ణారెడ్డి ప్రో బలం తో ఆలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ద్వార ఉపేందర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంగా5000/-లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నను బాల ఎర్రయ్య, జిల్లా నాయకులు గోపాలస్ రాములు, ఎస్సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ దాస్ యాదగిరి, మాజీ వార్డు సభ్యులు నన్ను బాల మహేష్, నాయకులు అశోక్ యాకన్న శేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## వీణవంకలో ఘనంగా సామూహిక హనుమాన్ మాలాధారణ మహోత్సవం...





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 1. వీణవంక మండల కేంద్రంలో గురువారం సామూహిక హనుమాన్ మాలధారణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ పెద్ద జయంతిని పురస్కరించుకుని, హనుమాన్ భక్తులు 21 రోజుల హనుమాన్ మలధారణకై, 50 మంది హనుమాన్ భక్తులు సామూహికంగా మాలధారణ చేసుకోవడం పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ ఆస్థాన అర్చకులు దబ్బెట సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో మాలాధారణ చేసి, భక్తులచే ప్రత్యేక పూజలు జరిపారు. మాల ధారణలో భక్తులు కఠిన నియమాలు పాటిస్తూ, ప్రతిరోజు పాటించవలసిన నియమాలను తెలియజేస్తూ, నిత్య భగవత్ ఆరాధన చేయాలని, హనుమాన్ మాల ధారణ స్వాములకు వివరించారు. మాల స్వీకరించిన అనంతరం స్వాములు శ్రీరామ నామాన్ని జపిస్తూ, వెంకటేశ్వర స్వామి టెంపుల్, ఆంజనేయ స్వామి టెంపుల్ ప్రదర్శనలు చేస్తూ, టెంకాయ కొట్టి, స్వామి వార్లను దర్శించుకున్నారు. అనంతరం హారతి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ముష్కి శ్రీనివాస్, ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం, కొండ్ర శ్రీనివాస్, స్వాములు కొలుపుల మహేష్, చీర నరేష్, మహేష్, నరేష్, మల్లేష్,ముష్కి రంజిత్, మర్రి రణధీర్, చిన్నాల శ్రీకాంత్ , వంశీ, కన్నె స్వాములు శివకుమార్, రమేష్, సాయి, అఖిల్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం చేసేందుకే రిజర్వేషన్లు

**రాహుల్, ఖర్గే, సిఎం, పీసీసీ చీఫ్ చిత్రపటాలకు జగిత్యాల లో పాలాభిషేకం**



మే 1 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం :సామాజిక న్యాయం చేసేందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్స్ తోనే నిమ్న వర్గాలు ఫలాలు పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లు అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటాలకు నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,మాజీ మంత్రి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గత ఎన్నికల ప్రణాళికలో కుల గణన చేపడుతామని హామీ ఇవ్వడం తోపాటు కుల గణన చేపట్టాలనే రాహుల్ గాంధీ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం తలొగ్గి కుల గణన చేపడుతామని ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.,కుల గణన తోనే ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారికి జనాభా వివరాలు వెల్లడవుతాయని చెప్పారు. సమాజంలోని నిరుపేద వర్గాలకు న్యాయం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కులగణన అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చిందనీ,జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ మేరకు జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ విధి లేని పరిస్థితుల్లో కులగణన చేపట్టాలని ముందుకు రావడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే నిబంధనలను సవరించి ప్రస్తుతం బలహీన వర్గాలకు అమలు చేస్తున్న 29 శాతం రిజర్వేషన్ల స్థానంలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు. విద్యా ఉద్యోగ అవకాశాలు కేవలం ప్రభుత్వ కార్యాలయాలోనే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో సైతం అమలు చేయాలని,ప్రైవేట్ పాఠశాలల్లో సైతం రిజర్వేషన్లు అమలయ్యేలా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమను గౌరవిద్దాం.. కార్మికులను గుర్తిద్దాం..

**కార్మిక కర్షకా లోకానికి "మే డే " శుభాకాంక్షలు - శానబోయిన రాజ్ కుమార్**



నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక) దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్లో టి ఎ డి యు మండల అధ్యక్షులు బూర రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మే డే " కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన టిఏడియు రాష్ట్ర సలహాదారుడు శానబోయిన రాజ్ కుమార్..మే డే" సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి మరి ప్రయాణికులను ఎప్పటికప్పుడు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుస్తుంటారు..అట్లాంటి ఆటో డ్రైవర్లు ఈరోజు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకునే విదంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు..దుగ్గొండి మండలానికి చెందిన ఆటో డ్రైవర్లు ఎంతో శ్రమకు ఓర్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటారు అని తెలియచేస్తూ డ్రైవర్లందరూ క్రమశిక్షణగా ఉండాలని అధికారులతో సఖ్యతగా ఉండాలని కోరారు..ఈ కార్యక్రమంలో తాడు గౌరవాధ్యక్షులు నరసింహ, కార్యదర్శి దండు రాజు, గైని భాస్కర్ దుగ్గొండి మండలంలోని వివిధ అడ్డాల అధ్యక్షులు తెప్ప శంకర్ , పొగాకు దేవేందర్, గోవిందు అశోక్, రవిచందర్ , ఎండీ పాషా , చల్ల సురేష్ , బుర్రి రాజేందర్..ఆటో డ్రైవర్లు వాసం రాజు , సాంబ మూర్తి , శివ , దయాకర్ , ప్రశాంత్ , సతీష్ , పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు..

## చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పోరాటలకు సిద్ధంకండి

### సిపిఐ అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్.



హుస్నాబాద్ ప్రతినిధి మే 1 (తెలంగాణ పత్రిక) చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికలోకం ఉద్యమించాలని సిపిఐ అక్కనపెట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్ పిలుపునిచ్చారు గురువారం రోజున మే డే పురష్కరించుకొని అక్కనపెట మండలంలో అనేక గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగురవేశారు ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పని గంటలు తగ్గించాలని చికాగో లో కార్మికులు చేసిన పోరాట ఫలితమే చట్టాలు వచ్చాయని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక లోకం 139 సంవత్సరాలుగా మే డే ను పండుగ దినంగా ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు అనేక సమస్యలను సవాళ్ళను ఎదుర్కోవల్సిన సమయం ఆసన్నమైందని, అందరు ఐక్యంగా ఉంది పోరాడాలని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను నిర్వీర్యం చేయాడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చారని దీనివల్ల కార్మికుడు శ్రమ దోపిడీకి గురవుతారని, రక్షణ లేకుండా పోతుందని, కార్మిక శాఖ ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలు అందె పరిస్థితులు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 139 వ మే డే సందర్భంగా కార్మిక లోకం ప్రతిన బూని కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, శ్రమ దోపిడీ లేని వ్యవస్థ కోసం, హక్కుల సాధన కోసం సంఘటీత, ఆసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా పోరాటలకు సిద్ధం కావాలని భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శులు మాచర్ల శ్రీనివాస్,లింగాల బాబు,రాయికుంట అశోక్, గట్టు బాబు, బొల్లం రమేష్,సీనియర్ నాయకులు చిట్టల కొమురయ్య, గంబీరపుమధుసూదన్, శ్రీకాంత్,శివ, శ్రీజన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు



మే 1 ( తెలంగాణ పత్రిక) పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి విజయాన్ని సాధించిన విద్యార్థులు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో కలెక్టర్ స్పందిస్తూ, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించండి" అని ఆకాంక్షించారు. అనుతీర్ణులైన విద్యార్థులు అధైర్యపడవద్దని, తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటూ విజయం వైపు ప్రయాణం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.

## వీరాపూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక): జిల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సందర్శనలో భాగంగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామాన్ని సందర్శించారు. గ్రామములోని లబ్దిదారులతో నేరుగా చర్చించి వారి యొక్క ఇబ్బందులను స్వయముగా అడిగి తెలుసుకున్నారు. నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనితీరును పరిశీలించారు. బేస్ మేట్ లెవెల్ బిల్లులు రావడం లేదని... నలుగురికి మంజూరీ కాలేదని.. వారికి మంజూరీ ఇప్పించాలని కోరారు. లబ్దిదారులు మిగతా 44 మంది వెంటనే ప్రారంబించుకోవాలని... వెంట వెంటనే డబ్బులు ఇప్పించుటకు ప్రయత్నిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల విషయములో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా త్వరలో పరిష్కరించుతామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ పీడీ దామోదర్ రెడ్డి, ఎంపీడీవో, ఎంపిఓ, పంచాయతీరాజ్ ఏఈ, ఐకెపి ఎపిఎం, ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు ఎర్రదండు





సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డిలో ఎర్రదండగా కదిలి వచ్చిన సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మేడి వేడుకలు నిర్వహించడం జరిగినది. రాష్ట్ర సిఐటియు అధ్యక్షులు చుక్కారాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 4 కొత్త చట్టాలను తెచ్చిందని వాటిని ఆమోదయోగం చేయకూడదని ఆయన డిమాండ్ చేశారు. శ్రామికుల శ్రమను దోపిడీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం శ్రామికులను మోసం చేస్తుందని ఆయన తెలిపారు. శ్రామికుల రామా దోపిడి కోసం మనము మే 20వ తేదీన దేశవాప్త బందుకు అందరం సిద్ధంగా ఉండాలని ఎర్రదండు ముందంజలో ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నిసార్లు కామ్రేడ్లు అందరు కలిసి కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసిన పట్టించుకోవడంలేదని ఇలాంటి అప్పుడు కార్మికుల శ్రమ దోపిడిని దోచుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన డిమాండ్ చేశారు. మేడే వేడుకల్లో ఎంతగనం జనం పాల్గొనడం నిదర్శనమని ఈ మేడే వేడుకలను చూసి కేంద్ర ప్రభుత్వానికి చులకన అనిపించట్లేదా అని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం కార్మికులకు అర్షకులకు మేడే పండుగ రోజు అని అలాంటి అప్పుడు మేడే వేడుకలకు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ఏమిస్తుందని ఆయన డిమాండ్ చేశారు. లేనిపోని అభివృద్ధి కార్యక్రమాలని ఉన్న డబ్బులన్నీ వడపోసుకుని వెళ్ళిపోతుంటే కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఇరువైన జరిగే బందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు.

## కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక )అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవం వేడుకలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో ఘనంగా ఫ్లాగ్ హొస్టింగ్ చేసి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జల నగేష్ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక లోకానికి మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు అన్ని తేలీపరు అన్ని రంగాలలో కార్మికులకు సముచిత గౌరవం లభించాలని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఫలాలను వారికి అందాలని సూచించారు,



# సంపాదకీయం

## అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు. టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు. ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది. కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ– దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా? 1960–70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు? సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేధావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. అమెరికన్ విద్యా సంస్థల క్యాంపస్‌లన్నీ ఉదారవాదులతో, వామపక్ష మూకలతో నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఎక్కడికక్కడ క్యాంపస్ నిరసనకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. ఈ నిర్ధారణను చాలా మంది వ్యతిరేకించవచ్చు. ఇప్పుడు జరుగుతున్నదానికి కారణం ట్రంప్ అనే వ్యక్తికి ఫాసిస్టు మైండ్‌సెట్ ఉండడమే అని వారు అంటారు.

## కోటగిరిలో ఘనంగా 139వ. మేడే వేడుకలు

### సిఐటియూ జెండాను ఆవిష్కరించిన మండల జిపి యూనియన్ అధ్యక్షురాలు రాజేశ్వరి....





కోటగిరి తెలంగాణ పత్రిక మే 1:కోటగిరి మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సి.ఐ.టి.యూ. జెండాను మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షురాలు వాగ్మారే రాజేశ్వరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా వాగ్మారే రాజేశ్వరి మాట్లాడుతూ.... కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మేడే వేడుకలను చేసుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు .ప్రపంచ కార్మికులను ఏకం చేసి హక్కులను సాధించుటకు, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. అమెరికాలోని చికాగో పట్టణంలో కార్మికులు 18 గంటలు పని దినాన్ని వ్యతిరేకిస్తూ, 8 గంటల పని దినాలు కావాలని జరిపిన ప్రదర్శన పై అమెరికా పోలీసులు జరిపిన కాల్పుల్లో 8 మంది కార్మికులు బలయ్యారని గుర్తు చేశారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలు అర్పించిన నాయకులను స్మరించుకున్నారు.వారి పోరాట బాటలో మరింత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని గ్రామపంచాయతీ కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల జిపి అధ్యక్షులు అర్జున్, నాయకులు శేఖర్, జాకీర్ హుస్సేన్, లింగం,సందీప్, చాందిబాయి,జెండా పోశెట్టి సైదయ్య, భూమవ్వ ,సాయవ్వ పాల్గొన్నారు.

## నిజామాబాద్ నారాయణ ఒలంపియాడ్ స్కూల్ ప్రభంజనం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 01:ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో నిజామాబాద్ నారాయణ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.నిజామాబాద్ ఎజిఎం శివాజీ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మార్కుల పరంగా చూస్తే బి.నాయక్ (587) ఎన్.నిఖిల (580) మార్కులు సాధించారని మొత్తం 29 మంది విద్యార్థులు ఉండగా 580 పైగా ఇద్దరు విద్యార్థులు,570 పైగా నలుగురు,560 పైగా ముగ్గురు,550 పైగా 16 మంది విద్యార్థులు మిగిలిన నలుగురు ప్రథమ శ్రేనా ఉత్తర్వులు అయి నిజామాబాద్ పట్టణంలో రికార్డులను సృష్టించారని తెలిపారు. ఈ వేడుకలో పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, డిజీఎం రమణారెడ్డి,ఎజీఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ..పదవ తరగతి బ్యాచ్ లోనే ఇంతా అద్భుతమైన ఫలితాలను అందించడానికి తల్లిదండ్రులకు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే సంవత్సరంలో కూడా ఇంతకంటే అద్భుతమైన ఫలితాలను అందించాలని తెలిపారు.

## పిల్లల బంగారు భవిష్యత్తే సాయి ఎక్సలెంట్ స్కూల్ లక్ష్యం..!!

### - ఏకలవ్య సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి..
### - విద్యార్థిని అభినందించిన సీఐ ఇంద్ర సేనారెడ్డి..



కొత్తగూడెం ఆర్ సి ఇమేజ్ ఒకటి (తెలంగాణ పత్రిక )) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూలూరుపాడు :- పిల్లల బంగారు భవిష్యత్తే తల్లిదండ్రుల లక్ష్యం. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తుంటారు. రోజురోజుకూ ఆంగ్ల మాధ్యమానికి ఆదరణ పెరుగుతుండటంతో ఆ దిశగా చదివించాలని ఆశపడుతుంటారు. ఇందుకు చక్కటి వేదికగా నిలుస్తోంది జూలూరుపాడులోని సాయి ఎక్సలెంట్ స్కూల్ ఇక్కడ నిరుపేదల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. అన్ని సదుపాయాలు కలిస్తూ ఆంగ్ల మాధ్యమంలో బోధన చేస్తున్నారు. విద్యతోపాటు అన్నీ సదుపాయాలు ఉన్నాయి. జూలూరుపాడు మండలం కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్ లో బోడ. ప్రజ్ఞ తేజ అనే విద్యార్థి ఏకలవ్య సీటు సాధించడం జరిగినది. ఈ సందర్భంగా సిఐ ఇంద్ర సేనా రెడ్డి బి. ప్రజ్ఞ తేజని మరియు తల్లిదండ్రులైన బి.కృష్ణని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్ లో నవోదయ , గురుకులం, మరియు ఏకలవ్య లో సీట్లు అత్యధిక స్థాయిలో సీట్లు సాధించినందుకు స్కూల్ మేనేజ్మెంట్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్.హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో పేరు గడించినందుకు విద్యార్థి ,విద్యారినిలుకు,మరియు తల్లిదండ్రులకు, ముఖ్యంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ మరియు నాగరాజు అభినందనలు తెలియజేశారు.

## పెగడపల్లి లో 139వ మే డే ఉత్సవ ర్యాలీ

### ఏఐటిసి జెండా ఆవిష్కరణ



పెగడపల్లి (తెలంగాణ పత్రిక మే 1) ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంతో పాటు కీచులాటపల్లి ఎల్లాపూర్ రాజారాం పల్లి లో ఏ ఐ టి సి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగాయి మండల కేంద్రంలో ఏఐటిసి ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం భూమేశ్వర్ ఏ ఐ టి యు సి జండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఈ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా హాజరై ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ 1886 లో చికాగోలో హే మార్కెట్లో యాజమాన్యం కార్మికులకు మధ్య పోరాటంలో కార్మికులు రక్తం చిందించారని అమరవీరుల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారని అన్నారు చికాగో అమరవీరుల స్ఫూర్తితో పని గంటలు తగ్గించాలని కార్మికులు సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించుకున్న 8 గంటల రద్దు చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయని సమాన పనికి సమాన వేతనం చట్టం అమలు చేయాలని బోనస్ యాక్టర్లను తొలగించి ఉద్యోగ భద్రత దెబ్బతీసే విధంగా టైం బాండ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని అమలు చేయబోతుంది అని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మార్చారు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేశారని అన్నారు అసంఘటిత కార్మిక రంగంలోని కార్మికులు ఐక్యంగా ఉండి సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు పని భద్రత కల్పించాలని పిఎఫ్ ఈపీఎఫ్ గ్రాంట్ ఇవ్వాలని కార్మికుల హక్కులను పోరాడి సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శనిగరపు ప్రవీణ్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లారపు నరసయ్య ఏఐటీయూసీ మండల కన్వీనర్ రాచర్ల సురేష్ బొమ్మెన శంకర్ బొమ్మన బాబు సిగిరి రాజ్ కుమార్ ఆత్మకూరి రాజేశం తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ పి హెచ్ సి సందర్శించిన డి ఎం హెచ్ ఓ



ధర్మసాగర్ మే 1 (తెలంగాణ పత్రిక):జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రి ఆవరణలో ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.ఆస్పత్రిలో లేబరేటరీ ఫార్మసీ ప్రసూతి గదిని దీర్ఘకాలిక వ్యాధులు అయిన హైపర్ టెన్షన్ డయాబెటిస్ జబ్బులతో బాధపడుతున్న వారు ఏ గ్రామాల్లో ఎంతమంది ఉన్నారనే వివరాలు తెలుసుకున్నారు.అనంతరం ఎల్కుర్తి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శించి ఓఆర్ఎస్ నిలువ టి డి ఎ ఆర్ వి వ్యాక్సిన్లు ఎన్ సి డి మందుల నిలువ రిజిస్టర్లను పరిశీలించారు.ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆలయం మందిర్ ఉప కేంద్రాలను ఉదయం 9:30 గంటల నుండి మధ్యానం 2:30 గంటల తర్వాత వీరి వెంట డాక్టర్ శ్యాం ప్రసాద్ డాక్టర్ స్వాతి హెల్త్ సూపర్వైజర్ రామ్మోహన్ రావు ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి వెడ్మ ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం




తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 01:–ఉట్నూర్ మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనికీ చెందిన సలాది అనిత గారు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఫౌండేషన్ తరుపున తనవంతుగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కోరెంగ అక్షయ్,తదితరులు ఉన్నారు

## సాయి ఎక్సలెంట్ మరో అద్భుత ప్రభంజనం..



కొత్తగూడెం ఆర్ సి మే 1 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు, 202–25లో 10వ తరగతి ఫలితాలలో తొలి ప్రయత్నం లోనే 100% ఉత్తీర్ణతతో సాయి ఎక్సలెంట్ స్కూల్ విజయకేతనం ఎగరవేసింది. మండల స్థాయిలో గాయత్రి 518/600, గౌరీ 446/600, భవ్య 412/600, రాకేష్ 403/600, తరుణ్ 449/600, రాంశ్రీ 398/600, జాషువా 425/600, ఇందు 429/600, వరుణ్ 477/600, ఉమానంద్ 361/600, సూర్యం 394/600, నాగేశ్వరి 442/600, తిరుపతిరావు 423/600, రత్న కుమార్ 432/600 మార్కులు సాధించగా వీరిని కరస్పాండెంట్ హుస్సేన్ , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందిం చారు.

## పదవ తరగతి ఫలితాలలో 554 మార్కులతో మండల సెకండ్ ర్యాంక్ సాధించిన గాదె హిమాజ



పాలకవీడు తెలంగాణ పత్రిక మే 1:సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవనిపురం లో గల డిసిఎల్ హై స్కూల్ విద్యార్థిని గాదె హిమాజ పదవ తరగతి పరీక్షల్లో 554 మార్కులు సాధించి స్కూల్ ఫస్ట్, మండల స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించినది. ఈ సందర్భంగా డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస రాజు, సిజిఎం నాగ మల్లేశ్వర రావు,స్కూల్ సెక్రటరీ ఎన్. తిరుపతి రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జి దేవాసియ లు విద్యార్థిని హిమాజ ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఆమె కృషి, పట్టుదల, టీచర్ల మార్గదర్శకత వల్లనే ఈ ఘనత సాధించగలిగిందన్నారు. హిమాజ తండ్రి శంకర్ నారాయణ అదే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. హిమాజ మాట్లాడుతూ నా విజయానికి కోసం తండ్రి, తల్లి, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది అందరి సహకారానికి ఫలితమని పేర్కొంది.ఈమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.

## పది ఫలితాల్లో మండల టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అనూష




ధర్మసాగర్ మే 1 (తెలంగాణ పత్రిక): పెద్దపెండ్యాల జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు బుధవారము విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 100 శాతం ఉతీర్ణతను సాధించారని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో 28 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు ఉన్నతమైన మార్కులు సాధించారు. వారిలో ఎదునూరి అనూష 565 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా మండల టాపర్ గా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2 వ ర్యాంకు సాధించింది. పెంజర రవళిక 548 తోట వివేక్ 545 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరినీ ఇంచార్జి ప్రధానోపాధ్యాడు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నరేందర్ లక్ష్మారెడ్డి నరహరి సీఆర్పీ రనూప రాహుల్ శ్రీనాథ్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయం

గోదావరిఖని:మే1( తెలంగాణ పత్రిక ప్రతినిధి).రామగుండం నియోజకవర్గం 18వ డివిజన్ పరిధిలోని అల్లూరు గ్రామంకు చెందిన పులి రాకేష్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఎన్ఆర్ఐ వ్యాల్ల హరీష్ రెడ్డి స్పందించారు. వైద్య ఖర్చుల కోసం రూ.10 వేలను రాకేష్ కు వీహెచ్ఆర్ టీం సభ్యులు అందించారు. గురువారం 8ఇంక్లైన్ కాలనీ ఫౌండేషన్ ఇంచార్జ్, మొలుగూరి శ్యామ్ ఆధ్వర్యంలో సభ్యులందరూ రాకేష్ ను పరామర్శించి ఆ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా పులి రాకేష్ టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు యశ్వంత్, కన్నం ఆకాష్, బత్తిని శివప్రసాద్, వంశి, బాదే అక్షిత్, గుడిసెల అన్వేష్, దుర్గం వాసు, పొన్నగంటి రాజు, గుడిసెల పరమేష్ లతోపాటు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి తిరుమల్, కడమండ శ్రీహరి కొండ సురేష్ లతో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్



ధర్మసాగర్ మే 1(తెలంగాణ పత్రిక):గురువారం మేడే సందర్భంగా హైదారాబాద్ లోని రవీంద్రభారతిలో భవన నిర్మణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ కు కార్మిక సేవలకు గాను గుర్తించి ప్రభుత్వం శ్రమశక్తి అవార్డును ముఖ్యమంత్రి ఏనుముల రేవంతరెడ్డి లేబర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ప్రధానంచేశారు. ఈ సందర్భంగా బి ఎన్ ఆర్ కే ఎస్ ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘంలో 2006 నుండి ఇప్పటివరకు2025వరకు పని చేస్తున్నానని ధర్మసాగర్ మండల కోశాధికారిగా 2006 నుండి పని చేస్తూ గ్రామ గ్రామాలలో కమిటీలు వేస్తూ మండల సభలను 2007 వరకు నిర్వహించాననీ 2008 లో జనగామ లో జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా మహా సభను భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పది వేల మంది కార్మికులతో మహా సభను నిర్వహించి వరంగల్ జిల్లా కమిటీ వేయగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికై 2011 వరకు పని చేసి జిల్లా కార్యదర్శిగా పనిసేస్తూ సభలు సమావేశాలు నిర్వహిస్తూ 2013 ఎనిమిదో నెలలో మడికొండలో జిల్లా మహాసనను ఏర్పాటు చేసి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డానని అధ్యక్షులు అయిన నాటి నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లో గల 51 మండలాలలో కార్మికులను ఏకం చేసి మండల కమిటీలను వేసానని కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు పలువురు ఎంఎల్ఏ లను మంత్రులను జిల్లాకలెక్టర్లను కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ ప్రజా కార్మిక సమస్యల కోసం పలు కార్యక్రమంలో పాల్గొంటూ చాకచక్యంగా పని చేస్తూ 6 సంవత్సరాలు కొనసాగి 2019 లో బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకోబడి కొనసాగుతూ 2023 న బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడి ప్రస్తుతం కొనసాగుతున్న నన్ను గుర్తించి నాకు 2025 సం మేడే రోజున శ్రమ శక్తి అవార్డును ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రెవంతరెడ్డి మంత్రులు లేబర్ డిపార్మెంట్ ఆధ్వర్యంలో అవార్డును ప్రధానం చేశారని శ్రమశక్తి అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు వారికి నా యొక్క ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ అవార్డు పొందడానికి కారణమైన భవన నిర్మాణ రంగాల కార్మిక సోదరులకు నాయకులకు నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉద్యమించాలి

## బి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు



నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక) ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాల సవరణను చేయడం సరికాదని బి ఆర్ టి యు రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఈరోజు 139 వ మేడే ను పురస్కరించుకొని బిఆర్ టి యు అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్, మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం, ముందు ప్రైవేట్ స్కూల్స్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో నెహ్రూ బొమ్మ, దగ్గర ఐస్ క్రీమ్ కార్మికుల ఆధ్వర్యంలో పాత ఎమ్మార్వో ఆఫీస్, ముందు రిక్షా కార్మికులు, షాపు గుమస్తాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ఘనంగా మేడే ఉత్సవాలు జరిపి మేడే జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గానికి రక్షణగా ఉన్న 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లుగా చేస్తూ పార్లమెంటులో చట్టాలు చేయడం సరికాదని దీనికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత కార్మికులు సంఘటితమై సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ భువనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ దాడువా యూనియన్ రాష్ట్ర నాయకులు పెరమండ్ల రవి జిల్లా అధ్యక్షుడు నాయిని వేణు చంద్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శీను డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాములు కడారి అనిల్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసి నర్సింగరావు గడ్డం సమ్మయ్య అధ్యక్షుడు అల్వాల రాజు రిక్షా కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు వేడిగా శ్రీనివాస్ ప్రైవేట్ స్కూల్ డ్రైవర్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు రాజు ఐస్ క్రీమ్ యూనియన్ అధ్యక్షుడు అన్న బోయిన రాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చికాగో అమరుల స్ఫూర్తి తో కార్మికుల హక్కుల కోసం కార్మిక లోకం ప్రతిగటించాలి

## రేఖంపల్లిలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ




నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక) వరంల్ జిల్లా దుగ్గొండి మండలం రేఖంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సెంటర్లో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో మెడే సందర్బంగా ఐఎఫ్టియు జెండాను గట్టికొప్పుల ఐలయ్య కార్మికులు ఆవిష్కరణ చేశారు. అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా నాయకులు జక్కుల తిరుపతి, పిడియోస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజిలేని పోరాటాలు చేయాలనీ, పోరాడితే పోయేది ఏమిలేదని, సంగటిత, అసంగా టీత రంగం లో కార్మికులు లక్షలాది కార్మికుల కి ఎలాంటి భద్రత,రక్షణ లేకుండా, సరైన వసతి లేకుండా పని చేస్తున్నారని, హమాలీ కార్మికుల సంక్షేమ%శీ% కోసం బోర్డు ఏర్పాటు చేయాలనీ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఐఎఫ్ టి యు కి ఉన్నది అని, నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని రద్దు చేసి కేవలం 4 చట్టం గా మార్చిందని, కార్మికుల హక్కులని కాల రాసిందని, ధనవంతుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం కోసం కార్మికుల ని కట్టుబానిసగా, ఎట్టి చాకిరీ చేసుకునే చట్టాలని చేసిందని, కార్మికుల సంక్షేమ%శీ% పూర్తి గా మరిచివేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు. అందుకే కార్మికులు చీకాగో కార్మికుల ని స్ఫూర్తి గా తీసుకొని పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం హమాలీ వర్కర్స్ యూనియన్ బొమ్మరాబోయిన రాజేందేర్, కొత్తూరు ఐలయ్య, మాట్టేవాడ పవన్, బొమ్మేరాబోయిన నరసింమస్వామి,పొన్నం ప్రేంసాగర్,కోటి, పింగిలి రవీందెర్, మాదారపు సాంబయ్య, పిడుగు రాజు,పొన్నం మమ్ముటి, నిరటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి...

## - డాక్టర్ బి.రవీంద్ర నాయక్, ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర సంచాలకుడు




నంగునూరు మే 01(తెలంగాణ పత్రిక):ఆరోగ్య కేంద్రాలు ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆసుపత్రులని, ఇక్కడకు వచ్చే రోగులను ప్రేమగా ఆహ్వానించి మెరుగైన వైద్య సేవలందించాలని రాష్ట్ర ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుడు డాక్టర్ బి.రవీందర్ నాయక్ సూచించారు. సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం రాష్ట్ర ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుడు డాక్టర్ బి.రవీందర్ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. ఆయనతో పాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.పల్వన్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా బి.రవీంద్ర నాయక్ ఆరోగ్య కేంద్రంలోని ఓపీ రిజిస్టర్లు, ఫార్మసీ స్టోర్, లాబొరేటరీలు, వార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, మందుల నిల్వలపై సమీక్ష జరిపారు. అనంతరం డీఎంహెచ్వో అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఆరోగ్య కార్యక్రమాలపై అధికారులు, సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని, హై రిస్క్ గర్భిణీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన సదుపాయాలు ఉన్న ఆసుపత్రులకు ప్రసవానికి పంపించాలన్నారు. ఆశా కార్యకర్తలు 102 వాహనాల ద్వారా గర్భిణులను ట్యాగ్ సెంటర్లకు తీసుకురావాలన్నారు. గృహసందర్శన సమయంలో ఒకే కార్యక్రమానికి పరిమితంగా కాకుండా, అన్ని ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష చేయాలని సూచించారు. అవసరమైన చికిత్సలు, ఫాలోఅప్ చేయాలని చెప్పారు. మహిళల కోసం ఆరోగ్య మహిళా క్లినిక్ లు, తల్లి-బిడ్డల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పిల్లవాడికి వ్యాధినిరోధక టీకాలు 100 శాతం సమయానికి అందేలా చూడాలని చెప్పారు. గర్భిణీ నమోదు నుంచి సుఖ ప్రసవం వరకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, హైపర్ టెన్షన్, చక్కెర వ్యాధి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు, మొదటి మూడు నెలల వరకు పరీక్షలు, పాలో అప్ లు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఆరోగ్య కార్యకలాపాల్లో రాష్ట్రానికి ఆదర్శంగా నిలపడానికి అన్ని ఆరోగ్య సూచికల్లో అభివృద్ధి సాధించాలన్నారు. రికార్డులు కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ లు డాక్టర్ రేవతి, డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆనంద్ డాక్టర్ నారాయణ రావు, డాక్టర్ అరుణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమాన వేతనాలు పరిశ్రమలు

# రక్షణకై కార్మిక వర్గం పోరాడాలి

## - 139వ మే డే సభల్లో ఐ ఎఫ్ టి యు నాయకులు- పలు డిపార్మెంట్లలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు




కొత్తగూడెం టౌన్ మే01( తెలంగాణ పత్రిక): ప్రపంచ కార్మిక కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ జరిగాయి.ఐఎఫ్టియు కార్యాలయం వద్ద ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేయగా అనంతరం ఈ కార్యక్రమాలను విదేశించి ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్య ప్రసంగిస్తూఈ సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవం పండుగ కాదని ప్రభుత్వాలు పాలకవర్గ పార్టీలు వారి వందిమాగదులు ప్రచారం చేస్తున్నట్లుగా ఉత్సవాలు కానే కాదని కార్మిక హక్కుల కోసం 8 గంటల పని దినం సాధన కోసం చికాగో నగరంలో జరిగిన వీరోచిత పోరాటంలో 13 మంది కార్మికులు ప్రాణ త్యాగంతో వచ్చిన పోరాట స్ఫూర్తి దినమని ఆయన అన్నారు.139 ఏళ్ల క్రితం 8 గంటల పని ధినాలని సాధించి పెట్టిన చికాగో అమరుల స్ఫూర్తికి వ్యతిరేకంగా దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు కార్పొరేట్ సంస్థలకు కట్టు బానిసగా కార్మికులను మార్చేందుకు పూనుకున్నారని 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడు లను తీసుకువచ్చారన్నారు.పరిశ్రమలను ప్రైవేటీకరించటం కార్మిక వేతనాలు కుదించటం ఉద్యోగాలను తొలగించటం కలిగి సంపదలను అంబానీ,అదాని,మోడీ మిత్రులైన కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా దేశాన్ని లూటీ చేయడానికి ఏజెంట్ గా మోడీ మారాడని విమర్శించారు.ఐఎఫ్టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు సమాన వేతనం చట్టబద్ధహక్కులు పరిశ్రమల రక్షణకై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎఫ్టియు ఆధ్వర్యంలో 139 వ మేడే సందర్భంగా ఐఎఫ్టియు కార్యాలయం రైటర్స్ బస్తి,సెంట్రల్ వర్క్ షాప్ సింగరేణి హెడ్ ఆఫీస్ బాబు క్యాంప్,మెయిన్ వర్క్ షాప్ బంగ్లోస్ ఆనందఖని రామవరం లలో జెండా ఆవిష్కరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ యన్ సంజీవ్,రాష్ట్ర కార్యదర్శి కాపు కృష్ణ, బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎండి అలీముద్దీన్,నాయకులు జి సంజీవరావు,కే వాసు, శరత్, రామకృష్ణ, మారుతీరావు,అలీముద్దీన్,సురేష్,కిరణ్, రాధమ్మ, నిర్మల, నాగలక్ష్మి, సంధ్య, కరుణ,మణమ్మ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం



కోటగిరి తెలంగాణ పత్రిక మే 1.కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139వ. మేడే దినోత్సవాన్ని, కార్యక్రమాలను నిర్వహించారు. కోటగిరి బస్టాండ్ అవరనలో ఎర్ర తోరణాలతో కార్మికులు పండగ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ పార్టీ జెండాను సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్, ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నల్లగంగాధర్, తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం జెండా ను మండల అధ్యక్షులు బి. వెంకట్ గౌడ్ ఆవిష్కరించారు. కార్మికులు టపాసులు కాలుస్తూ సీట్లు పంచుకోవడం మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదాలతో హోరెత్తించారు. అనంతరం నల్ల గంగాధర్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ. విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... ముందుగా కార్మిక వర్గానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు యంత్రాలుగా కాకుండా మనుషులుగా గుర్తించాలని కార్మికులకు ఎనిమిది గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వినోదం కల్పించాలని, సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని 1886లో మే 1న పోరాడి హక్కులు సాధించుకున్న సందర్భంగా స్ఫూర్తితోనే మేడే నిర్వహిస్తారని అన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధాలను అవలంబిస్తుందని కార్మిక వర్గం కోసం కార్మిక సంక్షేమం కోసం కార్మిక బోర్డు ఎందుకు నిర్వహించలేదని అన్నారు. కొత్తపల్లి సహకార సంఘం చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ.... కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీలు ఎర్రజెండా పార్టీ ఒకటేనని అన్నారు.మే డే స్ఫూర్తితో కార్మిక కార్మిక వర్గం ఒకటిగా ఉండి ముందుకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దూదియా నాయక్ మేదరి శివ సున్నం శరత్ నీలి శంకర్ ప్రింటర్స్ అండ్ ఎలక్ట్రానికల్ యూనియన్ అన్వర్ ఇమ్రాన్ హమాలీ యూనియన్ నాయకులు పవన్ సంజు బద్రీనాథ్ మేకల సాయి సిపిఐ నాయకులు రాజు వీరేశం నీలి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రభుత్వం కుల గణన చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ స్వాగతించారు



వేములవాడ,మే, 1, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంగా దేశంలో ఉన్న అసమానతలు తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారు.దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేయడం జరపడం జరిగింది. అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా మార్చి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని కోరడమైనది.నేడూ రాహులు గాంధీ పోరాటం రేవంత్ రెడ్డి ఆలోచన దేశా వ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పించారు.నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తున్నాం.కుల గణన చేయడం ద్వార మన రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుంది.వెనుకబడిన వర్గాల లెక్క తేల్చి వారికి ఉద్యోగ, విద్య రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని భారత్ జూడో యాత్ర సందర్భంగారాహుల్ గాంధీ సంకల్పించారు.బిసి బిడ్డగా తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పొన్నం ప్రభాకర్ ప్రవేశా పెడితే బలపరిచే అవకాశం నాకు లభించింది.ఎన్ని అడ్డంకులు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కూల గణన నిర్వహించి బీసీ ల సంఖ్య 56.36 శాతంగా లెక్క తేల్చారు. బీసీ బిడ్డలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నాం.కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.జంతర్ మంతర్ వద్ద ధర్నా లో వివిధ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు తెలిపారు.దేశంలోనే పాలు రాష్ట్రాల్లో కుల గణన చేస్తానని పలు రాష్ట్ర ప్రభుత్వాలు తీర్మానించాయి.దేశంలో కూల గణనపై జరుగుతున్న ఒత్తిడి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది.బిఆర్ఎస్ వారు అనాడు కుల గణన చెసి వారి రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారు.తప్పని పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం దిగి వచ్చింది.బీజేపీ బిఆర్ఎస్ వారు మేము చేసినా కుల గణన పే తపుడు ఆరోపణలు చేశారు.ప్రతి దాన్ని రాజకీయ కోణంలో చూడటం మానుకోవాలి. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతాం.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 01: రాజాపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాల 2004- 2005 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణలో చేపట్టారు. పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నాగారం నరసింహులు, కాసుల స్వామిలకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆహ్వానితులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ బోగ హరినాథ్ మాట్లాడుతూ, జన్మనిచ్చేది తల్లితండ్రులు అయితే హైస్కూల్ స్థాయిలో విద్యాబుద్ధులు నేర్పి మంచి ఫౌండేషన్ నింపి వివిధ స్థాయిలో ఎదిగేందుకు బంగారు భవిష్యత్తు చూపించిన గురువులను మర్చిపోకుండా సన్మానించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. డాక్టర్లుగా,ఇంజనీర్లుగా, వ్యాపారవేత్తలుగా,ప్రజాప్రతినిధులుగా,విదేశాలలో పక్క రాష్ట్రాలలో స్థిరపడ్డా చదువుకున్న దేవాలయం తోటి స్నేహితులంతా జ్ఞాపకాలు పంచుకుంటూ ఎన్నో సంవత్సరాల తర్వాత అపూర్వ కలయికతో పాటు సహచర విద్యార్థుల్లో కొందరు ఆర్థికంగా ఎదగలేకపోయినా వారికి, గ్రామాలలో కొన్ని మంచి పనులకు ఆర్థిక సహాయం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కన్నతల్లిని పుట్టిన ఊరిని మర్చిపోకుండా ఆర్థికంగా కొన్ని సమస్యలు వచ్చిన పేద కుటుంబాలకు గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా ఎప్పుడు ముందు ఉండాలనన్నారు. పూర్వ ఉపాధ్యాయులు అనుముల ప్రభాకరాచారి,గట్టు రఘు,పోతరాజు జగన్,రామావత్ నాగేశ్వరరావు,భూక్య సైదా,గాలి భాగ్య, ఎండి నిజాం,ఇండ్ల రామచంద్రం,నీల సిద్దిరాజు తదితరులు ఉన్నారు. సామూహిక భోజనాలు చేసి సంతోషంగా గడిపారు.

## దుగ్గొండి మండలంలో ఘనంగా మే డే. వేడుకలు



నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండలంలోని గిర్నిబావి లక్ష్మీపురం, తొగరాయి, చాపల బండ,అడవి రంగపురం, రేకంపల్లి, తిమ్మంపేట, మహ్మదాపురం, నాచినపల్లి, రేపల్లి, వెంకటపురం, పొనకల్ గ్రామాలలో సిపిఎం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమాలలో సిపిఎం జిల్లా నాయకుడు ఈసంపల్లి బాబు, సిపిఎం దుగ్గొండి మండల కార్యదర్శి బోల్ల సాంబయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల కృష్ణారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, అక్క పెల్లి సుధాకర్, తాళ్ల పెల్లి రవి చల్ల నరసింహారెడ్డి, కొంగర నరసింహ స్వామి, నల్లగొండ మొగిలి, నాయకులు పేరబోయిన సాయిలు, ఊరటి లింగారెడ్డి, కోడం రమేష్, ఇజ్జగిరి కనకమల్లు,యారా కుమారస్వామి, ఈసంపల్లి మహేందర్, తాళ్లపల్లి కమలాకర్, సిఐటియు నాయకులు పుట్టపాక రాజేందర్, బోళ్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## సత్య సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 01సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భువనగిరి బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. మజ్జిగ శరీరంలోని వేడిని తగ్గిస్తుందని, జీర్ణవ్యవస్థ కు మేలు చేసే బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఎండాకాలం లో తప్పనిసరిగా మజ్జిగను తీసుకోవాలని ఆయన కోరారు.మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్,అల్సర్,గుండెల్లో మంట తదితర సమస్యలకు ఉపశమనం కలుగుతుందని,అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. భువనగిరి సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రజలకు,ప్రయాణికులకు అందించే సేవలు చాలా గొప్పవని, సమితి సభ్యులను అభినందించారు. ఈ గురువారం మజ్జిగ దాత చొల్లేటి లక్ష్మి నరసింహ రావు,వీరు నాగేందర్,విఫణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి, కట్టా మహేష్,ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మే 11 లోగా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక): ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిసియన్) ఉద్యోగాల భర్తీకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నోటిఫికేషన్ విడుదల చేసిందని.... ఈ అవకాశాన్ని జిల్లాలోని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 01 జనవరి 2005 నుండి 01 జులై 2008 మధ్య జన్మించి మెట్రిక్యులేషన్/ 10 వ తరగతి పాసై లేదా తస్సమాన పరీక్ష పాసైన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 11 లోగా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. శారీరక పరీక్ష, ప్రావీణ్య పరీక్ష, రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్ ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ బెంగళూర్(కర్ణాటక) లో ఉంటుందని అన్నారు. ఇతర వివరాల కొరకు 09511947457 నెంబర్ ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వేములవాడ మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం

వేములవాడ, మే, 1, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గుర్రం అశోక్ జెండా ఎగిరేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక విజయాలకు ప్రతీతిగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే కార్మిక దినోత్సవం మే డే అని గుర్తు చేశారు. మే డే కార్యక్రమం మున్సిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గుర్రం అశోక్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఆసక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే...విజయ సాధన సులువే!

### - జడ్జిగా ఎంపికైన... మల్యాల సాహితి

పిల్లల ఆసక్తికి అనుగుణంగా ప్రోత్సహిస్తే ఆయా రంగాలలో అద్భుతమైన విజయాలు నమోదవుతాయి. తల్లిదండ్రుల ప్రోత్సాహానికి పిల్లల సంకల్పం, పట్టుదల తోడైతే తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తారు. తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని, కష్టాన్ని గుర్తు పెట్టుకుని పట్టుదల, అంకితభావంతో చదువుతూ, క్రమశిక్షణతో కృషి చేసి చిన్న వయసులోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన మల్యాల సాహితి అనే యువతి ప్రస్థానమే ఇందుకు నిదర్శనం. నంగునూరుకు చెందిన మల్యాల అన్నపూర్ణ–రాజు దంపతుల పెద్ద కూతురు మల్యాల సాహితి చిన్నప్పటి నుంచి తల్లిదండ్రుల ప్రోత్సహించడంతో పట్టుదలతో కృషి చేసి, న్యాయవిద్యలో ఉన్నత విద్యను అభ్యసించి, మొదటి ప్రయత్నంలోనే జడ్జిగా ఎంపికయ్యింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

నంగునూరులో ఓనమాలు నేర్చుకున్న మల్యాల సాహితి తన తల్లిదండ్రులు మల్యాల అన్నపూర్ణ, మల్యాల రాజు అందించిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంది. చిన్నప్పుడే సాహితి ఆసక్తికి అనుగుణంగా తల్లిదండ్రులు ఆమెను ప్రోత్సహించారు. దీంతో పదవ తరగతి వరకు సిద్దిపేటలోని గౌతం మోడల్ స్కూల్ లో చదివిన సాహితి ఎస్.ఎస్.సి. లో 9.5 జీపీఏ సాధించింది. సాహితి ఆసక్తికి అనుగుణంగా హైదరాబాద్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్టీఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ గ్రూపులో చేర్పించారు. దీంతో పాటు ఇదే కళాశాలలో ప్రత్యేకంగా న్యాయవిద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి న్యాయ విద్య ప్రవేశ పరీక్ష (కామన్ లా అడ్మిషన్ టెస్ట్ – క్లాట్)కు శిక్షణ ఇప్పించారు. ఇంటర్ పరీక్షలతో పాటు, క్లాట్ రాసిన సాహితి రెండింటిలో ప్రతిభ కనబరిచింది. ఇంటర్ లో 950కి పైగా మార్కులు సాధించింది. క్లాట్ లో మంచి ర్యాంక్ రావడంతో బెంగళూరు రేవా యూనివర్సిటీలో న్యాయ విద్యలో సీటు సాధించింది.

న్యాయ విద్యలో మాస్టర్ డిగ్రీ చదివి...

బెంగుళూరు రేవా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి. చదివిన సాహితి న్యాయ శాస్త్రంపై పట్టు సాధించింది. బెంగుళూరు రేవా యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి. పూర్తి చేసి న్యాయవాద డిగ్రీ పొందింది. వెంటనే న్యాయ వాద విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించింది. దీంతో హైదరాబాదులోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల (లా కాలేజీ)లో ఎల్.ఎల్.ఎం. కోర్సులో చేరి పీజీ పూర్తి చేసింది. తర్వాత బార్ కౌన్సిల్ పరీక్షను ఎదుర్కొని బార్ కాన్సిల్ లో న్యాయవాది గా నమోదు చేసుకుంది.

జడ్జిగా ఎంపికైన మల్యాల సాహితి

ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని జడ్జి పోస్టుల నియామకానికి తెలంగాణ హైకోర్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో మల్యాల సాహితి దరఖాస్తు చేసుకుని పరీక్ష రాసింది. వివిధ దశలో జరిగిన ప్రక్రియలో ప్రతిభ కనబరిచింది. ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో జడ్జి గా ఎంపికయింది. చిన్న వయసులోనే ప్రతిభ కనబర్చి జడ్జిగా ఎంపికైన సాహితిని గ్రామస్తులు అభినందించారు.



అమ్మా నాన్న ప్రోత్సాహమే..

ఈ సందర్భంగా సాహితి మాట్లాడుతూ ... చిన్నప్పటి నుంచి అమ్మ నాన్న ప్రోత్సాహం వల్లనే చదువులో రాణించానని చెప్పారు. తన తల్లిదండ్రులు అందించిన స్ఫూర్తి, ప్రోత్సాహంతోనే విజయం సాధించానని ఆనందం వ్యక్తం చేశారు. తన తల్లిదండ్రులు ప్రోత్సహించకపోతే ఈ విజయం సాధ్యమయ్యేది కాదన్నారు.

కత్తుల లక్ష్మారెడ్డి.
(సిద్దన్నపేట, సిద్దిపేట జిల్లా)

# పది ఫలితలపై సర్వత్ర విమర్శలు

### పభుత్వ జడ్పి పాఠశాలలో సగానికి పైగా పదో తరగతి విద్యార్థులు ఫెయిల్: ఎవరిది తప్పు?.....విద్యార్థులదా??? ఉపాధ్యాయులదా??

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ మండల కేంద్రం లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో వెల్లడైన పదో తరగతి ఫలితాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 164 మంది విద్యార్థుల్లో 79 మంది ఉత్తీర్ణత సాధించిన. 85 మంది విద్యార్థులు సగానికి పైగా ఉత్తీర్ణత సాధించలేకపోవడం విద్యాశాఖ అధికారులను, తల్లిదండ్రులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఫలితాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు విద్యా నిపుణులు దీనికి విద్యార్థుల నిర్లక్ష్యమే కారణమని వాదిస్తున్నారు. పరీక్షల సమయంలో సరైన శ్రద్ధ చూపకపోవడం, సమయానికి పాఠశాలలకు హాజరు కాకపోవడం, హెూంవర్క్ సక్రమంగా చేయకపోవడం వంటి కారణాల వల్ల విద్యార్థులు వెనుకబడి ఉండవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా, నేటి తరం విద్యార్థులు చదువుపై కంటే ఇతర అంశాలపై ఎక్కువ దృష్టి సారిస్తున్నారని, ఇది కూడా ఫలితాలపై ప్రభావం చూపుతోందని అంటున్నారు. మరోవైపు, ఉపాధ్యాయుల పనితీరును ప్రశ్నిస్తున్నారు. పలువురు తల్లిదండ్రులు విద్యావేత్తలు. పాఠశాలలో సరైన బోధన జరగకపోవడం, ఉపాధ్యాయులు విద్యార్థులపై తగిన శ్రద్ధ చూపకపోవడం, వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించకపోవడం వంటి లోపాల వల్లనే ఫలితాలు ఇలా వచ్చాయని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, కొన్ని పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేకపోవడం కూడా విద్యా ప్రమాణాలు పడిపోవడానికి ఒక కారణమని చెబుతున్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరగా, ఆయన మాట్లాడుతూ సిలబస్ ఎక్కువ ఉండటం, విద్యార్థులకు తగినంత సమయం లేకపోవడం వంటి కారణాల వల్ల కొంతమంది విద్యార్థులు వెనుకబడి ఉండవచ్చని తెలిపారు. అయితే, ఉపాధ్యాయులు తమవంతు కృషి చేశారని, భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మొత్తానికి, ఒక ప్రభుత్వ పాఠశాలలో ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఫెయిల్ కావడం అనేది విద్యారంగంలో చర్చనీయాంశంగా మారింది. దీనికి కేవలం విద్యార్థులను లేదా ఉపాధ్యాయులను మాత్రమే నిందించడం సరైనది కాదని, విద్యా వ్యవస్థలోని లోపాలను గుర్తించి సరిదిద్దాల్సిన అవసరం ఉందని పలువురు



అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుస్థితి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.ప్రభుత్వ జెడ్పి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు ఉన్నత పాఠశాల స్థాయికి వస్తారు. కాబట్టి, వారికి మధ్యాహ్న భోజనం పథకం కింద ఒక్కో విద్యార్థికి ఒక పూటకు అయ్యే ఖర్చు ? 9.29. ఇక నెలసరి ఖర్చు అనేది ఆ నెలలో పాఠశాల పనిదినాల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒక నెలలో 20 నుండి 25 పనిదినాలు ఉంటాయి. ఒకవేళ ఒక నెలలో 20 పనిదినాలు ఉంటే: ఒక విద్యార్థికి ఒక నెలకు అయ్యే ఖర్చు: ? 9.29 లి 20 = ? 185.80 ఇప్పుడు 164 మంది విద్యార్థులకు ఒక నెలలో అయ్యే మొత్తం ఖర్చును లెక్కిద్దాం: 164 మంది విద్యార్థులకు ఒక నెలకు అయ్యే మొత్తం ఖర్చు: 164 లి ? 185.80 = ? 30,471.20 కాబట్టి, ప్రభుత్వ జెడ్పి పాఠశాలలో పదవ తరగతి చదివే ఒక్కో విద్యార్థికి ఒక పూట మధ్యాహ్న భోజనానికి ? 9.29 ఖర్చు అవుతుంది. ఒక నెలలో 20 పనిదినాలు ఉంటే, ఒక్కో విద్యార్థికి నెలసరి ఖర్చు ? 185.80 అవుతుంది. అదే పాఠశాలలో ఉన్న 164 మంది విద్యార్థులకు ఒక నెలకు అయ్యే మొత్తం ఖర్చు ? 30,471.20 అవుతుంది. ఒకవేళ నెలలో పనిదినాల సంఖ్య మారితే, ఈ మొత్తం ఖర్చు కూడా మారుతుంది. పండగ ప్రభుత్వ ఖర్చులు చేసిన మారని విద్యా వ్యవస్థ ఉపాధ్యాయుల తీరు మర్చి విద్యార్థులు కు విద్యపై విద్యా ప్రమాణాలు నేర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం..!

### సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

హుస్నాబాద్ ప్రతినిధి మే 1 (తెలంగాణ పత్రిక) కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య ఆరోపించారు. హుస్నాబాద్ హమాలీ కార్మిక సంఘాలను, మరియు పలు కార్మిక సంఘాలను కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, మేకల వీరన్న యాదవ్, బీఎస్పీ పార్టీ హుస్నాబాద్ ఇంచార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కలిసి మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ, కార్మికుల వ్యతిరేక కార్పొరేట్ కంపెనీల మీద, అమెరికా దేశం చికాగోలో 180 సంవత్సరాల క్రింద 20 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలు చేయాలని ఎంతోమంది కార్మికులు పోరాటం చేసిన అమరులైన దినం మే డే గొప్ప రోజని మాట్లాడటం జరిగింది. బీఎస్పీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను తగ్గిస్తూ ప్రైవేటు కార్పొరేట్ రంగంలోకి వ్యవస్థను తీసుకుని వెళ్ళటం జరుగుతుందని, కార్మికుల హక్కులను కార్మిక యజమాన్యాలు కాలరాసే విధంగా నూతన కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మేకల వీరన్న మాట్లాడుతూ కార్మికులు ఐక్యమత్యంతో రైతులు



ఢిల్లీ సరిహద్దులలో రెండు సంవత్సరాలు పోరాటం చేసి 750 మంది చనిపోయి రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కొట్లాట జరిగింది. దానిని స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉన్న లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య నాయక్ బూరుగు కృష్ణస్వామి, పచ్చిమట్ల శ్రీకాంత్, మౌటమ్ సారయ్య, శివపురం చంద్రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం సిఐటియు జెండా ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక ) అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఉప్పల్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా వాడవాడలా సిపిఎం పార్టీ సిఐటి యు ఆధ్వర్యంలో చిల్కానగర్ ఉప్పల్ రామంతపూర్ హబ్సిగూడ ఉప్పల్ పారిశ్రామిక వాడలలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది అలాగే ఈసీఐఎల్ సిఐటియు ఆఫీస్ నుండి ఉప్పల్ బీరప్ప గడ్డ సిఐటియు ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ జరిగింది. అలాగే ఉప్పల్ సిఐటియు ఆఫీసు నందు రాష్ట్ర నాయకులు డిజి నర్సింగ్ రావు జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ముగింపు సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అలాగే డిజి నర్సింగ్ రావు మాట్లాడుతూ

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మే 20న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని కార్మిక చట్టాలను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సత్యం కార్యదర్శివర్గ సభ్యురాలు కే రవి ఎం వినోద సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ అశోక్ జె చంద్రశేఖర్ సిఐటియు నాయకులు జి శ్రీనివాసులు జె వెంకన్న గణేష్ ఉప్పల్ సర్కిల్ నాయకులు ఎండి గౌస్ జై లలిత ఊర్మిళ నాగరాజు వై వెంకటేశ్వర్లు ఏం అశోక్ రెడ్డి స్వామి భీష్మ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మహమ్మద్ ఆజం అలీ జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి మే 1రాయికోడ్ మండలం యూసుఫ్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ ఆజం అలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహమ్మద్ ఇమ్రాన్ పాల్గొని వారికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 01 భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దయ్య లక్ష్మినర్సయ్య, కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కంటే రాజం, మల్యాల శ్రీకర్, కోడిపెల్లి అనీల్, గంగామల్లయ్య, కోరుట్ల రాజేష్,చారి,మారుతి, శ్యామ్,శ్రీకాంత్ పాల్గొన్నారు

## తాలు , తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు :మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అదనంగా తాలు , తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి ఫోన్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని, వరిధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## నందీశ్వర తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

గంగాధర (తెలంగాణ పత్రిక మే 1)గర్శకుర్తి గ్రామంలో బీటి చౌరస్తా వద్ద మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా నందీశ్వర తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి నినాదాలు చేశారు తదుపరి స్వీట్ పంపిణీ కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాంచారి శ్రీనివాసు కార్యదర్శి దాసరి రాజు కోశాధికారి మామిడిపల్లి సాయి కార్యదర్శి రాపాల భాస్కర్ , గుండ రాజేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరు తమ పనిలో ఒక భాగంమే మేడే వేడుకలు




కోదాడ : మే 01 (తెలంగాణ పత్రిక ప్రతినిది). కార్మికులు మరియు కార్మిక ఉద్యమం చేసిన చారిత్రాత్మక పోరాటాలు మరియు విజయాలను గుర్తుగా చేసే మే 1న అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారని సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు రాష్ట్ర రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, హమాలీ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ లు అన్నారు. గురువారం కమ్యూనిస్టు పార్టీ తమ్మర శాఖ ఆధ్వర్యంలో 139 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తమ్మర బండ పాలెం బొడ్రాయి వద్ద ఉన్న కమ్యూనిస్టు పార్టీ జెండాను సీనియర్ నాయకులు కమతం పుల్లయ్య ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల హక్కుల కోసం ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు చేసి వారి హక్కులు సాధించుకునేందుకు ప్రతి ఒక్కరు వేడుకలను చేయాలని వారు తెలిపారు. చికాగో నగరంలో చెందిన రక్తంతో తడిసిన జెండా ఎర్రజెండాయని గుర్తు చేశారు అమరవీరులకు జోహార్లు అర్పించారు. భూమి స్వాతంత్రం ప్రజాస్వామ్యం కోసం కొనసాగుతున్న పోరాటాలకు కార్మిక వర్గం నాయకత్వం వహించాలని, ప్రపంచ కార్మిక వర్గం తమ ఉమ్మడి లక్ష సాధన కోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. తమ్మర వాతంగి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాతంగి గాంధీ, నాయకులు కొండా కోటేశ్వరరావు, గొండ రామకృష్ణ, మాతంగి ప్రభాకర్ రావు, బత్తినేని శ్రీనివాసరావు, రాయపూడి కాటమరాజు, కొండా జాలయ్య,సుందరయ్య, రాంబాబు,నిడిగొండ శ్రీను,, లక్ష్మీనర్స్,గోప య్య,బొడా నాగులు శ్రీను తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదు

## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా బోధన:మంత్రి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) మే1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు ఎదిగిన ప్రతి ఒక్కరు తాము పుట్టిన జన్మభూమికి సేవలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రజా ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి చర్యలు తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. విద్యను బోధన చేసే ఉపాధ్యాయులు లేకుంటే సమాజం ఉండదని, జీవితంలో జ్ఞానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ




తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిన ములుగు జిల్లా విద్యార్థినీ విద్యార్థులను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 97.63 శాతం విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించి రాష్ట్రంలో 8వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమని, రానున్న విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. చిన్నతనం నుండే ఉత్తమ విద్యను అభ్యసించి అనుకున్న స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పొందినప్పుడే కుటుంబాలను పోషించుకుంటారని, ఆస్తి ఉంటే గుంజుకునే అవకాశం ఉంటుందని విద్యను ఎవరు గుంజుకునే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి ఇప్పటికే జిల్లాలోని 10 పాఠశాలలకు 100 కంప్యూటర్లను అందజేయడం జరిగిందని, ఏఈ పరిజ్ఞానంతో విద్యా బోధన జరుగుతున్నదని, రానున్న రోజులలో జిల్లాలోని మరికొన్ని పాఠశాలలకు 150 కంప్యూటర్ లను అందచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినీ, విద్యార్థులలో ప్రతిభను పెంపొందించడానికి చర్యలు తీసుకున్నామని, దీనిలో భాగంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పిల్లలు ఇంగ్లీషులో మాట్లాడడం తనను ఎంతగానో ఆకట్టుకున్నదని అన్నారు. భవిష్యత్తులో జీవనోపాధి కోసం ఉపయోగపడే కోర్సులను విద్యార్థులు ఎంచుకోవాలని, ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం అవసరంతో పాటు, పెద్దలను గౌరవించే సంస్కారం అలవర్చుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలకు ఫీజులు చెల్లించడంలో ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల తమ పిల్లలను పంపించాలని అన్నారు. ఎంత చదివినా విద్యకు ముగింపు లేదని తాను సైతం ఇప్పటికీ మంత్రి హోదాలో ఉన్నప్పటికీ విద్యను అభ్యసిస్తున్నానని అన్నారు. మంచి జ్ఞానం పొందిన విద్యార్థులు పది మందికి తమరి జ్ఞానాన్ని పంచాలని, ఏజెన్సీ జిల్లాగా పేరు పొందిన ములుగు జిల్లాలో ఉన్నత స్థానాలు ఎదిగిన వారు తమ సేవలను కొనసాగించాలని



కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల క్రితం జిల్లాలో తక్కువ శాతం లో ఉత్తీర్ణత ఉన్నప్పటికీ ఈసారి 97.63 ఉత్తీర్ణత సాధించడం హర్షించదగ్గ విషయమని, ఉత్తమ ఫలితాలు సాధించిన 35 మంది విద్యార్థులలో 25 మంది విద్యార్థినిలు ఉన్నారని, నలుగురు మాత్రమే ప్రవేటు పాఠశాలలు చెందిన విద్యార్థులు ఉన్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సర కాలంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో నిత్యం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు భగవంతునితో సమానమని ప్రతి ఉపాధ్యాయుడు తమ స్వంత పిల్లలగా చూసుకుంటూ నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులతో కలసి కేక్ కట్ చేసి అభినందించి, శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించాలంటే పట్టుదల అవసరం

## పదవ తరగతి టాపర్లకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభినందనలు

నిర్మల్ జిల్లా – ప్రతినిధి ( సాయన్న ) మే1 ( తెలంగాణ పత్రిక )కష్టపడితే ఏదైనా సాధ్యం. విజయానికి పట్టుదలే పునాది అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. పదో తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, ఖానాపూర్‌కు చెందిన జాదవ్ ఈశ్వర్ 561 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా, భుక్యా గౌతమ్ 558 మార్కులు సాధించి ప్రతిభను చాటాడు. గురువారం జిల్లా కలెక్టర్ విద్యార్థులను స్వయంగా కలెక్టరేట్ లోని తన ఛాంబరులో శాలువాలతో సత్కరించి, మిఠాయిలు తినిపిస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. ఈ ఫలితాలు జిల్లా యంత్రాంగానికి నూతన ఉత్తేజానిస్తాయని పేర్కొన్నారు. కష్టపడితే ఎలాంటి లక్ష్యానికైనా చేరుకోవచ్చని, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే పట్టుదలతో చదవాలంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, సీపీఓ జీవరత్నం, వ్యాయామ ఉపాధ్యాయులు భుక్యా రమేష్, ఇతర ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే: మంత్రి కొండా సురేఖ

## వరంగల్ లక్ష్మీపురం మార్కెట్లో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జిల్లా మే 01 (తెలంగాణ పత్రిక) దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని, ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న



సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి తెలిపారు. అంతకుముందు మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియతిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కార్మిక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు మంత్రిని వినతి పత్రాన్ని అందించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు.!పది ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన విద్యార్థులకు అభినందనలు

హుస్నాబాద్ ప్రతినిధి మే 1 (తెలంగాణ పత్రిక) చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సామాజిక సేవా కార్యకర్త పిడిశెట్టి రాజు అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని కూరెళ్ల, కోహెడ, శనిగరం గ్రామాలకు చెందిన ఇట్టబోయిన ప్రదీప్ కుమార్(553)మార్కులు మొదటి స్థానం, ద్వితీయ స్థానం జీ. మని సృజన్ రెడ్డి (552) మార్కులు, తృతీయ స్థానం ఉల్లెంగుల అభిరామ్ చారి (538) మార్కులు సాధించిన సందర్భంగా గురువారం వారి నివాసాలకు వెళ్లి వారి తల్లిదండ్రులను అభినందించి, విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంక్ లు సాధించడం ఈ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా నిలిచారని కొనియాడారు. పోటీ ప్రపంచంలో కష్టపడి చదువుకుంటేనే ఉజ్వల



భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం చేశామన్నారు.

## మానవత్వం చాటుకున్న టి.వి.టి ఫౌండేషన్ చైర్మన్- తాళ్ళ వెంకటేశ్వర్లు చిన్నారికి 10,000 రూ... ఆర్థిక సహాయం అందజేత

తెలంగాణ పత్రిక,వేములపల్లి మే 1:రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి టి.వి.టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత.వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తక్కెళ్ళపెల్లి సురేష్ కూతురు బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో గ్రామంలో రోడ్ దాటుతుండగా సూర్యాపేట నుండి మిర్యాలగూడకు వెళ్తున్న కారు డ్రైవర్ అతివేగం అజాగ్రత్తతో చిన్నారిని ఢీ కొట్టింది. స్థానికులు గమనించి వెంటనే మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం చిన్నారిని సూర్యాపేట ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు.. సమాచారం మేరకు టి.వి.టి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి చిన్నారికి వైద్య చికిత్స నిమిత్తం 10,000 ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్,తాజా



మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ –ప్రవీణ్, ఉప సర్పంచ్ కోల సైదులు, మెరుగు జానీ,మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు కోల సైదులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్, ఆవిరెండ్ల సతీష్, మెరుగు సురేష్, కనుకు సుందర్ తదితరులు ఉన్నారు.

## 139వ కార్మికుల దినోత్సవ


# మే డే ( జండా ఆవిష్కరణ ) వేడుకలు

మందమర్రి టౌన్ మే 0 1 (తెలంగాణ పత్రిక) మందమర్రి ఐ ఎన్ టి యు సి పట్టణ అధ్యక్షుడు వడ్లకొండ రంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఐ న్ టి యు సి సెక్రటరీ జనరల్ మరియు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, సింగరేణి కోల్ మెన్స్ లేబర్ యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంశెట్టి నరేందర్ ఆదేశానుసారంగా మందమర్రి పాత బస్టాండులో ఫ్లైఓవర్ కింద జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, ఆటో యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ మాట్లాడుతూ అమెరికాలోని చీకాగో నగరంలో లో 1886వ సంవత్సర%శీ%లోని జరిగిన కార్మిక ఉద్యమంలో రోజుకు 8 గంటలు పని వేళలు మాత్రమే వుండాలి అని ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం, ఆ ఉద్యమంలో లక్ష మంది కార్మికులు పాల్గొనడం జరిగింది, కార్మికులను అనిచివేసేందుకు జరిగిన కాల్పుల్లో వంద మందికి పైగా కార్మికులు మరణించడం జరిగింది... ఆ చనిపోయిన



వంద మందికి గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీఖున మే డే జరుపుకోవడం జరుగుతుందని రంజిత్ గౌడ్ తెలిపారు

## చీకుర్తి ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత



తెలంగాణ పత్రిక మే01 న్యాల్ కల్. మండల పరిధిలోని చీకుర్తి ఉన్నత పాఠశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయురాలు రేష్మయాస్మిన్ తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి నుంచి 14 మంది పరీక్షలకు హాజరు అయ్యారని 14 మంది ఉత్తీర్ణత సాధించారని ఆమె అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్ల అందరు విద్యార్థులు పాస్ కావడం జరిగిందని ఆమె అన్నారు. విద్యార్థులలో పాఠశాల టాపర్ పి నందిని 532 మార్కులు సాధించడం జరిగింది. సెకండ్ టాపర్ గా కాశీనాథ్ 519 మార్కులు సాధించాడు. థర్డ్ టాపర్ గా ఈ నందిని, షాలోని 514 మార్కులు సాధించడం జరిగింది. 14 మందిలో 12 మంది డిస్టింక్షన్ లో పాస్ కావడం జరిగిందని ఆమె అన్నారు. మిగతా ఇద్దరూ ఫస్ట్ క్లాస్ సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. ఇమ్మానియేల్ 509, యాదవ్ 502, మీరాజాస్మిన్ 489,శిల్ప488, మమత 441,అంబాజీ 459 ,విట్టల్ 405,రోహిత్ 457 ,నికిత 459,సామెల్ 469 మార్క్స్ సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస, రాజేశ్వరి, స్వామి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రెపరెపలాడిన ఎర్ర జెండా...

**- శంషాబాద్ లో ఘనంగా మే డే వేడుకలు.**
**- కార్మికుల ఐక్యతే వారి శక్తి పానుగంటి పర్వతాలు**
**- భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి %-% నర్రగిరి**
**- మే డే వేడుకల్లో పెద్ద ఎత్తున కార్మికుల హాజరు**



శంషాబాద్ ప్రతినిధి,01 తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఎర్రజెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు. శంషాబాద్ లేబర్ అడ్డ వద్ద మే డే ఉత్సవాలు జరిగాయి.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సమితి సభ్యుడు, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పానుగంటి పర్వతాలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల పార్టీ కార్యదర్శి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు, మండల అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "కార్మికులు సొంత హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలి. కార్మికుల ఐక్యతే వారి శక్తి. ప్రభుత్వం ప్రైవేటీకరణను పెంచుతూ కార్మికుల హక్కులను క్రమంగా హరిస్తోంది. దీనిపై శక్తివంతమైన ఉద్యమం అవసరం" అన్నారు.కార్మికుల స్థితిగతులు మార్చడానికి సంఘటిత పోరాటమే దారి చూపుతుందన్నారు. రాచమల్ల యాదగిరి మాట్లాడుతూ ఇప్పటికీ అనేక కార్మికులు కనీస వేతనాలు లేకుండా శ్రమిస్తున్నారు. మే డే అనేది గుర్తుచేసే రోజు మాత్రమే కాకుండా, కార్యాచరణకు ప్రేరణ కలిగించే రోజు కావాలని తెలిపారు. నర్రగిరి మాట్లాడుతూ, "భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసౌకర్యాల్లో జీవిస్తున్నారు. వారు ప్రభుత్వ పథకాలకు నేరుగా లబ్ధిదారులు కావాలి. కార్మిక సంక్షేమ బోర్డు నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి" అని డిమాండ్ చేశారు.అన్నెపు ప్రభు మాట్లాడుతూ, "ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై కఠినంగా పోరాడుతోంది. ప్రతి రంగంలో కార్మికుల హక్కుల కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రతి కార్మికుడు సంఘంలో చేరి ఈ పోరాటానికి బలాన్నివ్వాలి" అన్నారు.ఈ కార్యక్రమానికి శంషాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై, జెండా ఆవిష్కరణ అనంతరం నేతల ప్రసంగాలను ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా "కార్మికులే దేశానికి మద్దతు దారులు", "ఐక్యతే విజయానికి మార్గం" వంటి నినాదాలతో శంషాబాద్ ప్రాంతం మార్మోగింది.

# పదవ తరగతిలో మెరిసిన తగరం జ్యోత్స్న

వనపర్తి జిల్లా మే 01 చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక: చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన తగరం అపోలో కృష్ణ,అరుణజ్యోతిల కుమార్తె తగరం జ్యోత్స్న పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు 581 మార్కులు సాధించడం జరిగింది.కుమార్తె అత్యధిక మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు,హర్షం వ్యక్తం చేశారు.ఐ.ఏ.ఎస్ కావడమే తన లక్ష్యమని భవిష్యత్తులో ఇంకా బాగా చదివి తల్లిదండ్రులకు,ఉరికి మంచి పేరు తీసుకువస్తా అని జ్యోత్స్న తెలిపారు.



# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు

వనపర్తి జిల్లా,మే01చిన్నంబావి మండల తెలంగాణ పత్రిక:మేడే సందర్భంగా చిన్నంబావి మండల కేంద్రంలోని సిపీఎం పార్టీ,సిఐటియూ తెలంగాణ వ్యకాస ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించడం జరిగింది.అంగన్వాడీ సిబ్బంది,ఆయాలు,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో ప్రదర్శన నిర్వహించి సీఐటీయూ జెండా ఆవిష్కరించారు.అదే విధంగా సిపిఎం జెండాను మండల కార్యదర్శి వెంకటేష్ ఎగురవేశారు.కార్యక్రమానికి అతిధిగా హాజరయ్యిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కార్మికులు,కర్షకులు,ఉద్యోగులు మేడే నిర్వహిస్తారని చికాగో నగరంలో పని గంటలు తగ్గించడం కోసం కనీస వేతనం కోసం చేసిన పోరాటం లో ప్రాణ త్యాగం చేసిన వారి ఫలితమే మేడే అని అన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు



దర్గస్వామి,వ్యకాస కార్యదర్శి వెంకటస్వామి,శ్రీను,కృష్ణ,లక్ష్మయ్య,కురుమయ్య,రత్నయ్య, అంగన్వాడీ టీచర్లు ఖాజాభాను,రాధ,రాణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

**- రఘునాథ వెరబెల్లి**

తెలంగాణ పత్రిక మే 1 దండేపల్లి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జన గణన తోపాటు కుల గణన చేపట్టాలని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ బుధవారం దండేపల్లి మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలుపుతూ మోదీ చిత్రపటానికి బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి మరియు బీజేపీ నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కుల గణనకు మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మక నిర్ణయం అని దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టడం ఇదే మొదటిసారి అని తెలిపారు. గతంలో కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలు కుల గణన పై ఆలోచన చేసినప్పటికీ ముందుకు సాగలేదని అని అన్నారు. దేశంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు న్యాయం జరగాలని అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంలో వారు కూడా ఆర్థికంగా రాజకీయంగా బలపడడానికి ఈ చారిత్రాత్మక నిర్ణయం దేశ ప్రజల అభ్యున్నతికి తీసుకున్నారని పేర్కొన్నారు. దేశ ప్రజలు అందరూ ఈ



నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం నరేంద్ర మోదీ ప్రభుత్వం అని మరొకసారి నిరూపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోపతి రాజయ్య, మోటపలుకుల గురువయ్య, ఎంబడి సురేందర్, కొండ నరేష్, పత్తిపాక సంతోష్, డంకా లక్ష్మణ్, బత్తుల శేఖర్, పిట్టల అశోక్, గడికొప్పుల సురేందర్, కర్ణాల కిషన్, గుండా రవీందర్, వనపర్తి రాకేష్, చీర్ల వెంకటేశ్వర్లు, గొల్ల మల్లేష్, గురువయ్య, నలిమెల మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.,,

# వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జీవన్‌కు సన్మానం

**- శాలువాతో ఘనంగా సన్మానించిన న్యాయవాదులు**

వేములవాడ, మే, 1, తెలంగాణ పత్రిక.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను అత్యధికంగా 585 మార్కులు సాధించిన వేములవాడ బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కనికరపు శ్రీనివాస్ కుమారుడు కనికరపు జీవన్ ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ హాల్లో న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్, గుడిసె



సదానందం, కముటం అంజయ్య, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బొజ్జ నరేష్, గుజ్జే మనోహర్ తదితరులున్నారు.

# ఘనంగా 139వ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు

**- ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మే 1) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలో కన్నూర్ గ్రామంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మల రామ్మూర్తి మాట్లాడుతూ 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో వెట్టి తనంపై పని గంటల తగ్గింపుకై పోరాటం చేసిన కర్షక, కార్మికులపై అక్కడి ప్రభుత్వం విచక్షణ రహితంగా కాల్పులు జరిపి వందలాది మందిని చంపారని వారి యొక్క రక్తము నుండి వెలుబడిందే ఎర్రజెండా అని,ఈ ఎర్రజెండా ఆధ్వర్యంలోనే 8 గంటల పని దినంతో పాటు బోనస్ నష్టపరిహారము కనీస వేతనాల చట్టం భద్రత ఇన్సూరెన్స్ లాంటివి సాధించుకున్నామని, అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా కర్షక, కార్మికులు ఏకం కావాలని పోరాటంలో మరణించిన వారిని స్మరిస్తూ ఈరోజును మేడేగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హార్వెస్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పబ్బు సుభాష్ గౌడ్ మరియు ట్రాక్టర్ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు



వెలిశెట్టి సుధాకర్,జై హనుమాన్ హమాలీ సంఘం అధ్యక్షులు ఇదునూరి మధు ఉపాధ్యక్షులు కనకం దిలీప్ ట్రాక్టర్ మరియుహార్వెస్టర్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర ప్రశాంత్,ఉపాధ్యక్షులు బోనగాని రాకేష్, ప్రధాన కార్యదర్శి పెర్క సుధాకర్, ఆర్గనైజర్ మంద తిరుపతి, హనుమాన్ హమాలీ యూనియన్ అధ్యక్షులు అల్లెపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నూనె ప్రభాకర్, హమాలి యూనియన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హమీద్ పరామర్శించిన మృత్యుంజయం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి హమీద్ సోదరుడు యుండి జావీద్ బైకు యాక్సిడెంట్లో ఇటీవల అకాల మరణం చెందారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం గంభీరావుపేట లోని హమీద్ నివాసముకు వెళ్లి హమీద్ వారి కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు మృత్యుంజయం మాట్లాడుతూ జావీద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినట్లు తెలిపారు ఈ ఓదార్పు కార్యక్రమంలో మృత్యుంజయంతో పాటు ఎల్లారెడ్డి పెట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, మాలమహానాడు అధ్యక్షులు దోసల చెంద్రం, పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సోషల్ మీడియా శంకర్ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, మండల బిసి యువజన



నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, జంగం రాజులు, మల్లయ్య యాదవ్, నుశ్రాతుల్లా,ఎశాల వెంకటి,గుడికాడి బాలయ్య, లక్కం నాంపల్లి, టేకుమల్ల ప్రవీణ్ కుమార్, గంద్యాడపు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# గంభీరావుపేటలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**- బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం అశోక్ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలలో కులగనన చేసి బీసీల అందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే ప్రతి రాష్ట్రంలో కూడా కులగనన చేయాలని నిన్నటి రోజున పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించినటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి ఈరోజు భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీపురం రాజు గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడే రమేష్ నాయకులు



డాక్టర్ సత్యనారాయణ విగ్నేష్ బంధారపు దేవేందర్ మల్లేష్ యాదవ్ చంద్రం యాదవ్ నాగరాజు గౌడ్ స్వామి ఆంజనేయులు మంద శ్రీనివాస్ దిద్ది నరసింహులు భయనగారి శ్రీనివాస్ పెంద్యాల శ్రీనివాస్ శ్రీధర్ నరేష్ బాలయ్య రాజిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు

# మే డే జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా కటకం మృత్యుంజయం హాజరు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పెయింటర్ అసోసియేషన్ అధ్యక్షులు కదారి సత్యం ఆధ్వర్యంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ దినోత్సవం కార్మిక సంఘాల గురించి స్పష్టమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు ఆయన కార్మికుల హక్కులు మరియు సామాజిక న్యాయానికి బలమైన మద్దతుదారు కార్మిక వర్గం శోషణకు గురికాకూడదని, వారికి సరైన వేతనం, గౌరవం మరియు సమాన అవకాశాలు లభించాలని ఆయన విశ్వసించారు మే డే దినోత్సవ సందర్భంగా అన్ని కార్మిక సోదరులకు మే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జైతెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం రాష్ట్ర నాయకులు దోసల ఉపేంద్ర సింగిల్ విండో



డైరెక్టర్ మల్యాల రాజ్వీర్ వేషాల వెంకటి ఎగదండి స్వామి శంకర్ గుడికాడి బాలయ్య దోసల వికాస్ బాబు దోసల శంకర్ నాందేడ్ అనిల్ కుమార్ బరిగెల అభిలాష దోసల రామచంద్రం నాందేడి మనోజ్ కుమార్ మద్దెల శ్రీనివాస్ మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణలు

**- చికాగో అమరవీరుస్పూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలి**
**- కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి య రగని కృష్ణయ్య**

సుజాతనగర్ మండలం మే 1 (తెలంగాణ పత్రిక )సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో బంగ్లోస్ వద్ద మేడే జెండా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం వివిధ డిపార్ట్మెంట్స్ లో జరిగిన మేడే కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,కే వ్ కిష్టాఫర్ లు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 వ తేదీన జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను హరించే లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.మేడే అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో కాంట్రాక్ట్



కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.చంద్రశేఖర్, నరసింహ, రాజు, కృష్ణమూర్తి, కళ్యాణ్, చుక్కయ్య, సుజాత, సుశీల, రాజేశ్వరి, రాజేష్, రాములు, మహేందర్, భాస్కర్, పండు ,ప్రభాకర్ ,హుస్సేన్, వినోద, అనసూర్య, వాసవి, విజయలక్ష్మి, విజయ్ కృష్ణ, రాము, గుర్రం శ్రీను,సూర్య, మంగిలాల్, తరుణ్,సందీప్ కుమార్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం




రంగా రెడ్డి మే 01 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజ్ఞాన్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.పాఠశాలకు చెందిన సుమిత్ 600 మార్కులకు గాను 575 మార్కులు సాధించారు.అదేవిధంగా శశి 563 మార్కులు,కృత్తిక 558 మార్కులు,మని వర్షిత్ 552 మార్కులు,సాధించారు.నాదర్ గుల్,బడంగ్ పేట్ పరిధిలో గత 20సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక విద్య సంస్థ విజ్ఞాన్ ఇంటిగ్రేటెడ్ హై స్కూల్.అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం,మంచి వాతావరణంలో పాఠశాల,విశాలమైన తరగతి గదులు,నిత్యం విద్యార్థుల చదువు పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే కారాస్పండెంట్,మర్రి నిత్య నిరంజన్ రెడ్డి.లక్ష్యాలకు అనుగుణంగా విద్య బోధన,ప్రతి సంవత్సరం 100/100 శాంతం ఉత్తీర్ణత,600/550 పైగా మార్కులు సాధిస్తున్న ఏకైక విద్య సంస్థ.

## అప్పన్నపేట గ్రామ శివారులో రోడ్ ప్రమాదం





**- మే డే కార్యక్రమానికి హాజరై వెలుతుండగా లారీ డి కొని భవన నిర్మాణ కార్మికుడు మృతి**

గరిడేపల్లి మే1(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో రోడ్ ప్రమాదం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లచ్చిమల్ల లచ్చయ్య (40) తాపీ మేస్త్రి గా జీవనం కొనసాగిస్తున్నారు. మే డే సందర్భంగా గరిడేపల్లి లో మేడే కార్యక్రమాలలో పాల్గొని పని నిమిత్తం కోసం హుజూర్నగర్ కు తన%ూ29+%9380నెంబర్ గల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా అప్పన్నపేట గ్రామ శివారు కు చేరుకునే సమయానికి పత్తి లోడ్ తో హుజూర్నగర్ నుంచి మిర్యాలగూడ వైపు వెళుతున్న %ూా39ఖూ%9009 నెంబర్ గల లారీ.హుజూర్నగర్ వైపు వెళ్తున్న లచ్చయ్య బైక్ అదుపుతప్పి లారీ కిందికి దూసుకు వెళ్లడంతో లారీ కింద పడిన లచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య గత ఆరు సంవత్సరాల క్రితమే మరణించారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.అబ్బిరెడ్డిగూడెం గ్రామం కు చెందిన గ్రామస్తులు న్యాయం చేయాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గరిడేపల్లి మండల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని లారీ ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని ద్వారపు చేపట్టారు.

## రాజుపేటలో ఘనంగా ప్రపంచ కార్మి కుల దినోత్సవం



**- ద్విచక్రా వాహనల తో భారీ ర్యాలీ**

మంగపేట,మే 01 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్య క్షులు పిండిగా నా గరాజు ఉపాధ్య క్షులు శ్రీను ప్రధాన కార్యదర్శి హుస్సేన్ అధ్యక్షతన ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడిమి గూడెం దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుండి దగ్గర నుంచి రమణక్కపేట ఊరు చివరి వరకు భారీ ద్వి చక్ర వాహనల ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ దగ్గర నినా దాలు చే సి జెండాను ఎగుర వేశారు.ఈ కార్యక్ర మంలో సిఐటీయూ నాయకులు రవి కార్మికులు బాలు, రమేష్,కృష్ణ,చెంచయ్య,రవి,సతీష్,వెంకటేష్,సత్యనారాయణ,సర్వేష్,కుమారస్వామి,సంతోష్, పుల్లా రావు,సలీమ్, శ్రీను,నాగ సమ్మయ్య, శివ,పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు**

సిరిసిల్ల టౌన్ మే 1(తెలంగాణ పత్రిక) కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దాని అమలు చేయాలని నిర్ణయం తీసుకున్న మోదీకి ఇద్దరికీ బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లుదేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు,సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం రోజున బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్ మరియు ఇతర బీసీ కులసంఘాల నాయకులతో కలిసి పర్ష హన్మాండ్లు మాట్లాడారు,కులగణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం సందర్భం గా బీసీ శ్రేణులతో కలిసి స్వీట్స్ పంచుకున్నారు,అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ,దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్రంలో బీసీలకు ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక దశాబ్దాలుగా బీసీలుగా ఉద్యమిస్తున్నామని పర్శ హన్మాండ్లు అన్నారు,గతంలో సుప్రీంకోర్టులో మేము బీసీ కుల గణన చేయ%శీ% అని ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆఫిడవిట్ కూడా సమర్పించారని కానీ మా బిసి సంక్షేమ సంఘం అదేవిధంగా దేశంలోని అనేకమైన ఓ బి సి సంఘాలు, ప్రజాసంఘాల పోరాట%శీ%, ఉద్యమాల వల్ల మా డిమాండ్ కు తలొగ్గి నెరవేరుస్తున్నారని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు అన్నారు, అందులో భాగంగా కేంద్రం పైన ఒత్తిడి చేస్తున్నామని ఆ ఒత్తిడికే ఈ ప్రధాన డిమాండ్లో ఒకటైన కులగనను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని అందుకు మేము హర్షం వ్యక్తం చేస్తున్నామని పర్ష హన్మాండ్లు అన్నారు,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా దేశవ్యాప్తంగా కులగనన డిమాండ్ ను జాతీయస్థాయిలో ఒక ఎజెండా అంశంగా తీసుకొచ్చారని అందుకు రాహుల్ గాంధీ కి ఈ సందర్భంగా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పర్ష హన్మాండ్లు పేర్కొన్నారు, 11 సంవత్సరాల నుండి బీసీల కొరకు ఒక్క మంచి పని కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయలేదని ఇదే ఈ బీజేపీ చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని బీసీలుగా మేము చెప్పుకునేందుకు ఇది ఒక అవకాశం అని సందర్భంగా పర్ష హన్మాండ్లు అన్నారుఏది ఏమైనా ఆలస్యమైనా బీసీల చిరకాల వాంఛను ఆచరణలోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా వర్ష హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,మేము ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన పోరుబాట ధర్నా అందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కేంద్రం దిగివచ్చిందని పర్శ హన్మాండ్లు తెలిపారు,తెలంగాణ , బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై సామాజిక రిజర్వేషన్లపై 50% రిజర్వేషన్ ఎత్తివేయాలి తెలంగాణలో 42 శాతం




బీహార్లో 65 రిజర్వేషన్ కేంద్రం వెంటనే ఆమోదించాలని పర్ష హన్మాండ్లు డిమాండ్ చేశారు ,దేశవ్యాప్తంగా కుల గణన మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి చేసి మాట మీద నిలబడి చిత్తశుద్ధితోబీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీల పోరాటం ఆపేది లేదని పర్సన్ హనుమాన్లు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు కమలాకర్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు గొప్పదేవయ్య ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్,ఇల్లంత కుంట తిరుపతి , బచ్చు ప్రసాద్ ,సామల తిరుపతి,కొండ విజయ్,తొట్ల మల్లేశం,తొట్ల మల్లేశం,రోహిత్ యాదవ్ ,కొండయ్య,దామోదర్ ,శ్రీనివాస్ ,నరేందర్,శ్రీధర్ తదితరు పాల్గొన్నా

# మేడే స్ఫూర్తితో మే 20న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలి

సదాశివపేట,మే 01,(తెలంగాణ పత్రిక ) కార్మిక వ్యతిరేక నాల్గు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలిమోదీ పాలనలో పని గంటల పెంపుతో శ్రమ దోపిడీ పాల్పడుతున్న కార్పొరేట్ శక్తులుసదాశివపేటలో ప్రదర్శన -సభసీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ప్రపంచ దీక్షా దినం మేడే స్ఫూర్తితో మే20 న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, కార్మిక వ్యతిరేక నాల్గు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు మే డే సందర్భంగా ఎంఆర్ఎఫ్ పరిశ్రమ పెబ్ పెనర్ పరిశ్రమ, బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమ. మున్సిపల్ ఆఫీస్ సిపిఎం ఆఫీస్ దగ్గర జెండాలు ఎగరవేయడం జరిగింది. సదాశివపేట సీఐటీయూ ఆఫీస్ నుండి బస్టాండ్ మీద బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో సభ నిర్వహించడం జరిగింది . సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే వర్ధిల్లాలి మోదీపాలనలో పని గంటల పెంపుతో కార్మికులు తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేషారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని తెలియజేశారు. 8 గంటలు ఉన్న కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు.కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్ధకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం వేల కోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రోజురోజుకూ ప్రజలు ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ దేశవ్యాప్తంగా కార్మికులకు జీతభత్యాల్లో పెరుగుదల లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకపక్క వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అనుకూలంగా మార్చి పూర్తిగా నాశనం చేయడం వల్ల సామాన్యులకు నిత్యావసర సరుకులు కూడా అందుబాటులోకి లేకుండా పోతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎఫ్



యూనియన్ నాయకులు నర్సింలు రాజు కృష్ణమూర్తి రమేష్ రెడ్డి శ్రీనివాస్, పెనర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మల్లేశం శ్రీనివాస్ రవి మోహన్ చారి, బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ఎంప్లాయిస్ యూనియన్ పరిశ్రమ నాయకులు జి శ్రీనివాస్ జనార్ధన్ శేఖర్ గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్,మున్సిపల్ యూనియన్ నాయకులు సిహెచ్ మనీష్, అంజయ్య,రుక్కమ్మ,మొగులమ్మ,దుర్గ ప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం బీజేపీ శ్రేణుల సంబరాలు

**- కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు.**

వేములవాడ, మే, 1, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్. ఈ కార్యక్రమానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారి రాజ్యాంగ స్ఫూర్తి తోనే దేశంలోని జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సీసీపీఏ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు. ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, కేంద్ర నిర్ణయాన్ని హర్షించారు. ఇది సామాజిక న్యాయం దిశగా



ముందడుగు అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందంటూ నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరివూ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రేగుల



మల్లికార్జున్, గుడిసె మనోజ్, అన్నం నర్సయ్య,మహంకాళీ శ్రీను, గంటి కనకయ్య,బిళ్ళ కృష్ణహరి, జవ్వాజి శేఖర్నామాల శేఖర్, కోరేపు నరేష్ రేగు ల శ్రీకాంత్, గడ్డమిది శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్,వివేక్ రెడ్డి, నేరెళ్ళ సాయి,మంత్రి రమేష్,పొత్తూరి వెంకటేశ్ రఘుపతి,హరీష్ గౌడ్, యశ్వంత్, బుర్ర మనీష్, తడుక రాజు పట్టణ కమిటీ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయండి

**- మంత్రి సీతక్క.**

ఏటూరునాగారం(ములుగు)మే1 తెలంగాణ పత్రిక. ములుగు జిల్లా స్టాపర్:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం గోవిందరావు పేట మండలం రాఘవ పట్నం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసిక్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న పొన్నం రవీందర్, ధనసరి లింగయ్య, కృష్ణ వేణి కోరం రామ్ మోహన్ లతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. రెండవ దఫా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత



ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల గూడు లేని ప్రతి పేదోడికి ఇల్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా



పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేయబడతాయని తెలిపారుఅనంతరం మంత్రి సీతక్క బోర్ వేల్ ను ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎం పి ఓ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 1నేరేడుచర్ల మండలం మూసి ఒడ్డు తండా అంగనవాడి కేంద్రం లో గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పోషకాహార ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా పిల్లల బరువు ఎత్తులు తమ తల్లిదండ్రులు, సమక్షం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగంగా పి బి తండా పంచాయతి కార్యదర్శి అరుణ శ్రీ అంగన్వాడి టీచర్ %దీ%. శాంతి, హెల్పర్ చంపి, ఆశ %=%.జ్యోతి పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ద్వారా రిక్షా కార్మికులకు రేషన్ పంపిణీ



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 1 ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో 15 మంది రిక్షా కార్మికులకు రేషన్ సరుకులు మరియు కూరగాయల పంపిణీ కార్యక్రమం నేరేడుచర్లలో నిర్వహించబడింది.మే 1వ తేదీ అనేది ప్రపంచవ్యాప్తంగా కార్మికుల కష్టాన్ని గుర్తించే, వారి హక్కులు, సంక్షేమం గురించి చర్చించే ప్రత్యేక దినం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కార్మికుల దైనందిన జీవితంలో కొంత భరోసా కలిగించే లక్ష్యంతో ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టామని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి తెలిపారు.ఈ కార్యక్రమానికి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "కార్మికులు సమాజ నిర్మాణానికి కీలక శక్తి. వారు మెరుగైన జీవితం గడపాలన్న దృష్టితో చిన్న సహాయాన్ని అందించేందుకు లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొనతం సీతారాం రెడ్డి, పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్ పాల్గొన్నారు.క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, నీలా శీను, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, బసవ కోటేశ్వరరావు, లాయర్ విశ్వనాథం, సరికొప్పుల నాగేశ్వరరావు, నాగార్జున, బుద్ధారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## దుద్దెడలో ఘనంగా మేడే వేడుకలు



కొండపాక, మే 01, (తెలంగాణ పత్రిక): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం దుద్దెడ గ్రామంలో మేడే (కార్మిక) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకి చంద్రభాను, పిఎస్ హెచ్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జే వెంకటయ్య, సిఐటియు జిల్లా బాధ్యులు మిద్దె కిష్టయ్యలు హాజరయ్యారు. కార్మికుల యొక్క ఐక్యత కార్మికుల యొక్క శ్రమ ఉన్నతమైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల సానుకూల దృక్పథముతో ఉండి వారి సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని, శ్రమ దోపిడీ లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదంతో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులందరిని ఏకం చేసి ప్రపంచవ్యాప్తంగా ఈ రోజును మేడేగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిద్దె స్వామి, నర్రా ప్రతాపరెడ్డి, జగపతి, నాగరాజు, పల్లె శ్రీనివాస్, బాకి నరసింహులు, పిల్లి లచ్చవ్వ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక,కర్షక,మధ్యతరగతి వారికి అండగా నిలిచేది కమ్యూనిస్టులే

**- సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్య**
**- ఘనంగా నేరేడుచర్ల పాలకవీడు మండల సిపిఐ మహాసభలు**

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 1 కార్మిక కర్షక మధ్యతరగతి జీవులకు అండగా నిలిచి కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు నేరేడుచర్ల మండలం గంటవారి గూడెంలో జరిగిన ఉమ్మడి నేరేడుచర్ల మండల మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... చట్టసభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని, ఉమ్మడి నేరేడుచర్ల మండలంలో నెలకులు ఉన్నా పోడు భూముల సమస్యల పట్ల, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక ఈతి బాధల పట్ల వ్యవసాయ కార్మికులు మరియు విద్యార్థి యువజన సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులకు ప్రజలు అండగా ఉండాలని రోజు రోజుకు మండలంలో సిపిఐ బలోపేతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలోనూ దేశ సమగ్రతకు సమైక్యతకు కమ్యూనిస్టులు అంకితమై పనిచేస్తున్నారని ఎలాంటి ప్రతిఫలాక్ష లేకుండా పనిచేస్తున్న లక్షలాదిమంది కార్యకర్తల అండే, సిపిఐ ని 100 సంవత్సరాలుగా ప్రజల మధ్య సజీవంగా ఉంచగలిగిందని, అనేక రాజకీయ పార్టీలు మఘ లో పుట్టి పుబ లో మాయ అవుతున్నాయని కానీ ఆ చంద్ర తారార్కం, సృష్టిలో సూర్యచంద్రులు ఉన్నంతకాలం, మానవమనుగడ కూడా ఉన్నంతకాలం కమ్యూనిజం బతికే ఉంటుందని ఆయన అన్నారు మహాసభకు చిలక రాజు శ్రీను రావుల సత్యం అధ్యక్షత వహించగా... మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిరావుల సత్యం ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ ఏఐటిసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముండ్ల జానయ్య కొట్టే నాగయ్యపాల్గొన్నారు.



# ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే దినోత్సవం

**- అరుణ పతాకాన్ని ఆవిష్కరించిన సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 1నేరేడుచర్ల పట్టణ మరియు మండల వ్యాప్తంగా 139 వ. ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకున్న సందర్భంగా %జూ×% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేరేడుచర్ల మండలంలోని అన్ని అనుబంధ సంఘాల కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను వాడ వాడాలా గ్రామ గ్రామాన జండాలని ఎగరవేయ డం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేశారు పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలన్నా కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించే. రోజే మేడే అని అన్నారు రోజుకు 8 గంటల పని దినం కోసం 1880 నుండి సాగిన పోరాటం 1886 మే 1న చికాగో.నగరంలో జరిగిన మహత్తర ప్రదర్శనలో యాజమాన్య గుండాలు జరిపిన కాల్పుల్లోచనిపోయిన కార్మికుల రక్తంతో తడిసిన బట్టలే ఎర్రజెండాలై నేటికీ ప్రతి మేడే రోజున ఎగరవేస్తున్నామని అన్నారు మండలంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ తమ హక్కుల కై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమర్రాజు వెంకట్ సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ముత్యాల భాస్కర్, ముళ్ళ జానయ్య గొట్టే నాగయ్య, బత్తుల శ్రీనివాస్ శీలం రాంబాబు రావిరాల భ్రమరాంబ పాల్గొన్నారు.



# కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**- కులగణనకు కాంగ్రెస్,వామపక్షాలు తొలినుంచీ వ్యతిరేకం**

పెద్దపల్లి, ప్రతినిధి మే 1 ( తెలంగాణ పత్రిక ) భారతదేశ వ్యాప్తంగా జనగణన తో పాటే కుల గణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్, దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచన మేరకు గురువారం పెద్దపల్లి పట్టణము మండల శాఖల ఆధ్వర్యంలో జెండా చౌరస్తాలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు అనంతరం.బిజెపి నాయకులు మాట్లాడుతూ.దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించింది.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్థ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి.ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వందేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా కులగణను చేపట్టడం జరుగుతుంది.కులగణనకు కాంగ్రెస్ తొలినుంచీ వ్యతిరేకం .బిజెపి ప్రభుత్వం జరిపే జన, కులగణనతో దేశం పటిష్ఠంగా మారుతుంది.ఏ వర్గాన్నీ నొప్పించకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటాను మేం తీసుకొచ్చాం అదేవిధంగా అందరికీ న్యాయం జరిగేలా కుల గణన ఉంటుంది అని కేంద్ర సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించారు. తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన కాంగ్రెస్ జరిపిన కుల అస్తవ్యస్తంగా ఉంది .అది కేవలం వారి రాజకీయంగా స్వార్థం కోసం చేశారు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి చేపట్టిన జనాభా లెక్కల్లో కులగణనను చేర్చలేదు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో కుల గణనపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమేరకు లోక్‌సభకు హామీ ఇచ్చారు.కానీ, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి. కులగణనకు బదులు సామాజిక ఆర్థిక సర్వే(ఎస్ఈసీసీ)-2011ను నిర్వహించారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి కులగణనను వాడుకుంటున్నాయి అని ఆయన ఆరోపించారు. జనగణన కేంద్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు. జనగణన రాజ్యాంగం బద్ధంగా చేస్తోంది అన్నారు. రాజకీయాల వల్ల మన సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండేందుకు కులగణనను జనాభా లెక్కల్లో భాగంగా పారదర్శకంగా నిర్వహించాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించిందన్నారు. ఉత్తుత్తి సర్వేలు జరపడం తమ లక్ష్యం కాదని తెలిపారు. తాము జరిపే జనగణన, కులగణనతో దేశ సామాజిక, ఆర్థిక నిర్మాణం పటిష్ఠం అవుతుందని, దేశం అభివృద్ధి పథంలోకి పయనిస్తుందన్నారు. దేశ, సమాజ ప్రయోజనాలకు, విలువలకు మోదీ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో ఈ నిర్ణయంతో స్పష్టమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శిలారపు పర్వతాలుతంగేడ రాజేశ్వర్ రావు,పోల్సాని సంపత్ రావు,మేకలశ్రీనివాస్కావేటి రాజగోపాల్ఈర్ల శంకర్ వొల్లే తిరుపతిరాజాం మహంత కృష్ణ, పూరేళ్ల రాజేశంఉప్పుకిరన్ ఎర్రోళ్ల శ్రీకాంత్బొడ్డుపల్లి కుమార్ జాపతి శ్రీనివాస్ గాదాసి సతీష్ఉమేష్,వేణుబొడ్డుపల్లి సంపత్,పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి కుమార్ బొడ్డుపల్లి అంజి,పొగుల రాజుకుక్క అంజి శివ సాయిశివయ్య,జె.సంపత్అజయ్ నాయక్ మహేష్ వంశీ సురేష్ సతీష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు





# అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేద్దాం..

**- నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిద్దాం..**
**- సిఐటియు ఆల్ మండల్ హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 1.మే 1న 139వ "అంతర్జాతీయ కార్మిక దినోత్సవం" మేడే సందర్భంగా వీణవంక మండలం ఎల్బాక గ్రామంలో సిఐటియు పతాకావిష్కరణ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ%ొ%కార్మికులకు, ఉద్యోగులకు పోరాడే ప్రజలందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. మేడేను ఒక పండుగలాగా కాకుండా పోరాట దినంగా జరపాలన్నారు. అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన సమ్మె ఆనాటి పాలకుల కుట్రలు, కుతంత్రాలతో హింసాత్మకంగా మారింది. ఆ హింసాత్మక ఘటనల్లో నలుగురు కార్మికులు మరణించారు. అనేకమంది రక్తం చిందింది. 139 సంవత్సరాల క్రితం 10-16 గంటలు పనిదినం ఉంటే దానిని తగ్గించుకునేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలను సైతం త్యాగం చేశారు. శతాబ్ద కాలం పాటు పోరాటాలు,త్యాగాలతో కార్మికవర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులుగా రూపొందించింది. కానీ కార్మికవర్గం చేసిన, చేస్తున్న పోరాటాల వల్ల గత 5 సం.లుగా బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్'లను అమలు చేయలేకపోయింది. మన రాష్ట్రంలో కూడా ఆశా,గ్రామ పంచాయితీ,మున్సిపల్, వైద్య రంగంలో 2వ ఏఎన్ఎం, హాస్పిటల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, సింగరేణి, ఆర్టీసీ, భవన నిర్మాణం, హమాలి, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర రంగాల్లో పోరాటాలు జరుగుతున్నాయి. మే డే స్ఫూర్తితో హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ బోనస్ పిఎఫ్ వంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం చొరో తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త రెడ్డి కాంతారెడ్డి, గ్రామ పెద్దలు కార్మిక సోదరులు, మాడ కిషన్ రెడ్డి, కల్లెపు సురేందర్ రెడ్డి, చింతల సాగర్ రెడ్డి, బండి ఐలయ్య, ఎలావేణి కుమార్, పోల్ సమ్మయ్య, చింతల వీరారెడ్డి, పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కల్లెపు రాంరెడ్డి, మడికొండ ఎల్లయ్య, జక్కు రాములు, ముక్కిడి శ్రీనివాస్, చింతల నారాయణరెడ్డి, ఉట్ల ఇసాక్,ఐకెపి ఇంచార్జ్ నల్లగొని రవికుమార్, గ్రామ రైతులు, హమాలి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మే డే దినోత్సవం

వేములవాడ, మే, 1, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలోని గుమ్మి పుల్లయ్య భవన్లో 139 వ మే డే ను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు.అలాగే మున్సిపల్ వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి జెండా ఎగురవేయడం జరిగింది.అలాగే లేబర్ అడ్డావద్ద జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా కడారి.రాములు మాట్లాడుతూ 139 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కార్మికుల బ్రతుకులు మారడం లేదని,8 గంటల పనివిధానం అమలు కావడం లేదని,కనీస వేతనాలు నేషనల్ పే స్కేల్ చెప్పిన విదంగా అమలు జరగడం లేదని,కాంట్రాక్టు అని ఔట్ సోర్సింగ్ అని ప్రజాస్వామ్యం లోనే దోపిడీ చేస్తున్నారని ఈ విధానాలు మారాలని అన్నారు .కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్ లుగా మార్చడాన్ని మానాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీపీఐ పార్టీ కార్యదర్శి గాజుల.పోశెట్టి,రూరల్ మండలం కార్యదర్శి శ్రీరాముల.నర్సయ్య,ఎల్ల. దేవరాజు,మున్సిపల్ నాయకులుపందుల.మల్లేశం,నర్సయ్య,కె.వి.అనసూయ,పెంట.గట్టవ్వ,పెంట.భూమవ్వ,వాల్మీకి.ఊర్మిల,సైకిల్.పుష్పలత,పెంట.రాజవ్వ,పెంట.నరేష్,పెంట.మల్లేషం,బిగుళ్ల.మల్లేశం,సుంకపాక.పర్శరాం,కోరేపు.క్రాంతి,కోరేపు.శ్రీను,కళ్లెపెల్లి.నర్సయ్య, పందుగ.పోచమల్లు,పందుగ.చంద్రయ్య తదితర కార్మిక సంగం నాయకులు తదితరులు ఏం చేయ పాల్గొన్నారు.

# చదువుల సరస్వతి కర్నే తేజశ్రీ

**- పదవ తరగతిలో సత్తా చాటిన కర్నే తేజ శ్రీ**
**- సింగరేణి సొసైటీ హై స్కూల్ టాపర్**

పినపాక, మే 1(తెలంగాణ పత్రిక)చదువుల సరస్వతి తేజశ్రీ పగిడేరుగుకు చెందిన తేజశ్రీ పివి కాలనీ సింగరేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 552 మార్కులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది వివరాల్లోకి వెళితే మణుగూరు ఏరియా సింగరేణి సొసైటీ హైస్కూల్లో 2022 23 సంవత్సరానికి 9.5 మార్కులు సాధించిన కర్నే యోగిత కాగా 2024 25 వార్షిక 552 మార్కులు సాధించిన కర్నే తేజశ్రీ. కర్నే తేజశ్రీ తండ్రి ధర్మయ్య పగిడేరులో డిష్ ,వ్యవసాయం చేస్తూ తల్లి భార్గవి టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను మంచి చదువు చదివిస్తున్నారు. ఈ సందర్భంగా తేజశ్రీ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో 552 మార్కులు రావడం పట్ల సంతోషంగా ఉంది నన్ను ఎంతగానో ప్రోత్సహించిన మా తల్లిదండ్రులకు సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ కి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపింది సింగరేణి స్కూల్ చదివిన నేను టాపర్ వచ్చినందుకు నేను పడ్డ కష్టం ఫలితం దక్కింది, మాకు సింగరేణి స్కూల్లో ఆగస్టు దాకా టీచర్లు అందుబాటులో లేకపోవడంతో పిల్లలు క్లాసులకు చాలా ఇబ్బంది పడ్డారు అయినా సరే ఉపాధ్యాయులు చెప్పే బోధనల విని మంచి మార్కులు తెచ్చుకుందామని తెలిపింది. కష్టేఫలే సూత్రాన్ని నిజం చేసిన తేజశ్రీ మరింత ఉన్నత చదువులు చదవాలని ఎంతో ఎత్తుకు ఎదగాలని బంధుమిత్రులు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## కరకగూడెంలో ఆదివాసీ పిల్లలకు దుస్తుల పంపిణీ



పినపాక, మే 1(తెలంగాణ పత్రిక)కరకగూడెం,ఆధాబ్ న్యూస్: కరకగూడెం మండలంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) కరకగూడెం శాఖ ఆధ్వర్యంలో బుధవారం రేగళ్ల పంచాయతీ పరిధిలోని మదన గుంపులో 20 మంది ఆదివాసీ పిల్లలకు ఉచిత దుస్తులు పంపిణీ చేశారు. ఈ దుస్తులను బ్యాంక్ మేనేజర్ గిరిబాబు స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ చిట్టిబాబు, నగదు చెల్లింపు అధికారి బొల్లికొండ రాకేష్, ఇతర బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఆదివాసీ గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. గ్రామస్థులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దుద్దెడలో ఘనంగా మేడే వేడుకలు



కొండపాక, మే 01, (తెలంగాణ పత్రిక): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం దుద్దెడ గ్రామంలో మేడే (కార్మిక) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకి చంద్రభాను, పిఎస్ హెచ్ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి జె వెంకటయ్య, సిఐటియు జిల్లా బాధ్యులు మిద్దె కిష్టయ్యలు హాజరయ్యారు. కార్మికుల యొక్క ఐక్యత కార్మికుల యొక్క శ్రమ ఉన్నతమైనవని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల సానుకూల దృక్పథముతో ఉండి వారి సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని, శ్రమ దోపిడీ లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదంతో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులందరిని ఏకం చేసి ప్రపంచవ్యాప్తంగా ఈ రోజును మేడేగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిద్దె స్వామి, నర్రా ప్రతాపరెడ్డి, జగపతి, నాగరాజు, పల్లె శ్రీనివాస్, బాకి నరసింహులు, పిల్లి లచ్చవ్వ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు అంబలి పంపిణి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 01ఆలేర్ జూనియర్ సివిల్ జడ్జిగా అజయ్ కుమార్ గురువారం ఉ ద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కోర్టు నుంచి అతను బదిలీపై ఆలేరుకి వచ్చారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ ని ఆలేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు జూకంటి రవీందర్,తుంగ హరికృష్ణ,ఎండి చాంద్ పాషా,రావుల రవీందర్,ఫారునది రవికుమార్,రాజశేఖర్, శివకుమార్,సిద్దులు లు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

# గంభీరావుపేటలో మేడే దినోత్సవం...

**- పలు కార్మికుల సంఘాల జెండా ఆవిష్కరణ**

గంభీరావుపేట,తెలంగాణ పత్రిక. మే 1139 ఏండ్ల మే డే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం శుభ సందర్భంగా మండలం లోని మండల సఫాయి. హమాలి. భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర కార్మికుల కార్యాలయం ఎదుట మే డే పతాక జెండా ఆవిష్కరణ చేశారు పతాకావిష్కరణ అనంతరం జరిగిన సమావేశంలో కార్మికులనిద్దేశించి పలువురు మాట్లాడుతూ, అమెరికాలోని చికాగో పట్టణంలో కార్మికులు 18 గంటల పనిధినాన్ని వ్యతిరేకిస్తూ,8 గంటల పని కావాలని జరిపిన ప్రదర్శనపై అమెరికన్ పోలీసులు జరిపిన కాల్పుల్లో 8 మంది కార్మికులు బలైనారని,చికాగో కార్మికులు ఉద్యమించిన రోజున అంతర్జాతీయ మే డే దినోత్సవాన్ని కార్మికులు జరుపుకోవడం జరుగుతుందని, సంఘటిత,అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన చట్టాలు చట్టబద్ధంగా,సంపూర్ణంగా శాస్త్రీయంగా,పటిష్టవంతంగా అమలు జరగాలని నిబంధనల ప్రకారం 5 ఏండ్ల కొకసారి సవరణ జరగాల్సి ఉన్న కార్మికుల చట్టాలను సవరణ చేయకుండా పాత చట్టాలనే అమలు చేస్తున్నారని, పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి కొత్త చట్టాలను





చట్టపరంగా,శాస్త్రీయంగా,సంపూర్ణంగా అమలు చేసి సంఘటిత, అసంఘటితరంగ కార్మికులకు న్యాయం చేయాలని కార్మిక సంఘాల వారు కోరారు రెక్కలు ముక్కలు చేసుకొని ఎంత శ్రమ పడినప్పటికీ శ్రమను చెమటగా మార్చినప్పటికి మంచి జీవనాన్ని సాగించలేక పోతున్నారని,వారి పిల్లల భవిష్యత్తుకు మంచి విద్యను,వైద్యాన్ని అందించలేక పోతున్నారని కార్మికులు నిరాశ నిస్పృహకు లొనౌతున్నారని ,వెంటనే పాత కార్మిక చట్టాలకు స్వస్తి చెప్పి,కొత్త చట్టాలను అమలు చేయాలని,అలాగే నిరుపేద కార్మికులకు ఉపాధి,నివేశ స్థలాలను,ఇందిరమ్మ ఇండ్లను,పెన్షన్లను తక్షణమే మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలను వారు కోరారు ఈ కార్యక్రమంలో సఫాయి కార్మికులు భవన నిర్మాణ కార్మిక సంఘం హమాలి కార్మికులతో పాటు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సయ్య గౌడ్ గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్యతో పాటు కార్మిక సంఘాల అధ్యక్షులు బిక్షపతి.కొండల్.సిద్ది రాములు తోపాటు కార్మికులు ఈ మేడే కార్మిక దినోత్సవంలో పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు...

పినపాక, మే 1(తెలంగాణ పత్రిక) మణుగూరు మండలం లో సిపిఐ ఆధ్వర్యంలో మేడే 139 వ ఉత్సవాలు గ్రామ గ్రామాన ,బస్తీలలో ,వాడలలో పెద్ద ఎత్తున జెండా పండుగను నిర్వహించారు. మండలం పట్టణంలో సుమారు 60 మే డే జెండా లను ఎగురవేశారు. గురువారం నాడు బొగ్గు ముఠా కార్యాలయం దగ్గర జరిగిన సమావేశంలో జండా ఆవిష్కరించి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య హాజరై మాట్లాడుతూ 1886 ముందు కార్మికులను వెట్టి చాకిరీ చేయిస్తూ 18 గంటల పని విధానం అమలు చేసేవారని ,కార్మికుల శ్రమను దోచుకుంటూ బానిసత్వంగా మార్చేవారని ,కనీసం తమ భార్య పిల్లల్ని చూసుకునే భాగ్యం కూడా లేకుండా చేసేవారని ,ఈ విధానాలను నిరసిస్తూ కార్మికులు ఐక్యంగా అమెరికాలోని చికాగో నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేశారు .అనేకమంది ఈ ఆందోళనలో కాల్పుల్లో గాయపడి మరణించారు .మరణించినటువంటి అమరవీరుల రక్తంతో చెందిన జెండానే మే డే అని అన్నారు . దిగివచ్చిన ప్రభుత్వం కార్మికుల పని గంటలు ,డిమాండ్ల ను ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. నాటినుండి మే డే ఫస్ట్ ను కార్మిక దినంగా ప్రపంచ కార్మికుల పండుగ గా జరుపుకుంటారని అని వారు అన్నారు. గురువారం మేడే కార్యక్రమంలో పాల్గొన్న మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ





కార్మిక హక్కుల కోసం ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి ,పినపాక నియోజకవర్గం కార్యదర్శి ఎస్. పుల్లారెడ్డి ,మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్ ,సోందే కుటుంబరావు ,ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ,వై రామ్ గోపాల్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ,మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు బోలగాని సమ్మక్క, దుబ్బాక నిర్మల ,కోడిమల సుజాత, మాజీ ఎంపిటిసిలు లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాడిస సతీష్ ,కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు తోట రమేష్ కొత్తపల్లి సీతారాములు,శ్రీకాకుళం వీరమల్లు ,ఆధర్ల రాములు, భీమరాజు కృష్ణ, వేర్పుల నరేష్ బోసేటి సంపత్, లింగస్వామి, ఎస్ డి ఉమర్, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వంకరాములు ,తీగల వెంకన్న మల్లేష్,, టాటా మ్యాజిక్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చారి ,సతీష్,, మంద కోటి , ఐతన బోయిన వెంకన్న,కణితి సత్యనారాయణ, వజ్జ వెంకటేశ్వర్లు,వంగ పాపయ్య యూనియన్ నాయకులు రామ్ నర్సయ, హిమం, ఆదర్ల సురేందర్ ,ఆవుల నాగరాజులి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేర్ కోర్టు న్యాయమూర్తిగా అజయ్ కుమార్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 01ఆలేర్ జూనియర్ సివిల్ జడ్జిగా అజయ్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కోర్టు నుంచి అతను బదిలీపై ఆలేరుకి వచ్చారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ ని ఆలేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు జూకంటి రవీందర్,తుంగ హరికృష్ణ,ఎండి చాంద్ పాషా,రావుల రవీందర్,ఫారునది రవికుమార్,రాజశేఖర్, శివకుమార్,సిద్దులు లు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.



## కార్మిక దినోత్సవం సందర్బంగా పండ్ల పంపిణి కార్యక్రమం



కొండపాక, మే 01,(తెలంగాణ పత్రిక): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవ్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం సందర్బంగా గురువారం కొండపాక మండల కేంద్రంలో ఉన్న ఇటుక బట్టిలో పనిచేస్తున్న కార్మికులకు పండ్లు పంపిణి చేశారు. జప్తినాచారం గ్రామ పారిశుధ్య కార్మికులను, హమాలీ కార్మికులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ , మన ప్రాంత నిర్మాణంలో మనుగడలో కార్మికుల శ్రమ, కృషి మరువలేనిదన్నారు. వారి కృషి పైన మన భారత భవితవ్యం ఆధారపడి ఉందన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసి, కార్మికులకు పరిశ్రమలలో యూనియన్ లు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి షరతులు ఉండకుండాచూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ కార్యదర్శి భాను, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంచం రవి, తిమ్మారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం, నాగరాజు, జప్తినాచారం ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రమేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు రవితేజ, సుభాష్ , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు జరుపాలి

**- అమాయకపు ఆదివాసీలను చంపే హక్కెక్కడిది**
**- తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : గుర్రాల రవీందర్**

కరీంనగర్ జిల్లా మే 1 : (తెలంగాణ పత్రిక):మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు జరుపాలి అని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ చత్తీస్ ఘడ్/కర్రేగుట్ట ప్రాంతాల్లో జరుగుతున్న ఆపరేషన్ కాగర్ నరమేధాన్ని నిలిపివేయాలి అని అన్నారు. అమాయకపు ఆదివాసీలను చంపే హక్కెక్కడిది అని ప్రశ్నించారు. నేడు ఆపరేషన్ కాగర్ పేరు మీద అడవిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆదివాసీలను ఉచ కోస కోస్తున్నారని అడవిని కాపాడుతున్న ఆదివాసీల మీద యుద్ధం ప్రకటించడం అంటేనే ప్రభుత్వం ఎంత దారుణానికి ఒడికట్టుతుందో తెలుస్తుంది అని మండిపడ్డారు. శత్రు దేశాలమీద యుద్ధం ప్రకటించినట్టు



స్వదేశంలో ఓటర్ల పై యుద్ధం చేయడం ఏంటి అని ప్రశ్నించారు. అటవీ సంపదను బహుళ జాతి కంపెనీలకు కట్టుపేడతమణి చేస్తున్నా ప్రయత్నం ఇది అని అన్నారు. నిత్య అవసరపు వస్తువులను కూడ నిషేదిస్తూ ఆకలి మరణాలను ప్రోత్సహిస్తూ ఆదివాసీలను అంతమోందించాలనీ చూస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే విదంగా ఆదివాసీలందరు ఏక తాటి పై వచ్చి పోరాట రూపం దాల్చాలని చెప్పారు . అన్ని గ్రామ స్థాయి కమిటీల నుండి జిల్లా కమిటీలు వెంటనే నిరసన కార్యక్రమాలు ముమ్మురం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- అసంఘటిత కార్మిక వర్గాల వేతనాలు పెంచాలి**
**- మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి**
**- ఐఎఫ్టీయు నాయకుల పిలుపు**

పినపాక, మే 1 (తెలంగాణ పత్రిక)మణుగూరు ఐ ఎఫ్ టి యు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఐ ఎఫ్ టి యు ఆఫీసు మరియు సోలార్ ప్లాంట్ వద్ద ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ మే డే దినోత్సవ వేడుకలు రెపరెపలాడిన ఎర్రజెండా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ బోర్డ్ లను వెంటనే రద్దు చేయాలని అసంఘటిత రంగ కార్మికుల వేతనాలు పెంచాలని ఐ ఎఫ్ టి యు నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు అరిపినేని కృష్ణ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్ టీ యు ఆధ్వర్యం లో గురువారం నాడు స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో కృష్ణ మే డే జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. క్షమాభిక్ష కోరడానికి వ్యతిరేకించి ఉరి కంభం ఎక్కిన నలుగురు చికాగో అమరులు మేడే వీరుల అమర శృతి పదంలో పురువగీతం కావాలని పార్సన్,షఫర్, యంగేల్ , స్పైస్ అనే నలుగురి పేర్లు శ్రామికోద్యమ చరిత్రలో శిరస్మరణీయులని ఆయన కొనియాడారు. శివలింగాపురం సింగరేణి సోలార్ ప్లాంట్ వద్ద సోలార్ విద్యుత్ ప్లాంట్ కాంటాక్ట్ కార్మిక సంఘం నాయకులు చల్లా కాంతారావు మే డే జెండానుఆవిష్కరించారు. కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ ఎఫ్ టీ యు జిల్లా ఉపాధ్యక్షులు మిడిదొడ్ల నాగేశ్వరరావు , ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ లు అధ్యక్షత వహించగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులు, సోలార్ పవర్ ప్లాంట్ కార్మికులు,భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్లు, కొరియర్ బాయ్స్ ఆటో డ్రైవర్ సంఘం నాయకులు ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా నాయకులు సాధన పల్లి రవి, సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై సంజీవరావు, సింగరేణి ఓ బి వర్కర్స్ యూనియన్ నాయకులు పెనుగొండ నాగార్జున మరియు వెంకటేశ్వర్లు, తుపాకీ రాములు, చంద్రం, దేవేందర్, చల్ల కాంతారావు, నల్ల రమేష్, యు శివరామకృష్ణ, జి నాగేశ్వరరావు, కే గురుమూర్తి, జగదీష్ కే ఈశ్వర్ రావు, శ్రీనివాస్, కె రాజేష్, మురళి, శ్రీను, పి రాజయ్య, డి రమేష్ ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు







## ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన రష్మిత కు ఆర్థిక ప్రోత్సాహం



**- ఎమ్మెల్యే మట్టా దంపతులు,**

పెనుబల్లి, మే 01, (తెలంగాణ పత్రిక) పెనుబల్లి మండలం, ముత్తగూడెం గ్రామానికి చెందిన ఇందూరి సత్యనారాయణ చారి, నాగమణి దంపతుల కుమార్తె ఇందూరి రష్మిత ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 996 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్ర స్టేట్ ర్యాంక్ సాధించి సత్తుపల్లి నియోజకవర్గం కు పేరు తీసుకు వచ్చిన సందర్భంగా గురువారం సత్తుపల్లి నియోజకవర్గ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ రష్మిత ను సన్మానించి, 5,000 రూపాయలు ఆర్థిక ప్రోత్సహం అందజేశారు. ఆలాగే రెండవ కుమార్తె హాసినికి పదవ తరగతిలో లో 579 మార్కులు వచ్చిన సందర్భంగా హాసిని ని, వారి తల్లీ తండ్రులను అభినంధించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మట్ట దంపతులు సత్తుపల్లి నియోజకవర్గం లో ఇంటర్ లో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకంగా పేరుపేరునా అభినందనలు తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, మే 01, (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన నేరేటి కృష్ణ, కృష్ణవేణి దంపతుల కుమారుడు వరుడు విష్ణు, వధువు దివ్య వివాహ వేడుకలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గోని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం ఇంకెప్పుడు కొంటరు..



రాయికల్ మే1(తెలంగాణ ప్రతిక):వరి కోతలు ప్రారంభమై నెల రోజులైనా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదంటూ రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన రైతులు ఉప్పుమడుగు వద్ద గురువారం ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కోసి ధాన్యాన్ని ధోబి ఘాట్ వద్ద కుప్పలు పోసి చాలా రోజులవుతున్న అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించలేదని మండి పడ్డారు.అకాల వర్షాలు పడి ధాన్యం తడుస్తే తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోయారు. వెంటనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి జిల్లా సహకార అధికారి సిహెచ్.మనోజ్ కుమార్, తహసీల్దార్ అబ్దుల్ ఖయ్యూం లు చేరుకొని రైతులతో మాట్లాడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపి ఆందోళనను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పుమడుగు ఫ్యాక్స్ చైర్మన్ దీటి రాజరెడ్డి,వైస్ చైర్మన్ దుంపల స్వామిరెడ్డి, రైతులు దిండిగాల రామస్వామి,మాద రాజేశం, ముక్కెర నరేష్,మల్లిక్ అహ్మద్,వెంకటేష్, మహిపాల్,గంగాధర్, ఇస్మాయిల్,పల్లి మల్లయ్య, రాయమల్లు,భూమయ్య ముత్యాలు,అంజయ్య, నర్సయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ వోకేషనల్ పస్టియర్లో భోగ మానస ప్రతిభ

**- సన్మానించిన కళాశాల బృందం**

జగిత్యాలటౌన్, మే 01, (తెలంగాణ పత్రిక): జగిత్యాల పట్టణంలోని నేతాజీ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇంటర్ వోకేషనల్ బైపీసీ పస్టియర్లో ఎం.పీ.హెచ్.డబ్ల్యూ కోర్సులో భోగ మానస 500 గాను 489 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ గంగాధర్ డాక్టర్ రేవతి, ఐశ్వర్య, హరికృష్ణ, అధ్యాపకుల బృందం మానస ను

# గంజాయి ని ఆదిలాబాద్ జిల్లాలో కనుమరుగు చేస్తాం

**- మార్చి 10 నుండి ఇప్పటివరకు 34 కేసులు నమోదు.**
**- 12 కిలోల డ్రై గంజాయి, 181 గంజాయి మొక్కలు స్వాధీనం. 56 మంది నిందితుల అరెస్ట్.**
**- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపిఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 01 :- ఆదిలాబాద్ జిల్లా లో ఎడి బి -ఎన్ఎబి ద్వారా గంజాయి పై ఫోకస్. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల నిర్వహణ ఎలాంటి సమాచారం అయినా 8712659973 అందించవచ్చు.జిల్లా ప్రజలకు మాదకద్రవ్యాలు అలాగే గంజాయి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరిచయం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఐపిఎస్ తెలియజేశారు. జిల్లా లో గంజాయి ని పూర్తిగా నిర్మూలించేవరకు జిల్లా పోలీసు యంత్రాంగం తగిన చర్యలను చేపడుతుందని తెలిపారు.జిల్లాలో గంజాయి వర్తక దారులను, పండించే వారిని, వినియోగదారులను గంజాయి పై ఉక్కు పాదం వేసి అణచివేస్తామని తెలిపారు. ముఖ్యంగా యువత కు మారుమూల గ్రామాలలోని ప్రజలకు గంజాయి పై అవగాహన కల్పించి మరియు వాటి వల్ల కలిగే అనర్థాలను తెలియజేసి చైతన్యపరచడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించి వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి సౌకర్యాలను రాకుండా జిల్లా పాలనా యంత్రాంగానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. గంజాయి వర్తకులు వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, గంజాయి సరఫరాదారులు ప్రతి ఒక్కరిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, తప్పు చేసిన ప్రతి ఒక్కరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు. గత నెల పదవ తారీకు నుండి ఇప్పటివరకు జిల్లాలో 34 గంజాయి కేసులు నమోదయ్యాయి, అందులో 56 మంది నిందితులను అదుపులోకి తీసుకొని కటకటాల కు తరలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో 12 కిలోల డ్రై గాంజా మరియు 181 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వాటి విలువ బహిరంగ మార్కెట్లో రూ 23,21,550/- ఉంటుందని తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఎట్టి పరిస్థితుల్లోనూ గాంజాయ్ జిల్లాలో కనబడకుండా చేస్తాం అన్నారు. ఇప్పటివరకు జిల్లా నందు గంజాయి సాగు చేస్తూ నమోదైన నాలుగు కేసులలో నిందితులకు ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో %ఋణదీ-చీూదీ% (ఆదిలాబాద్ నార్కోటిక్ బ్యూరో) మొదలై చురుకుగా విధులు నిర్వర్తిస్తుందని, గంజాయిని పండించే వారిని వర్తకులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషిస్తుందని తెలిపారు. అదేవిధంగా గంజాయి పై మాదక ద్రవ్యాల పై ఎలాంటి సమాచారం అయినా 8712659973 నంబర్కు వాట్సఅప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.




# రాహుల్ గాంధీ ఆలోచనను అనుసరించిన కేంద్ర ప్రభుత్వం

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మే1 :ఈ రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిన్నటి రోజు జనగణనలో భాగంగా కుల గణన కూడా చేస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తీరు అభినందనియం అని,దేశంలో కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం అనేది ప్రజల పక్షాన 5 సంవత్సరాలు నిరంతరం కేంద్రం పై ఒత్తిడి తెచ్చిన నాయకులు రాహుల్ గాంధీకే ఈ ఘనత దక్కుతుంది అని అన్నారు. దేశంలో ఎవరి వాట ఎంతనో వారు తీసుకోవాలని ఆలోచించే వ్యక్తి రాహుల్ గాంధీ ,సంపన్నుల కంటే పేదవారి కోసం ఎక్కువ ఆలోచన ఉన్న వ్యక్తి రాహుల్ గాంధీ ,దేశ స్వాతంత్యంలో ప్రాణాలు అర్పించిన కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా దేశంలో కులగణన జరుగుతేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు.కులగణన చేసే ప్రక్రియలో అన్ని వర్గాల వారి ఆలోచన తీసుకొని దానికి అన్ని రకాలుగా సబ్ కమిటీ ఏర్పాటు చేసి వేలాది మంది నిర్ణయాలు తీసుకొని కులగణనా చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని,అందుకే రాహుల్ గాంధీ దేశంలో కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణను రోల్ మోడల్ గా తీసుకోవాలని చెప్పడం జరిగిందనీ,దేశానికే రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా చేసిన రేవంత్ రెడీ గారికి సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతఃలు తెలుపుతున్నమ్మనారు. కానీ రాహుల్ గాంధీ గారు కులగణన చేయాలని అన్నప్పుడు చాలా మంది బీజేపీ నాయకులూ కులగణన అవసరం లేదన్నారు అని, ఓబీసీ ల హక్కుల గురించి వారికి జరుగుతున్న అన్యాయాల గురించి తెలియని కేవలం పేరుకే ఓబీసీగా ఉంది గోల్డెన్ స్వూన్ లో పుట్టిన స్థానిక పార్లమెంటు సభ్యులు అరవింద్ ఇప్పుడు మొకం ఎక్కడ పెట్టుకుంటాడు అని ప్రశ్నించారు. దేశం మొత్తం కులగణన జరగాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కచ్చితంగా కులగణనా చేసి తీరుతామని చెప్పిన రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన విధంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సహచర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా కులగణన పూర్తి చేయడం జరిగిందని అన్నారు.అందుకే కేంద్ర ప్రభుత్వం కులగణన చేసే ప్రక్రియలో తెలంగాణా రోల్ మోడల్ గా తీసుకోవాలని రాహుల్ గాంధీ చెప్పడం జరిగిందనీ,దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది రాహుల్ గాంధీ మరియు దేశ ప్రజల విజయమని మానాల మోహన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు ఆయన ఆలోచన సరళితో దేశంలో కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు.అందులో భాగంగా రాహుల్ గాంధీ గారి ఆలోచన మేరకు ఎవరు ఏమనుకున్నా తెలంగాణలో కులగణన చేసి తీరుతామని రేవంత్ రెడ్డి గారు ఆయన సహచర మంత్రులు కులగణన పూర్తి చేశారు. దాని ఆధారంగా దేశంలో కులగణన చేయాలని,రాహుల్ గాంధీ ఆలోచన గుర్తించి కులగణనా అవసరమని భావించి దేశం మొత్తం కులగనానా చేయాలని కేంద్రం ప్రకటించడం నిజంగా రాహుల్ గాంధీ విజయమని అన్నారు. రాహుల్ గాంధీ మాటలను కేవలం ఎన్నికల కొరకు అని ఎగతాలో చేశారు కానీ ఆయన మాటల ప్రకారమే దేశం మొత్తం కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించింది అని,కామారెడ్డి డిక్లరేషన్ ఆధారంగా కులగణన చేస్తామని అన్నప్పుడు అందరూ నవ్వినారు కానీ ఇప్పుడు రాష్ట్రంలో విజయవంతనగ్ కులగణన అమలు అయిన తీరు అందరూ అభినందిస్తున్నారు అని అన్నారు.దేశం మొత్తం కులగణన అమలు చేయడం అనేది కాంగ్రెస్ విజయం అని, తెలంగాణ ను దేశ మొత్తం రోల్ మోడల్ చూసే విధంగా చేసిన రేవంత్ రెడీ కి, ఆయన సహచర మంత్రి వర్గానికి కృతజ్ఞతఃలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి,సాయి కిరణ్,శివ మరియు తదితరులు పాల్గొన్నారు .




# హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

**- మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక )నల్లచెరువు పక్కన ఉన్న ప్రైవేట్ భూములను ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా స్వాధీనం చేసుకుంటుందని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పనులు చేపడుతున్నారని స్థానికుల విజ్ఞప్తి మేరకు గురువారం బాధితుల దగ్గరికి వెళ్లి పరిశీలన చేసిన ఎంపీ ఈటల రాజేందర్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత హైడ్రా చట్టం తెచ్చి పేద ప్రజలను భయబ్రాంతులకు గురి చేశారు. ప్రజల ఆగ్రహంతో హైడ్రా తోక ముడిచింది.పేద ప్రజల ఆక్రందనలకు, ఆవేదనకు దుఃఖానికి భయపడ్డ రేవంత్ రెడ్డి దొడ్డి దారిన మరో పిచ్చి పని చేస్తున్నాడు. ఒకనాడు హైడ్రా పేరుతో నిర్ధాక్షణ్యంగా షట్టర్లు కూల్చివేస్తే మనోవేదనకు గురై బుచ్చమ్మ చనిపోయింది. నల్లచెరువు విస్తీర్ణం 20 ఎకరాలుంటుంది. అందులో ప్రభుత్వ పరంగా ఉన్న భూమి ఏడెకరాల 36 కుంటలు మాత్రమే. మిగిలినదంతా రైతుల పట్టా భూములు. హైదరాబాదులో అర్బనైజేషన్ జరిగిన తర్వాత చెరువుల పారుదల లేదు.. వ్యవసాయ పొలాలకు నీరు బంద్ అయిన తర్వాత ఎఫ్ టి ఎల్ అన్ని పోయి... ఈ పట్టా భూములలో మట్టి నింపుకొని షెడ్డులు వేసుకొని వాడుతున్నారు. నల్ల చెరువులో ఉన్న ప్రైవేట్ రైతుల భూములు నోటీసులు ఇవ్వకుండా బుల్డోజర్లు పెట్టి వాటిని బావులు లెక్క తవ్వే ప్రయత్నం చేస్తున్నారు. పట్టా భూములు ఉన్న రైతులు హైడ్రా అధికారులను, రెవెన్యూ అధికారులను వేడుకున్నారు ఎక్కడ నుంచి సమాధానం రాకపోతే చివరికి న్యాయం జరగాల్సింది కోర్టులలో కాబట్టి హైకోర్టు మెట్లు ఎక్కారు. మీరు ప్రైవేటు పట్టా భూములలో ఏలాంటి చర్యలు చేపట్టవద్దు. వాళ్లని ఇబ్బంది పెట్టొద్దని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందిహైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కోర్టు, చట్టమంటే గౌరవం లేదు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ కూడా నిన్న ఇక్కడ అధికారులు మిషన్లు పెట్టి ప్రైవేట్ పట్టా భూములలో మట్టిని తీస్తా ఉంటే ఎంత మొత్తుకున్నా ఆపలేదు. మీరు ఒకవేళ నల్లచెరువుని బ్యూటిఫికేషన్ చేయాలి అనుకుంటే మాకు అభ్యంతరం లేదు కానీ పట్టా భూములకు ఎంత విలువైతే ఉంటుందో అంత భూమి మాకు ఇవ్వండి, లేదా కంపెన్సేషన్ ఇచ్చి తీసుకోండి. మేము మూసి ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు, చెరువుల బ్యూటిఫికేషన్ కు వ్యతిరేకం కాదు కానీ ప్రైవేట్ వ్యక్తుల ఇల్లు గుంజుకుంటా అంటే ప్రైవేట్ పట్టా భూముల గుంజుకుంటా అంటే నీ అబ్బ జాగిరి కాదు అని హెచ్చరిస్తున్నాను.



# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి...

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవి స్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దం లో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్ది మంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు. ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభు త్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నా యి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగు దలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతు న్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవ డంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు.

## సింగపూర్ టి సి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో

# మే డే కార్మికుల దినోత్సవం

తెలంగాణ పత్రిక మే 01: తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (టిసిఎస్ఎస్) ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం (మేడే) సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ గారు సింగపూర్ లో పనిచేస్తున్న తెలంగాణ మరియు ఇతర కార్మికులకు అందరికి ప్రత్యేకశుభాకాంక్షలు తెలియజేశారు. ఈమే డేసందర్భంగా సింగపూర్‌లో మల్టీనేషనల్‌కంపెనీ (టాకార్పొరేషన్)లో పని చేస్తున్న అందరికీదాదాపు 200 మందికార్మికులకు పండ్లు మరియు శీతలపానీయాలు అందజేసి ఆకంపెనీకి అలాగే అందులో పచేస్తున్న ప్రతి కార్మికుడికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమానికి సహకరించిన చెట్టిపల్లి మహేష్ గారికి తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.







ఈ సందర్భంగా ప్రతిఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల మరియు కోశాధికారి నంగునూరి వెంకట రమణ , సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాసరావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు మరియు కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవులపెరుకు శివరామ్ ప్రసాద్,రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి,రావుల సుగుణాకర్ రెడ్డి మరియు చల్ల కృష్ణ మొదలగు వారు అందరికి శుభాకాంక్షలు తెలియజేసారు.

# భయపెట్టే పచ్చదనం

పచ్చదనం కంటికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. భూగోళాన్ని రక్షిస్తుంది. అందుకే పెద్దఎత్తున చెట్లను పెంచాలని పర్యావరణవేత్తలు చెవిన ఇల్లు కట్టుకుని చెబుతుంటారు. కానీ, అంటార్కిటికా దీనికి భిన్నం. అక్కడ పెరుగుతున్న పచ్చదనం శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. భూగోళం భవిత ఏమిటన్న భయాన్ని కలిగిస్తోంది. ఏ వాతావరణ మార్పులను అడ్డుకోవడానికి చెట్లను పెంచాలని చెబుతారో, ఆ మార్పుల కారణంగానే అంటార్కిటికాలో పచ్చదనం పెరుగుతుండటమే దీనికి కారణం. దుప్పటి పరిచినట్టు కిలోమీటర్ల తరబడి తెల్లటి మంచు తప్ప మరేమీ కనపడని హిమఖండం అంటార్కిటికా వాతావరణ మార్పుల కారణంగా క్రమేణా వేడెక్కుతుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఉష్ణతాపానికి తరతరాలుగా ఇక్కడ పేరుకు పోయిన మంచు వేగంగా కరుగుతోంది. ఎంతగా అంటే, ఎప్పుడూ మైనస్ డిగ్రీలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు వేసవిలో పది డిగ్రీల సెల్సియస్ గా నమోదవుతున్నాయి. వేడి గాలులు కూడా వీస్తున్నాయి. భూగోళం మీద ఉష్ణోగ్రత పెరుగుదల రేటు అత్యధికంగా అంటార్కిటికాలోనే నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. ఫలితంగా గత ఐదు సంవత్సరాల కాలంలోనే నాలుగు లక్షల మీటర్ల మేర పచ్చదనం విస్తరించింది. హిమానీనదాలు కరుగుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే సముద్రమట్టాలు పెరిగి భూగోళం ఉనికే ప్రశ్నార్ధకంగా మారుతుంది. ఇదొక్కటే కాదు, ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారి సహారాను ఇటీవల వరదలు ముంచెత్తడం కూడా ఇటువంటి ఆందోళన కలిగించే పరిణామమే! సెప్టెంబర్ నెలలో చోటుచేసుకున్న సహారా వర్షాలు, వరదలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనం ప్రకారం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులతో పాటు కలవరపరిచే వరదలు కూడా సహారా భవిష్యత్తులో భాగం కానున్నాయి. ఇసుక ప్రవాహాలకూ దారి తీసే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం హెచ్చరించింది. అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం రూపొందించిన 2024 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్టు ముంచుకొస్తున్న సంక్షోభం గురించి చేసిన హెచ్చరికను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఉద్గారాల నియంత్రణలో వివిధ దేశాల ప్రభుత్వాలు తమ లక్ష్యాలను చేరుకున్నప్పటికీ ప్రపంచ ఉష్ణోగ్రతల స్థాయి 2.7 సెల్సియస్



డిగ్రీలకు పెరిగే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరించింది. సౌర, పవన ఇంధనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధన వినియోగం తగ్గకపోగా ఏటికేడాది మరింతగా పెరుగుతోందని ఈ నివేదికలో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.మన దేశంమీద కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గత వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చవి చూడగా, వర్షాకాలంలో భారీ వరదలు సృష్టించిన నష్టాలతో దేశం అతలాకుతలమైంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాంలతో పాటు మన రాష్ట్రానికి కూడా నైరుతి రుతుపవనాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదల కారణంగా తరచూ ముంపునకు గురయ్యే ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విజయవాడ కూడా చేరింది. అధికారిక లెక్కల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రుతపవనాల సంబంధిత విపత్తుల వల్ల 1,400 మంది అధికంగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 200 మంది మరణించారు. ఆస్తి నష్టం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నివారణ చర్యల కంటే, విపత్తు అనంతర ఉపశమన చర్యలపైనే ప్రభుత్వాలు అధికంగా దృష్టి సారించడం ఈ పరిస్థితికి కారణం. వాతావరణ మార్పుల ప్రభావం అనివార్యంగా మారిన పరిస్థితుల్లో ప్రోయాక్టివ్ విధానాల అమలుకు ప్రభుత్వాలు సిద్ధం కావాల్సి ఉంది.

# ఆకాశమే హద్దుగా పెరుగుతున్న ధర..!

బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. పసిడి ధర ఈరోజు సరికొత్త రికార్డును తాకింది. ముఖ్యంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 80,780 పలికింది. ఇంకా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 73,800 పలికింది. బంగారం ధరలు పెరగడానికి ప్రధానంగా అమెరికాలో పసిడి ధర భారీగా పెరగడం ఒక కారణంగా చెప్పవచ్చు. ఈరోజు అమెరికాలో ఒక ఔన్స్ (31 గ్రాములు) బంగారం ధర 2750 డాలర్లు పలికింది. దీంతో బంగారం ధర విపరీతంగా పెరిగింది. బంగారం ధరలు ప్రస్తుతం ఆల్ టైం రికార్డ్ స్థాయి వద్ద ఉన్నాయి. దీనికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధ వాతావరణానికి తోడు, చైనా - తైవాన్ మధ్య కూడా ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ప్రపంచ వాణిజ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చాలా ఇబ్బందిగానే చెప్పాలి. పసిడి ధరలు భారీగా పెరగడంతో ప్రస్తుతం రాబోయే ధన త్రయోదశి, దీపావళి సందర్భంగా ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చాలా ఇబ్బంది అని చెప్పాలి. బంగారం ధర ఎంత వేగంగా పెరిగిందో మనం చూడవచ్చు ఈ సంవత్సరం ప్రారంభం నుంచి మనం గమనించినట్లయితే బంగారం ధర దాదాపు 12 వేల



రూపాయలు పెరిగింది. బంగారం ధర జూలై నెలలో 67 వేల రూపాయలు మాత్రమే ఉంది. కానీ ప్రస్తుతం 80000 దాటిపోయింది. దీన్ని బట్టి బంగారం ధర దాదాపు 13 వేల రూపాయలు ఈ మూడు నెలల్లోనే పెరిగింది. మీరు బంగారం కొనుగోలు చేస్తున్నట్లయితే కచ్చితంగా బరువు విషయంలోనూ నాణ్యత విషయంలోనూ ఎట్టి పరిస్థితులను కాంప్రమైజ్ కావద్దు. ఒక మిల్లీగ్రామ్ తేడా వచ్చినా గాని మీరు పెద్ద మొత్తంలో నష్టపోయే ప్రమాదం ఉంది. ఇక బంగారంపై పెట్టుబడి పెట్టాలనుకుంటే మాత్రం కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్లలో పెట్టుబడి పెడితే మంచిది.

# ఉద్యోగులు-మానసిక ఆరోగ్య ప్రాధాన్యత

'ఆరోగ్యం అంటే పూర్తిగా శారీరక, మానసిక దృఢత్వం. సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం. అంతే కానీ కేవలం వ్యాధి, బలహీనత లేకపోవటం కాదు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్, ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, వైద్యుడు జార్జ్ బ్రోక్ చిషోల్మ్ చెప్పారు. నేటి సమాజ పరిస్థితులకు అద్దం పట్టే వాక్యమిది. చాలా మందికి శారీరక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు, చికిత్సా ఎంపికలు తెలిసినప్పటికీ, వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియదు.

ప్రతి వ్యక్తీ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పటిష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతారు. ఇది ఒక అంశమైతే, మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగ రంగంలో ఉన్నారు. ఈ మేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదాలను గుర్తించి, నివారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరినీ హెచ్చరిస్తోంది. గత సంవత్సరం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి "జాతీయ పురోగతి" కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. అమెరికాలో టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ మనిషి తన వృత్తిలో విజయవంతం కావడానికి వారానికి 100 గంటలు పని చేయాలని సూచించారు. కానీ దీర్ఘ కాలం విశ్రాంతి లేకుండా పని చేయటం వాస్తవానికి మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతికూలమైనదని మానసిక శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది.

దానికి తార్కాణం ఈ మధ్య ఎర్నెస్ట్ యంగ్ కంపెనీలో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ పెరైల్ పని ఒత్తిడి వలన మరణించటం దేశమంతా సంచలనం కలిగించింది. అదే విధంగా, మరో సంఘటనలో ఉద్యోగిని బ్యాంకులో పని చేస్తుండగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగింది. ఈ సంఘటనపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ తన ట్విట్టర్‌లో విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్పొరేటు విధానాలతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. పని ఒత్తిడి గురించి ప్రభుత్వాలు, కంపెనీలు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నిజానికి మానవ వనరులు కోల్పోవడమనేది పూడ్చలేని లోటు. దీర్ఘకాల పని గంటలు, ఉద్యోగ సంస్థలలో అభద్రతా వాతావరణం, అణచివేత లాంటి కారణాలు ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

వ్యక్తిగత, జాతీయ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం ప్రధానమైన, ప్రభావవంతమైన చోదక శక్తిగా నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్.ఎం.హెచ్.ఎస్) భావిస్తోంది. ఎన్.ఎం.హెచ్.ఎస్ 2015-16 నివేదిక ప్రకారం, భారతదేశంలో 10.6 శాతం పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇతర రుగ్మతలకు, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం 70 శాతం నుండి 92 శాతం మధ్య ఉందని సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలు (6.9 శాతం), పట్టణేతర మెట్రో ప్రాంతాలు (4.3 శాతం)తో పోలిస్తే పట్టణ మెట్రో ప్రాంతాల్లో (13.5 శాతం) మానసిక రుగ్మతల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. ఒత్తిడితో కూడిన జీవన పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, ఎదిగే అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం మానసిక ఆరోగ్య ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి మానసిక క్షోభను పెంచడానికి దోహదం చేస్తాయి. మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుకి ప్రాథమిక అంశం వంటిది. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణలో చేసిన మెరుగుదలలను వేగవంతం చేయడానికి, వాటి ప్రభావాన్ని పెంచడానికి ప్రస్తుత కార్యక్రమంలో అంతరాలను పరిష్కరించడానికి పూనుకోవాలని సర్వే నొక్కి చెప్పింది. విధానపరమైన కొన్ని ముఖ్యమైన సిఫార్సులు కింది విధంగా ఉన్నాయి.

ప్రతి లక్ష జనాభాకు 0.75 మంది సైకియాట్రిస్టుల నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణానికి అనుగుణంగా లక్ష జనాభాకు మానసిక వైద్యుల సంఖ్యను మూడుకు పెంచే ప్రయత్నాలను రెట్టింపు చేయాలి. ఎక్సలెన్స్ సెంటర్ల సేవలతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణ నిపుణులు, యూజర్లు తమ అవసరాలను అర్థం చేసుకోవడానికి సమగ్ర మార్గదర్శకాలను రూపొందించాలి. పీర్ సపోర్ట్ నెట్‌వర్క్‌లు, స్వయం సహాయక బృందాలు, కమ్యూనిటీ ఆధారిత పునరావాస కార్యక్రమాలను పెంపొందించడం మొదలైనవి మానసిక రుగ్మతల కుంగుబాటును తగ్గించడానికి, తమదనే భావనను పెంపొందించడానికి సహాయపడతాయి. నిర్ణయాలు తీసుకోవడం, సేవా ప్రణాళికలు, సలహా ప్రయత్నాలలో%ా%మానసిక ఆరోగ్య సమస్యలతో వ్యక్తిగత అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఆరోగ్య సేవల వ్యక్తి-కేంద్రీకృత, రికవరీ ఓరియెంటేషన్‌ను మెరుగు పరచవచ్చు. మానసిక ఆరోగ్యం, పని దగ్గర సంబంధం కలిగి ఉండటం వలన సహాయక పని వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ప్రయోజనం, స్థిరత్వాన్ని అందిస్తుంది.



మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవి%ా% పని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి. సిబ్బంది టర్నోవర్‌పై ప్రభావం వేస్తాయి.

కార్యాలయంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటం, అవగాహన కార్యక్రమాలు రూపొందించటం, సహేతుకమైన వసతిని, సాధారణ సహాయక సమావేశాలను నిర్వహించటం, తరచుగా విరామాలను షెడ్యూల్ చేయడం, లాంటి చర్యలు యాజమాన్యం తీసుకోవాలి.

కార్యాలయంలోని ఒత్తిడిని గుర్తించి వాటిని పరిష్కరించేందుకు యజమానులు నిర్వాహకులకు శిక్షణ అందించాలి. శిక్షణ పొందిన నిర్వాహకులు తమ బృందాలకు సమర్థవంతంగా మద్దతు ఇవ్వగలరు. మానసిక ఆరోగ్య ప్రమాదాలను నిరోధించే విధానాలను రూపొందించడానికి, శ్రేయస్సును ప్రోత్సహించడానికి,

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే సహాయక కార్యాలయాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, యజమానులు, ప్రతినిధి సంస్థలు కలిసి పని చేయాలి.ప్రతి ఉద్యోగి తామ స్వంత శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకోవచ్చు. ఒత్తిడిని నిర్వహించడానికి, మానసిక ఆరోగ్యంలో మార్పులను గుర్తుంచుకోవడానికి పద్ధతులను నేర్చుకోవాలి. విశ్వసనీయ స్నేహితుడు, అవసరమైతే కుటుంబ సభ్యుడు, సహోద్యోగి, సూపర్‌వైజర్, ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు కోసం సంప్రదించాలి.పని ప్రదేశం ఎప్పుడు నిశ్శబ్దాన్ని ఛేదించి, ఉద్యోగులకు మద్దతు ఇచ్చే పవిత్ర క్షేత్రం అవుతుందో, మానసిక ఆరోగ్యం గురించి సంభాషణలు జరుగుతాయో, అప్పుడు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య వారు నినదించిన "పని ప్రదేశంలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యత" సందేశానికి సార్థకత చేకూరుతుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## పదవ తరగతి ఫలితాల్లో మల్లన్న పేట పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



గొల్లపల్లి మే 01 (తెలంగాణ పత్రిక) నిన్న ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మల్లన్న పేట పాఠశాల విద్యార్థులు 28 మంది విద్యార్థులకు గాను 28 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణతను సాధించారు. ఇందులో 8 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు. గొల్లపల్లి మండలంలో, ప్రభుత్వ %ఒ% స్థానిక సంస్థల పాఠశాలల విభాగంలో, మల్లన్న పేట విద్యార్థిని 544 మార్కులు సాధించిన లక్కాకుల వైష్ణవి రెండవ అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వైష్ణవి ని గొల్లపల్లి మండలవిద్యాధికారి, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు జమునా దేవి ప్రశంసించి, సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జమున దేవి మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలే అద్భుతంగా పనిచేస్తున్నాయని, ప్రభుత్వ ఉపాధ్యాయులు అత్యుత్తమ బోధన చేస్తున్నారు అని తెలియజేశారు. కావున ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చేరే విధంగా తల్లిదండ్రులను విద్యార్థులను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, పల్లె హరికృష్ణ, నందయ్య పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులను అభినందించిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... పదవ తరగతిలో సంగారెడ్డి జిల్లాలో రెండవ స్థానం రావడం ఇది విద్యాధికారులకు అందరికీ ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యాశాఖ అధికారులకు అందరికీ అభినందనలు తెలిపారు. మొదటి స్థానంలో వచ్చినటువంటి చేర్యాల గ్రామం విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఇలాంటి అప్పుడు పాఠశాలల్లో రెండో స్థానం సంగారెడ్డి రావడం విద్యాశాఖ అధికారులకు ఇతర సిబ్బందికి మొదటి స్థానానికి వెళ్లాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి , లింభాజీ, జిల్లా సైన్సు అథారిటీ అధికారి సిద్ధారెడ్డి, జిల్లా కార్యదర్శి ఉన్నత విద్యాధికారులు హాజరయ్యారు.

## సిద్దిపేట మున్సిపాలిటీపై.. కలెక్టరేట్లో ఫిర్యాదు




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట మున్సిపాలిటీ కార్యాలయం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయముగా మారిందని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆరోపించారు. ఈ మేరకు గురువారం 37 వ వార్డ్ కౌన్సిలర్ సాకి బాలలక్ష్మి ఆనంద్, 7వ వార్డ్ కౌన్సిలర్ ముత్యాల శ్రీదేవి బుచ్చిరెడ్డి, 20 వ వార్డ్ కౌన్సిలర్ మొహమ్మద్ రియాజ్, 14 వార్డ్ కౌన్సిలర్ ఆలకుంట కవిత, కాంగ్రెస్ నాయకులు గుండు రవితేజతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎలక్ట్రానిక్ , ప్రెస్ మీడియా అనుమతి ఇవ్వాలని.., సమావేశంలో బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తన మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మున్సిపల్ కమీషనర్ బీఆర్ఎస్ ఏజెంటులా ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. మున్సిపల్ ఆఫీస్ బీఆర్ఎస్ కార్యాలయంగా కమీషనర్ మార్చేశారని ఆరోపించారు. మున్సిపల్ చైర్పర్సన్ , బీఆర్ఎస్ కౌన్సిలర్లపై మరియు కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని, గత 2014 నుండి ఇప్పటివరకు మున్సిపాలిటీలో జరిగిన ఆర్థిక లావాదేవీలపైన విచారణ జరిపించాలని వారు కోరారు.

## ఘనంగా 139 వ మే డే దినోత్సవం

చేర్యాల ,మే 1(తెలంగాణ పత్రిక)ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా చేర్యాల పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బి ఆర్ టి యు) జెండాను రాష్ట్ర నాయకులు ముస్త్యాల గణేష్ ఆవిష్కరించారు, అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ కార్మిక సంక్షేమం కోసం పట్టించుకున్న దాఖలాలు లేవని కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదని గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కార్మికులకు అండదండగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలు కార్మికులకు అందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ముత్యాల బాల నరసయ్య, అంకుగారి స్వరూప శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముత్యాల నాగేశ్వరరావు, పురుమ వెంకట్ రెడ్డి, శివ గారి అంజయ్య ,చంటి, తిరుపతి, మధు కార్మిక నాయకులు కంతుల రాజు, భూమిగారి దామోదర్, శ్రీశైలం, భాస్కర్, రాజు, మల్లేశం తదితర సంఘాల కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రోడ్డు ప్రమాదం..15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు ఒకరు మృతి

## ఒక ఆవు మూడు దూడలు మృతి చెందాయి





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 01 :- ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలలో ఇస్లాంనగర్ కు కోకస్ మన్నూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును ఓ ఆటోను ఢీ కొట్టిన ఆయిల్ టాంకర్ లారీ వివరాల ప్రకారం :- మండల పరిధిలోని కోకస్ మన్నూర్ కు ఇస్లాంనగర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నిర్మల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులను తీసుకొని అదిలాబాద్ ప్రయాణించే క్రమంలో కోకస్మన్నూర్ ఇస్లాం నగర్ సమీపంలో ఆవుల్ని దాటే క్రమంలో హఠాత్తుగా స్లో చేసే క్రమంలో వెనుక నుండి ఆటోను ఢీకొట్టింది. అదే క్రమంలో ఆయిల్ టాంకర్ లారీ ఆటోను బస్సును ఢీకొనింది.ఈ ప్రమాదంలో బస్సు, ఆటోలో ప్రయాణిస్తున్న15 మంది ప్రయాణికులకు తీవ్ర అందులో ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. మృతి చెందారు . రహదారిపై వెళు న్న పశువులను తప్పించబోయి ఆటోను లారీ ఢీకొట్టింది. అనంతరం లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టిసి బస్సులో ప్రయాణికులు ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, నాలుగు పశువులు కూడా మృతి చెందాయి. ఇక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# ఘనంగా సిఐటియు ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలు

### - కార్మికుల హక్కుల కోసం పోరాటాలే స్ఫూర్తిగా తీసుకోవాలి- సిఐటియు జిల్లా కార్మిక నాయకులు చెల్పూరి రాము.



హుజురాబాద్ మే 01 (తెలంగాణ పత్రిక) ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను సిఐటియు కార్మిక విభాగం ఇల్లందకుంట మండల కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు అనుబంధ సంఘాలైన హమాలి కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల, ఆధ్వర్యంలో మల్యాల, శ్రీరాములపల్లి, వంతడుపుల, ఇల్లందకుంట గ్రామాల్లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు చెల్పూరి రాము మాట్లాడుతూ. ప్రపంచ కార్మికులను ఏకం చేసే దిశగా 19వ శతాబ్దంలో 1886 సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం ఉండాలని జరిగిన సమ్మెలో అనేకమంది కార్మికులు పాల్గొనడం జరిగింది ఈ సమ్మెలో పాల్గొన్న కార్మికులపై అమెరికా ప్రభుత్వం కాల్పులు జరిపి అనేకమంది కార్మికులను తూటాలతో చంపడం జరిగింది వారి స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై మే 1న మేడే ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు. భారతదేశంలో కూడా లక్షలాది మంది కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ బడా కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మికుల పొట్ట కొట్టడం జరుగుతుంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు. దేశంలో కార్మికుల కోసం భారత రాజ్యాంగం 44 కార్మిక చట్టాలను కేటాయిస్తే ఈమధ్య కాలంలో 2014 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు గా చేయడం జరిగింది. దీంతో పాటు దేశంలో కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలైన ఆదాని,అంబానీలకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ప్రపంచ కార్మికుల స్ఫూర్తితో కార్మికుల కార్మికుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా మే 20 తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసి హక్కుల కోసం పోరాటం చేయాలి అని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో. రైతు సంఘం మండల సహాయ కారదర్శి తిప్పరపోయిన శ్రీకాంత్, సంతోష్, వ్యవసాయ కార్మిక సంఘం, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 139వ మేడే వేడుకలు

### సిఐటియూ జెండాను ఆవిష్కరించిన మండల సిఐటియు అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య



గొల్లపల్లి మే 01 (ప్రజా మంటలు):గొల్లపల్లి మండల కేంద్రంలోని ట్రాలీఆటోలు పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఎర్ర జెండాలతో ర్యాలీగా వచ్చి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సి.ఐ.టి.యూ. యూనియన్ అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మేడే వేడుకలను చేసుకోవడం జరుగుతుందని అన్నారు .ప్రపంచ కార్మికులను ఏకం చేసి హక్కులను సాధించుటకు, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేయడం జరిగిందని తెలిపారు. అమెరికాలోని చికాగో పట్టణంలో కార్మికులు 18 గంటలు పని దినాన్ని వ్యతిరేకిస్తూ, 8 గంటల పని దినాలు కావాలని జరిపిన ప్రదర్శన పై అమెరికా పోలీసులు జరిపిన కాల్పుల్లో 8 మంది కార్మికులు బలయ్యారని గుర్తు చేశారు. అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలు అర్పించిన నాయకులను స్మరించుకున్నారు.వారి పోరాట బాటలో మరింత పోరాటాలకు సిద్ధంగా ఉండాలని మండల గ్రామ పంచాయతీ కార్మికులకు అన్నారు ఈ కార్యక్రమంలో మండల సిఐటియు అధ్యక్షులు జంగిలి ఎల్లయ్య ఉపాధ్యక్షులు తడగొండ సురేష్ , చెవుల మద్ది రాజయ్య, సామల వీరాస్వామి, శాతల మహేష్ , సిపెల్లి సాయి ఆశ వర్కర్లు ఆటో కార్మికులు హమాలి కార్మి కులు వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## భీమారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల కు సన్మానం



భీమారం (తెలంగాణ పత్రిక) మే 1 నిన్న వెలువడిన 10 వ తరగతి పరీక్ష ఫలితాల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,భీమారం 100% ఉత్తీర్ణత తో పాటు స్కూల్ టాపర్ మొదటి స్థానంలో చింతకింది శ్రీజ 540 ,రెండవ స్థానంలో పుప్పాల రచన 531, మందుల మను శ్రీ 530, చెక్కపల్లి సుచిత్ర 519,గంప రూచిత 511, ద్యావనపల్లి పవిత్ర 509 , ఆరుగురు కి 500 పైగా మార్కులు సాధించారు...అలాగే 100% ఉత్తీర్ణత సాధించడం ఇది రెండవ సారి... ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాల్లో విద్యార్థుల విజయం గర్వించదగిన విషయమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషికి ఇది నిదర్శనమని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యా విధానం వల్లే ఈ ప్రతిభ వెలుగులోకి వచ్చింది అని వివరించారు. కష్టపడితే ఎలాంటి లక్ష్యానికైనా చేరుకోవచ్చని, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలవాలంటే పట్టుదలతో చదవాలంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, నిరంతరం ప్రోత్సహించాలని ప్రధాన ఉపాధ్యాయులు సూచించారు. జవ్వాజి అశోక్,స్కూల్ చైర్మెన్ లావణ్య,గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ- రఘు మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ ఎంపీటీసీ అర్జున్,రాకేష్,ప్రకాష్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## కార్మికులను శాలువాతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



వనపర్తి జిల్లా పెబ్బేరు 01 మే( తెలంగాణ పత్రిక)మేడే సందర్భంగా పెబ్బేరు పట్టణ, మండలంలోని కార్మికులను శాలువా తో సన్మానించిమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేసాగర్, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, యుగంధర్ రెడ్డి, జిల్లా అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ రణధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది.

## చికాగో లో చిందిన ఎర్రని రక్తం లో ముంచి ఎత్తిన జెండా ఎర్ర జెండా



పెద్దపల్లి ప్రతినిధి మే 1 ( తెలంగాణ పత్రిక ) 139వ మే డే కార్యక్రమాలు పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు కంపెనీ కారా?నాలు ఐకెపి మార్కెట్ మున్సిపల్ హాస్పిటల్ గోదాం రైస్ మిల్స్. వివిధ సెంటర్లో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేసి మేడే స్ఫూర్తిగా చికాగో అమరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ 1886 చికాగోలు పని గంటలు తగ్గింపుకై జరిగిన వీరోచిత పోరాటంలో అసులు బాసిన అమరవీరుల రక్తంలో తడిసిన ఎర్రజెండా మే డే స్ఫూర్తిగా నిలిచిందన్నారు.కొట్లడిసాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలు నేటి పాలకవర్గాలు కాల రాచి వేస్తున్నాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మిక వర్గం పై ఉందని. మే 20న చేపట్టే సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వైవి రావు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ జూపాక రామచందర్ బిఎస్ఎన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డపాక లక్ష్మణ్. క డారి తిరుపతి కడారి నరేష్ పోశం, రాజమల్లు వెంకటేష్ బొజ్జ రవి శంకర్ గోస్కుల సదయ్య, తాండ్ర మోహన్, జెట్టి సంపత్ కుందేల శ్రీను, రవీందర్ చారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి మండల్ టాపర్ ను సత్కరించిన జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక) మే 01 ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని చదువు నేర్పిన గురువుల బాటలో నడుస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తానని ఎస్ఎస్సి మండల్ మొదటి ర్యాంకు సాధించిన నల్ల శ్రావణి తెలిపారు.ఎస్ఎస్సి పరీక్షల్లో రాజపేట మండల టాపర్ గా నిలిచిన బేగంపేట ఉన్నత పాఠశాల విద్యార్థిని నల్ల శ్రావణి నీ గురువారం రాజపేట మండల జర్నలిస్టుల పురం అధ్యక్షులు ఉప్పల రమేష్ చేనేత శాల తో సత్కరించి మిఠాయి అందజేశారు.ఈ సందర్భంగా నల్ల శ్రావణి మీడియాతో తన సంతోషాన్ని పంచుకొని లక్ష్యాన్ని వివరించారు.తల్లిదండ్రుల ప్రోత్సాహం,గురువుల మార్గదర్శకత్వం, తోటి స్నేహితుల ఆదరణతోనే తాను మొదటి ర్యాంకు సాధించినట్లు చెప్పారు. తన జీవిత లక్ష్యం టీచర్ కావడమేనని ఆమె అన్నారు.ఉత్తమ ర్యాంకుల సాధనకు పేదరికం అడ్డు కాదని మరోసారి శ్రావణి ద్వారా నిరూపణ జరిగిందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## స్నేహితుని కుటుంబానికి అండ... మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు

నంగునూరు, మే1(తెలంగాణ పత్రిక):టీవల సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో మరణించిన గంధ మల్ల యాదగిరి కుటుంబాన్ని యాదగిరితో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నర్మెట జడ్పీహెచ్ఎస్ లో 1998-99 విద్యా సంవత్సరంలో యాదగిరి తో కలిసి పదవ తరగతి చదివిన చిన్ననాటి విద్యార్థి మిత్రులు గంధ మల్ల యాదగిరి ని వాసంలో ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపం తెలియజేశారు. మిత్రులు మాట్లాడుతూ గంధమల్ల యాదగిరి అకాల మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. యాదగిరి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు. రూ.25 వేల ఆర్థిక సాయం చేశారు. యాదగిరి కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ





వేములవాడ, మే, 1, తెలంగాణ పత్రిక.వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బండారి శ్రీహరి గౌడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సీనియర్ నాయకులు బాబు, రవిచందర్ రావు, వెంకట్ రమణ, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, సందీప్ రెడ్డి, నరసింహా రెడ్డి, ఎర్రం ముత్తయ్య, విష్ణుకిరణ్, శేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## చీకుర్తి ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత



తెలంగాణ పత్రిక మే01 న్యాల్ కల్. మండల పరిధిలోని చీకుర్తి ఉన్నత పాఠశాలలో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయురాలు రేష్మయాస్మిన్ తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి నుంచి 14 మంది పరీక్షలకు హాజరు అయ్యారని 14 మంది ఉత్తీర్ణత సాధించారని ఆమె అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్ల అందరు విద్యార్థులు పాస్ కావడం జరిగిందని ఆమె అన్నారు. విద్యార్థులలో పాఠశాల టాపర్ పి నందిని 532 మార్కులు సాధించడం జరిగింది.సెకండ్ టాపర్ గా కాశీనాథ్ 519 మార్కులు సాధించాడు. థర్డ్ టాపర్ గా ఈ నందిని, షాలోని 514 మార్కులు సాధించడం జరిగింది. 14 మందిలో 12 మంది డిస్టింక్షన్ లో పాస్ కావడం జరిగిందని ఆమె అన్నారు. మిగతా ఇద్దరూ ఫస్ట్ క్లాస్ సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. ఇమ్మానియేల్ 509, యాదవ్ 502, మీరాజాస్మిన్ 489,శిల్ప488, మమత 441,అంబాజీ 459 ,విట్టల్ 405,రోహిత్ 457 ,నికిత 459,సామెల్ 469 మార్క్స్ సాధించడం జరిగిందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి, హంస, రాజేశ్వరి, స్వామి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

## లాప్ టాప్ ఆవిష్కరణ




కల్లూరు, మే 01, (తెలంగాణ పత్రిక):స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు ఆఫీస్ నందు గురువారం కల్లూరు ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్యకాంత్ చేతుల మీదుగా లాప్ టాప్ ఆవిష్కరణ చేశారు. ఈ లాప్ టాప్ ను ఆఫీస్ అవసరాల నిమిత్తం యుఎస్ఏ దాతలు బహుకరించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ నవ్యకాంత్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు జిల్లా వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పగా ఉన్నాయి, ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో జరగాలని, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, ప్రతినిధి వరకా రామారావు లకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబ్బన నాగరాజు మాట్లాడుతూ ఈ స్ఫూర్తి ఫౌండేషన్ మన కల్లూరు ప్రాంతంలో ఉండటం, పేద విద్యార్థుల పాలిట వరంగా భావిస్తున్నాను, ఈ సేవలు ముమ్ముందు మరెన్నో కొనసాగాలని కోరుకుంటున్నాను అన్నారు. వరకా రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలన్ని జరగటానికి కారకులై ముందుండి నడిపించిన శ్రీవ్యాల్ కి , ధాతలకు స్ఫూర్తి ఫౌండేషన్ కల్లూరు నుండి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, బివి పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం

వెల్గటూర్ మే 01(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా యువజన క్రీడా శాఖ నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా నేడు వెల్గటూర్ మండల కేంద్రంలో వాలీబాల్ క్రీడలో అండర్ 14 విభాగంలో ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభమైంది. వెల్గటూర్ మాజీ సర్పంచ్ మేరుగు మురళి,స్థానిక నాయకులు గుండాటీ సందీప్ రెడ్డి, బందెల ఉదయ్, మెరుగు నరేష్ గంధ్ర శ్రీకాంత్ రావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్ కాంపెల్లి సతీష్ మాట్లాడుతూ ఈ శిబిరాన్ని 14 లోపు ఉన్న ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆటలతో శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసంతో ఇతర వ్యసనాలకు దారి తీయకుండా క్రమశిక్షణలో మెరుగులు దిద్దుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలిబాల్ క్రీడాకారులు మూగల సంతోష్, ఆకుల సుమన్, మేకల వికాస్, నక్క సురేష్,సాయి పటేల్, క్రీడాకారులు, ఆశా వర్కర్లు విజయ, శారద తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మే డే...

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ - కార్మికుల ఐక్య పోరాటాలతో సమస్యలు పరిష్కారం... - కార్మికుల చట్టాలు సక్రమంగా అమలు చేయాలి - టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్**

కామారెడ్డి , మే 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ మెయిన్ రోడ్డులో గల టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ మధ్యకాలంలో వార్తలు బలంగా రాస్తున్న సందర్భంగా, అక్రమాలను నిజాయితీగా బయటకు వెలుగులోకి తీసుకువస్తున్న సందర్భంలో జర్నలిస్టులపై దాడులు చేయడం మామూలు విషయంగా మారిపోయిందని, అక్రమంగా కేసులు పెడుతున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో దుండగులు జర్నలిస్టులపై రెచ్చిపోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులకు నేటి రోజుల్లో విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కార్మికుల శ్రమ దోపిడీ ఎప్పుడూ జరుగుతూనే ఉందని వారికి సుప్రీంకోర్టు అమలుపరిచిన సరైన చట్టాలు అమలుపరచడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మికుల త్యాగ ఫలితంగానైనా వారికి సరైన న్యాయం జరగాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్



శీర్లవ%శీ%చ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ మేడే అంటేనే కార్మికుల పండగ అని కార్మికులు తమ హక్కులు సాధించుకున్న రోజు మేడే అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులు ఎన్నో రోజులు పోరాడే సాధించుకున్న తమ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. తమ ఆకులను సాధించుకునేందుకు కార్మికులందరూ ఐక్యంగా ఉండి పోరాడాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.కరుణాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాకూరి మోహన్, ఎలక్ట్రానిక్ మీడియా కో కన్వీనర్ దశరథ్, జిల్లా ఉపాధ్యక్షుడు జమాల్పూర్ లక్ష్మణ్, కోశాధికారి రాములు, జాయింట్ సెక్రెటరీ సంజీవ్, సభ్యులు బంగారి తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**- లేబర్ కోడుల రద్దుకై కేంద్ర ప్రభుత్వంతో పోరాడుదాం - సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

కామారెడ్డి , మే 1,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి కొత్త 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం కార్మిక ద్రోహం అని అన్నారు. వీటికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతావారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చివరికి కార్మికులు జీవించడానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారుతారని అన్నారు. వేతనాల గురించి బేరసరాలు లేకుండా చేయడం అధిక పనిగంటలు, నియమిత కాలపరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత



కార్మికుల తొలగింపునకు సులభ తర అవకాశాలను కోర్సులో పొందుపరచాలని అన్నారు. ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అసంకటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లు కార్మికులరైజేషన్ చేసి ప్రభుత్వమే కార్మికుల రిక్రూట్మెంట్ చేసుకోవాలని, ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు పెన్షన్ పెంపు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సు అమలు నిలుపుదల కోసం మే డేస్ పూర్తిగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని, హక్కుల కోసం పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్, సిఐటియు నాయకులు రాజ నర్సు, ప్రభాకర్, మహబూబ్, సంతోష్, ప్రవీణ్, ప్రభు, దీవెన, శివ, రాజవ్వ, సువర్ణ, సాయవ్వ, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# మేడే అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు కొనసాగించాలి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ**

సుజాతనగర్ మండలం మే 1 (తెలంగాణ పత్రిక ) సుజాతనగర్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిఐటియు జెండా ఆవిష్కరణ సిఐటియు మండల నాయకులు నర్రా శివరామకృష్ణ జండా ఎగరవేశారు అనంతరం సభలో రైతు సంఘం జిల్లా నాయకులు కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ ఆనాడు అమెరికాలోనే చికాగో నగరంలో హే మార్కెట్లో 18 గంటల పని విధానానికి వ్యతిరేకంగా జరిగినటువంటి పోరాటంలో ఒక కార్మికుడు తన చొక్కాని రక్తంలో ముంచి ఎగరేసిన రోజు 8 గంటల పని దినాలు సాధించుకున్న రోజు మే డే అని కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దు చేసిన నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చి ప్రైవేటుపరం చేయాలని చూస్తుంది అని రానున్న కాలంలో మేడే అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం సుజాతనగర్ మండల కేంద్రం నుండి సుజాతనగర్ గ్రామపంచాయతీ వరకు భారీ మోటార్స్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు మన ప్రియతమ నాయకులు అమరజీవి కామ్రేడ్ కాసాని అయిలయ్య కాసాని లక్ష్మీ విగ్రహాలకు పూలదండలు వేసి ఘనమైన నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు కొండె కృష్ణ గండమాల భాస్కరరావు జ్యోతిరామ్ భూక్య శంకర్ వీర్ల సత్యం ఉడుగుల శ్రీకాంత్ ఉగం కోటేశ్వరావు చిమట వెంకటేష్ నర్లగొర్ల రమేష్ మద్దెల





ప్రసాద్ సిరిగిరి మురళి వీర్ల మల్లేష్ ఎస్ కే బాబా కాసు శ్రీనివాస్ రెడ్డి కాంతారావు కోరుబోయిన నాగేశ్వరరావు చింతలపూడి సాయికుమార్ కోలాహలం శ్రీధర్ రాజు మైనేని వెంకటేశ్వరరావు చిత్తరి రాజా కసనబోయిన యకయ్య గూగుల్ జగన్ పూనేం శంకర్ చేతుల సుందర్ పగడాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మే డే సందర్భంగా టి ఆర్ వి ఎస్ జండా ఆవిష్కరణ

అశ్వరావుపేట మే 1 (తెలంగాణ పత్రిక ) అశ్వారావుపేట మండల కేంద్రంలో బుక్కురి బుచ్చిబాబు అధ్యక్షతన ఆధ్వర్యంలో మేడే సందర్భంగా టి ఆర్ వి ఎస్ మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ మే డే అనేది కార్మికుల పండుగ అని కార్మిక కర్మిక కష్టజీవుల బానిస సంఖ్యలను తెగిన రోజని ఇది అందరూ కార్మికులు జరుపుకోవాలని పండుగ అని అన్నారు అదేవిధంగా ఈరోజు అశ్వారావుపేట మండలం రజకులు మేడే జెండా ఆవిష్కరణకు వచ్చి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు అని ఆనాడు. చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పని చేశారని ఆమె స్ఫూర్తి యావత్ రజకులు అనుసరించాలని రజకులందరు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం వెంటనే 50 సంవత్సరాల ప్రతి రజకుడికి పెన్షన్ విధానాన్ని మంజూరు చేయాలని రజకులు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం 6గ్యారంటీ పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంద్రమ్మ ఇల్లు రాజీవ్ యువశక్తి పథకంలో రజక జనాభా దామాషా ప్రకారం పథకాలు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో గాడి చర్ల శ్రీను ,తలుపుల నాగేశ్వరరావు, గుమ్మడి ఆదినారాయణ , అలాంటి రామ్ సాయి, బండి కృష్ణ , బండి రాము , గాడిచర్ల వెంకటేశ్వర్లు , రాయల కృష్ణ , సత్యనారాయణ, పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు...



సుజాతనగర్ మండల్ మే 1( తెలంగాణ పత్రిక)సుజాతనగరమండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా జెండా ఆవిష్కరించి,వేడుకలు జరిపిన సిపిఐ నాయకులు ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూక్య దస్రు గారు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు గారు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు , తాళ్ల వెంకటేశ్వరరావుభూక్య శ్రీను మాజీ ఎంపిటిసి మూడు గణేష్ బొడ్డు కేశ్వరరావు రవి కోర లక్ష్మణ్ , అజ్మీర జానీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు పాపారావు ధర్మ రావు , కత్తి వెంకన్న భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు%ఎ

## భీమారం మండల కేంద్రంలో ఘనంగా మే డే వేడుకలు.



భీమారం (తెలంగాణ పత్రిక) మే 1కార్మికుల పండగ రోజు మే డే'. ప్రపంచంలోని కార్మికులందరూ తమ హక్కుల సాధన దినోత్సవంగా మే 1 వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా సి పి ఐ పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ1886 ముందు కార్మికులు వెట్టి చకిరితో మగ్గిపోతు రోజుకు పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని నూట ముప్పై తొమ్మిది సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం, అలాగే ఏడుగురు అమరవీరుల బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని ఆయన తెలియజేశారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి చికాగో అమరవీరుల పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కార్యదర్శి మునుగురు హనుమంత్, గ్రమ కార్యదర్శి పల్లి రాములు,గుగ్గిల గంగాధర్,మహేష్, కొండా రాజయ్య, గంగనర్సయ్య, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు..

## కార్యాలయ సిబ్బంది కూతురికి సన్మానం



కామారెడ్డి ,మే 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని అభ్యుదయ పాటశాల నందు 566 మార్కులు తో మొదటి స్థానంలో నిలిచిన మండల పరిషత్ కార్యాలయ ఆఫీస్ సాబార్డినేట్ శరీఫ్ కూతురు ఏం.డి.సుమయ ను గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ శాలువాతో సన్మానించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా కష్టపడి చదివి తల్లిద్రులకు మరియు ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, సీనియర్ సహాయకులు మాణిక్ రావు విధ్యార్తిని సుమయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించిన: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 01నిజామాబాద్ నగరంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని 2 అనాధ శవాలకి గురువారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 1వ ఠాణా పోలిస్ సిబ్బంది అనుమతితో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.నాగారంలోని క్రిస్టియన్ స్మశాన వాటికనందు ఓ అనాధ శవానికి క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతిలో అక్కడి దైవ జనులు ప్రార్థనలు చేసి అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు.మరియు మరోక అనాధ శవానికి సంబంధించి దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో హిందు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1వ ఠాణా సి.ఐ రఘుపతి మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పోలిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవతరగతి ఫలితాల్లో సత్తాచాటిన సింగరేణి హైస్కూల్ సెక్టార్ -2 పాఠశాల విద్యార్థులు:అభినందించిన జిఎం లలిత్ కుమార్



గోదావరిఖని:మే1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)స్థానిక సింగరేణి హైస్కూల్ సెక్టార్- 2 పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పదవతరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి సింగరేణి ఎడ్యుకేషనల్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల అన్నింటిలో ఉత్తమంగా మొదటి, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచారు.ఎనిమిది మంది విద్యార్థులు ఐదు వందలకు పైగా మార్కులు సాధించి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిన కుమారి అస్మిత ను జనరల్ మేనేజర్ శ్రీ డి లలిత్ కుమార్ రామగుండం ఏరియా1 అభినందనలు తెలిపారు.మరియు కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు , పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజలకు మరింత చేరువ

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు

### ప్రజా సేవకే పునరంకితం-నుస్తులాపూర్ లో ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ కవ్వంపల్లి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 1: ప్రజాజీవితంలో కొనసాగుతున్నంత వరకూ ప్రజలకు సేవకు పాటుపడుతూనే ఉంటానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజల చెంతకు వెళ్లి ప్రజల సమస్యలు పరిష్కరించాలనే తలంపుతో చేపట్టిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజా సేవకు పునరంకితమవుతానని పునరుద్ఘాటించారు. ఇది ఆరంభ శూరత్వం ఎంతమాత్రం కాబోదని తేల్చి చెప్పారు. ప్రజా సేవ చేయమని ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని, వారి సేవలోనే తరిస్తానని, ఎమ్మెల్యే అంటే ఎంజాయ్ చేయడం కాదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. సమస్యలు చెప్పుకోవడానికి వ్యయ ప్రయాసలకోర్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఇక ముందు ఉండబోదన్నారు. వారానికి మూడు రోజులపాటు అధికారుల బృందంతో ఆయా గ్రామాల ప్రజల వద్దకు వెళతామని, అధికారుల సమక్షంలోని వారి సమస్య తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారికే కాకుండా అసలే క్యాంపు కార్యాలయానికి రాలేని ప్రజలకు, నిరుపేదలకు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం వారి చింతలు తీరుస్తుందనే ధీమా ఆయన వ్యక్తం చేశారు. గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూల్ గురుకుల పాఠశాల దుస్థితిపై ఓ యువకుడు, చావుబతుకుల్లో ఉన్న తండ్రిని బతికించుకునేందుకు ఎల్వోసీ ఇప్పించమని ఓ తనయుడు పంపించిన మెస్సేజీలే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం రూపకల్పనకు ప్రేరణనిచ్చాయని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమస్యల సత్వర పరిష్కారానికి సాంకేతికతను జోడిస్తామని ఆయన చెప్పారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ద్వారా ప్రజల వద్దకు వెళ్లి అక్కడే సమస్యలు పరిష్కరించడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. వినూత్నమైన ఈ కార్యక్రమం ద్వారా 90శాతం మేరకు సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజల మధ్యనే సమస్యలు పరిష్కరిస్తున్నందున ప్రజలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యల పరిష్కారానికి అవకాశాలు మెండుగా ఉన్న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఇతర ఎమ్మెల్యేలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనూరాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి యాప్ లో ద్వారా నమోదైన ప్రతి సమస్యపై స్పందిస్తూ పక్కాగా వాటి పరిష్కారానికి పాటుపడతామన్నారు. యాప్ ద్వారా నమోదైన సమస్యలను కేటగిరి వారీగా విభజించి పరిష్కరిస్తామన్నారు.ప్రజలకు సేవ చేయడం తమకు కొత్తేమీ కాదని, అప్పుడూ చేశామని, ఇప్పుడూ చేస్తూనే ఉంటామని, ప్రజల మధ్యనే ఉంటూ వారి కోసం సదా పని చేస్తూనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. గతంలో గడప గడపకు కవ్వంపల్లి, పల్లె పల్లెకు కవ్వంపల్లి కార్యక్రమాల ద్వారా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రజలకు చేరువగా, ఇతర పార్టీల వారు తమ కార్యక్రమాలను అనుసరిస్తూ వేరే పేర్లతో ప్రజల ముందుకు వెళ్లారని, ఇప్పుడు కూడా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని కూడా ఆదర్శంగా తీసుకుని అనుకరించే అవకాశం లేకపోలేదని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. అధికారు హాజరు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ప్రారంభ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అధికారుల బృందంలో తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, పంచాయతీరాజ్ డీఈ రవి ప్రసాద్, గృహనిర్మాణశాఖ డీఈ గంగాధర్, పంచాయతీ రాజ్ డీఈఈ మంజులత భార్గవి, ఏఈ సురేందర్ రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక,మండల పంచాయతీ అధికారి సురేందర్, ఏపీవో రాజు, డెప్యూటీ తహసీల్దార్ రాకేశ్,పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ కార్తీక్, ఏవోలు సురేందర్ తదితరులు ఉన్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నందగిరి రవీంద్ర చారి, గోపగోని బసవయ్య గౌడ్, మానకొండూర్, బెజ్జంకి ఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మరి ఓదెల యాదవ్ పులి కృష్ణ, ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పొన్నాల చిరంజీవి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, సిరిగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు మత పెద్దల సహకారం అవసరం

### - అశ్రీత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజు- చిన్నారుల భవిష్యత్తు కోసం సమిష్టి బాధ్యత అవసరం- మత ప్రతినిధులు -సత నారాయణ పండు, ఖలీల్ ఉర్ రెహ్మాన్, సిస్టర్ సుధారాణి- అశ్రీత సంస్థ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం



రంగారెడ్డి, మే 1 (తెలంగాణ పత్రిక):బాల్యవివాహాల నిర్మూలనకు మత పెద్దల సహకారం కీలకమని అశ్రీత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజు అన్నారు. చట్టాలు, ప్రభుత్వ ప్రచారాలున్నా, సమాజంలో అసలైన మార్పు రావాలంటే మత నాయకుల మార్గదర్శనం అవసరమని స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లాలో సంస్థ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మత ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు బాల్యవివాహాలపై తమ అభిప్రాయాలు తెలిపారు. సత నారాయణ పండు (హిందూ మత ప్రతినిధి):"బాల్యవివాహాలు మన సంప్రదాయానికి విరుద్ధం. ఇది మానవతా దృష్టికి కూడా వ్యతిరేకం. బాలలను విద్యావంతులుగా, పరిణతులతో పెంపకం చేయాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. ఖలీల్ ఉర్ రెహ్మాన్ (ముస్లిం మత ప్రతినిధి):"ఇస్లాం మతంలో వివాహానికి మానసిక, శారీరక పరిపక్వత తప్పనిసరి. చిన్న వయసులో వివాహాలు మతానికి అనుకూలం కావు. అలాంటి చర్యలకు మతం పేరు చెబితే అది అపమానం" అని వ్యాఖ్యానించారు.సిస్టర్ సుధారాణి (చర్చ్ ప్రతినిధి) :"ప్రతి మతంలోనూ సమానత్వం, భద్రత, అభివృద్ధి లక్ష్యాలుగా ఉంటాయి. బాలికలకు చిన్న వయస్సులో వివాహం చేయడం అంటే వారి భవిష్యత్తుపై చెడు ప్రభావం కలిగించడం. వారికి విద్య, స్వయం సమర్థతకు ప్రోత్సాహం ఇవ్వాలి" అని వివరించారు.ఈ సమావేశంలో స్థానిక నాయకులు శ్యాం సుందర్, శ్రీవర్, విపర్వతాలు, అశ్రీత సిబ్బంది అనిత, నాగమణి, రాధేశ్యాం, అజ్ తదితరులు, పాల్గొన్నారు.సమాజాన్ని చైతన్యవంతం చేయడం, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని ప్రతిజ్ఞ చేశారు.

## దేశ వ్యాప్త కుల గణన హర్షణీయం

# రాహూల్ గాంధీదే ఈ విజయం...

### - ఎండీ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు



నంగునూరు, మే 01(తెలంగాణ పత్రిక): జన గణనతో పాటు కుల గణన చేయాలని కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని, ఇది ముమ్మాటికీ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విజయమని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ లోకసభ సభ్యుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ రాష్ట్రంలో కులగణన చేయడానికి కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ ఆశయాలను సాధించాలన్న కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా కులగణన చేపట్టి క్యాబినెట్ ఆమోదంతో అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించిన విషయం తెలిసిందే అన్నారు. దేశంలోని ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో బడుగు సదానందం బోజు రాములు, బడే అశోక్, నవీన్, యాదగిరి, పోల్ రెడ్డి నగేశ్, శ్రీధర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో దేశవ్యాప్త

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ - ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి- సింగరేణిలో నూతనంగా కొత్త బొగ్గు బావులను ఏర్పాటు చేయాలి



కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి (తెలంగాణ పత్రిక): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ఆవిష్కరించారు.ఆర్టీసీ డిపోలో దివాకరు,అశోక్,మార్కెట్ హమాలీలో పిడుగు శంకరు,సివిల్ సప్లై హమాలీలో సుధాకర్ మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో ఈ నెల 20న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,అలాగే ఈ నెల 7నుంచి జరిగే ఆర్టీసీ సమ్మెను జయప్రదం చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని పెండింగ్లో ఉన్న రెండు పీఆర్సీలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించి, ప్రైవేట్ హెయిర్ బస్ డ్రైవర్లకు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఈఎస్ఐ పిఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని, సింగరేణిలో నూతన బొగ్గు బావులను ఏర్పాటు చేయాలని,కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేయాలని,ఆదాయం పన్నును రద్దుచేసి,బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించాలని కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలీ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని స్కీం వర్క్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సి హెచ్ సి ఆసుపత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి ఈఎస్ఐ ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని వివో ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేనిపక్షంలో ఏఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి దివాకర్ ఉపాధ్యక్షులు సుధాకర్ శంకర్ ఆర్టీసీ డిపో అధ్యక్షులు అశోక్ నాయకులు మోహన్ బాబు లక్ష్మణ్ మోహన్ తుకారాం సుధాకర్ తో పాటు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊపేక్షించం

### - సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక): శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారిపై నైనా చట్టపరమైన చర్యలు తప్పవని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ హెచ్చరించారు.దొంగతనం ఇతర కేసులలో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారికి, కేడి, డిసి, రౌడీ షీట్ అనుమానితులకు గురువారం సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. సందర్భంగా వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు . సత్ప్రవర్తనతో మెలిగి, సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడని హిస్టరీ షీట్లను కమిషనర్ ఆదేశాల మేరకు వారి యొక్క నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు. సత్ప్రవర్తన కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లకు పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీయిజం గుండాయిజం చేస్తే చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తామన్నారు. నిరంతర నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గొడవలు సృష్టించడం, వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని చెప్పారు.శాంతి భద్రతలు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలా ప్రవర్తించ కూడదని సూచించారు. సివిల్ తగాదాల్లో తల దూర్చవద్దని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరి కదలికలపై నిఘా ఉందని, గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని సూచించారు. ఆన్లైన్ గేములు, బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రయ్య, సిబ్బంది నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు ఎర్ర జెండా పోరాటంతోనే సాధ్యం:చింతచెర్ల శ్రీనివాస్

### పాములపాడ్ లో ఘనంగా మేడే ఉత్సవాలు-పెద్ద సంఖ్యలో పాల్గొన్న కార్మికులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 1:దేశంలో కార్మికుల హక్కులు ఎర్రజెండా పోరాటంతోనే సాధ్యమవుతుందని గ్రామ శాఖ కార్యదర్శి చింతచెర్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం పాములపాడు గ్రామంలో మేడే ఉత్సవాలు ఎర్రజెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.కార్మికులకు మద్దతు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు 8 గంటల పని విధానం ప్రజా పోరాటాలతోనే సాధ్యమైందని చెప్పారు.మేడే రోజున కార్మికులకు విముక్తి కలిగిన రోజు అని వివరించారు. పని గంటలు తగ్గించి, కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను ప్రభుత్వం కాల రాస్తుందని మండి పడ్డారు.స్థానిక ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిరంతరం పోరాడే కమ్యూనిస్టులను బల పరచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి, చింతచెర్ల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి పిండి వెంకట్ రెడ్డి , సబ్బు రవీందర్ రెడ్డి గారు, తంగేళ్ల నాగమణి, అంతటి మంగమ్మ, సహాయ కార్యదర్శులు, పగిడిమర్రి శ్రీనివాస్, రొంపికుంట్ల ఈశ్వర చారి, అలుగుబెల్లి వెంకటరెడ్డి, గండ మల్ల పరశురాములు, రొయ్య బిక్షం, చింతచెర్ల లింగయ్య, మానుపాటి రాములు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి



కామారెడ్డి ,మే 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి) కామారెడ్డి జిల్లాలోని పోలీస్ సిబ్బంది విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలి. డయల్ -100 కాల్స్ కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించాలి ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్ పై ప్రజల్లో అవగాహన పెంచాలి నసుల్లాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక%శీ%గా చేసి స్టేషన్ రికార్డ్స్ ను, రిసెప్షన్, స్టే షన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను స్టేషన్ పరిసరాలను పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ -100 కాల్స్ కు వెంటనే స్పందించాలని మరియు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఎస్పై కి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రాపర్ గా బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విసృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను తగ్గించాలి అన్నారు. సిబ్బంది వారికి కేటాయించిన గ్రామలకు సంబంధించి పూర్తి సమాచారం సేకరించాలి అదేవిధముగా తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై, మూడ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని ఎస్పి సూచించడం జరిగింది.

## కార్మికుల హక్కుల కోసం పోరాటాలు జరపాలి



సదాశివపేట,మే 01, (తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే 1న మే డే ను ఊరూరా వాడ వాడాలా అరుణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా జరుపుకోవాలని శ్రామిక హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని ప్రతిన బూనాలని భారతీయ కేత్ మద్దూర్ యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎం తజాద్దిన్ చెప్పారు.ఆయన మాట్లాడుతూ139 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పని దినాల కోసం కార్మికులు జరిపిన పోరాటంలో రక్త తర్పణం చేసిన అసువులు బాసిన అమరవీరుల త్యాగంతో స్పూర్తితో ప్రపంచవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి కార్మిక హక్కులనుసాధించారు.పోరాడి సాధించుకున్న హక్కులను నేటి నాయకులు కాలరాస్తున్నారు.పెట్టుబడిదారీ ,దోపిడి వర్గాలకు ఊడిగం చేస్తూ చేస్తూ కార్మికుల హక్కులను రద్దు చేయడం మరియు కేంద్ర ప్రభుత్వం కార్మికులకు ప్రయోజనాలకు భంగం కలిగే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు.వ్యవసాయ కార్మికులు,పేద రైతులకు,చేనేత కార్మికులకు,గీత మత్స్య తదితరులకు,కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంపుదల,పని భద్రత,కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలి.దోపిడీ వ్యవస్థను అంతం చేసి ఒక మనిషిని మరొక మనిషి దోపిడి చేయుటకు వీలు లేని సమ సమాజం నిర్మాణం కోసం పోరాడేందుకు మే డే దినోత్సవం సందర్భంగా సకల కార్మికులు ఏకం కావాలని తజాద్దిన్ విజ్ఞప్తి చేశారు.అలాగే ఏఐటీసీయు మండల కార్యదర్శి శంకరప్ప కార్మికుల దినోత్సవం గురించి చక్కగా వివరించారు కార్మికులంతా ఏకం కావాలని హక్కుల గురించి పోరాటాలు జరపాలని వివరించారు .ఈ కార్యక్రమంలో పాండు, బుజ్జమ్మ ,యాదమ్మ,స దాకళి,ముస్తఫా, మణయ్య,యాకూబ్,ప్రియాంక,తస్లీం తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా ఎరుపెక్కిన నర్సంపేట

# కార్మిక ఆటపాటలతో డప్పు దరువులతో మార్మోగిన పట్టణ కేంద్రం

### - చికాగో అమరవీరులు, తమ సాహసాలతో, త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకాన్ని ఎత్తి పడదాం- ఏ.ఐ.ఎఫ్.టి.యు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం

నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణం లో ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో 139వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణం లోని వివిధ ఇండస్ట్రీలలో పనిచేయుచున్న కార్మికులు ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగరవేసి చికాగో అమరవీరులకు జోహార్ లు, మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటు కార్మికులు నినదించటం జరిగినది. అనంతరం కార్మికులను ఉ ద్దేశించి ఏ ఐ ఎఫ్ టి యు న్యూ నాయకులు ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగింది. అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు సమగ్రమైన చట్టం లేక కనీస సౌకర్యాలు లేక కార్మికులు నిరంతరం శ్రమ దోపిడీకి గురవుతున్నారు పాలక వర్గాలు సైతం కార్మికుల కష్టాలను గురించి ఆలోచించకుండా పెట్టుబడిదారీ వర్గాలకు బహుళ జాతి కంపెనీలకు దాసోహం అంటూకార్మిక వర్గ శ్రమను కారుచౌకగా దొచిపెట్టడానికి అనేక సంవత్సరాలుగా కార్మికవర్గం పోరాడి సాధించుకున్న నలభై నాలుగు రకాలకార్మిక చట్టాలను నాలుగు కొడులు గా మార్చివేసి కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేసింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఆపరేషన్ మధ్యపారతంలోని ఆదివాసీల పైన దాడులు దౌర్జన్యాలకు కోరుకుంటూ ఆదివాసుల జీవితాలను విధ్వంసం చేస్తూ అటవీ ప్రాంతంలో ఉండబడిన ఖనిజ సంపదలను కార్పొరేట్ శక్తులకు సామ్రాజ్యవాదులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కొనసాగిస్తూ ఆదివాసీలను అతి క్రోరంగా హింసిస్తూ హత్య చేయడం జరుగుతుంది. కావున వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగారును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. మే 1వ తేదీన 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం చికాగో కార్మిక అమరవీరులు తమ సాహసాలతో త్యాగాలతో ఎగుర వేసిన పోరాట పతాకాన్ని ఎత్తి పడదాం. కార్మిక హక్కుల పై ప్రపంచ వ్యాప్తంగా సాగుతున్న సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల దాడులను పాలకవర్గాల దాడులను ప్రతి ఘటిద్దాం దేశంలో కార్మిక హక్కుల పైన వ్యవసాయం రైతు జీవనం పైన ప్రజల హక్కుల పైన నిషేదాలు చట్టాలను చేస్తూ దాడులను సాగించు తున్న పాలకులకు వ్యతిరేకంగా సమైక్య పోరాటం పతాకాన్ని ఎగుర వేద్దాం ఫాసిస్ట్ తరహా పాలన ను నెలకొల్ప చూస్తూ ప్రజల మధ్య విద్వేషాలను వ్యాప్తి చేయడానికి మతోన్మాద వాతావరణాన్ని పెంపొందించటానికి పూనుకున్న పాలకులకు వ్యతిరేకంగా సమైక్య కార్మికోద్యమ పథకాన్ని ఎత్తిపడదాం, అనీ కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ ప్రదర్శనకు ముందుగా మహేశ్వరం ఏరియాలోని అశోక, బండారి, రోహిణి, ఉమాపతి ఇండస్ట్రీస్ లో కార్మికులు మే డే జెండా ఎగరవేయడం జరిగింది. నర్సంపేట పట్టణం లోని మార్కెట్ కార్మికులు, అరవింద రైస్ మిల్, జగదానంద రైస్ మిల్, ఐరన్ షాప్ హమాలీలు, కిరాణం షాప్ హమాలీలు, షాప్ వర్కర్స్ కార్మికులు, హమాలీలు, రైస్ మిల్ డ్రైవర్స్ వర్కర్ ల యూనియన్ కార్మికులు, మార్కెట్ సెంటర్ హమాలీలు,మరియు వరంగల్ రోడ్, తదితర సెంటర్లలో మే డే జెండాలను ఎగరవేయడం జరిగింది.రాజుపేట్ ఏరియాలో హే మాత, హరికృష్ణ, శ్రీ సాయి ఇండస్ట్రీస్ హమాలీ కార్మికులు మేడే జెండాను ఎగుర వేయటం జరిగినది. చింత గడ్డ తండా ఏరియాలోని ఉషా కిరణ్, ఉమా శంకర్, రామకృష్ణ ఇండస్ట్రీస్ హమాలీ కార్మికులు మే డే జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. ద్వారక పేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎంజెఆర్, గోపికృష్ణ, శ్రీనివాస ఇండస్ట్రీ హమాలీ కార్మికులు మేడే జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించడం జరిగినది. అలాగే ప్రైవేట్ బస్సు డ్రైవర్స్ యూనియన్ కార్మికులు, ఫ్లై యాష్ బ్రిక్స్ కార్మికులు, ఆటో రిక్షా కార్మికులు, ఐరన్ షాప్స్, ఫర్టిలైజర్ షాప్స్, కిరాణం షాప్స్ హమాలీ కార్మికులు, రైస్ మిల్ హమాలీ కార్మికులు మేడే జెండాలను ఎగుర వేయటం జరిగినది. నాగుర్లపల్లె, భోజ నాయక్ తండ, దాసరి పల్లె మిల్లు వద్ద హమాలీ కార్మికులు మే డే జెండాను ఎగురవేసి మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ప్రజా సంఘాల నాయకులు కళాకారులు



ఈర్ల పైడి, ఎల్లన్న, రామ్ చందర్, భూమా అశోక్ , యాకన్న, రోట్టి శ్రీను, మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, రమేష్, గడ్డం శీను, పోషాలు, పుల్లన్న, బొల్లి శ్రీను, లక్ష్మన్న, చందర్, బాస రాజేందర్, మొగిలి, రవి, లచ్చి బాబు, గాదం రవి, రాజు, స్వామి, ఈర్ల రాజు, బద్రు, పరమేష్, వీరన్న రాజు, రవి, రమేష్, లింగన్న, చంద్రమౌళి, బాబు, రాములు, కిషన్, దేవన్న, యాకయ్య, రాధిక, రాజ్ కుమార్ సతీష్, చిరంజీవి, శివరాత్రి కుమార్, ఎల్ కంటి కుమార్, స్వామి, గణేష్, రహీం, చిరంజీవి, శ్రీనివాస్, బాబన్న, రమేష్ బాలరాజు, కళ్లెపు ప్రసాద్ యిట్టబోయిన రవి, రవి, రంజిత్, రాజు, సూరయ్య, సాంబయ్య, పూల్ సింగ్, చింత దేవేందర్, సోడా రంజిత్ కుమార్, ప్రశాంత్, రాజు, యువజన సంఘం నాయకులు, ఈర్ల అనిల్ కుమార్, శ్రీరాముల ప్రశాంత్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.
విప్లవాభివందనాలతో...
కామ్రేడ్ మోడం మల్లేశం
ఏఐఎఫ్టీయూ న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,

## మైనర్ బాలిక అత్యాచారం కేసులో

## నిందితునికి 20 సంవత్సరాలు కఠిన కారాగారా జైలు శిక్ష

### - జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు- ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్





వనపర్తి జిల్లా ప్రతినిధి మే 01 తెలంగాణ పత్రిక: కొత్తకోట పోలీస్టేషన్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామంలో రాత్రి ఇంటి ముందర నిద్రించే సమయంలో మైనర్ బాలికను ఎత్తుకెళ్లి నోట్లో గుడ్డను కుక్కి అత్యాచారం చేసిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తునికి 20 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 25 వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్.సునీత తేది: 01-05-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.కేసు యొక్క వివరాలు:-కొత్తకోట పోలీస్టేషన్ పరిధిలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమీప బంధువు చిన్నన్నాన్నమ్మ చనిపోవడంతో దిన కార్యాలలో పాల్గొనేందుకు పాఠశాల నుండి వచ్చిన మైనర్ బాలికపై అదే సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జి.చెన్నయ్య అనే వ్యక్తి ఒంటరిగా పడుకున్న అమ్మాయిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలు గ్రామానికి చెందినప్పటికీ కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మదనాపురం మండల కేంద్రంలోని అమ్మమ్మ ఇంటి దగ్గర ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండేది. ఈ సంఘటన ఫిర్యాదు దారు తేది:18-05-2021 రాత్రి ఒంటరిగా పండుకున్న మైనర్ బాలికపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు కొత్తకోట పోలీ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి కొత్తకోట ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, కేసు నమోదు చేయగా అప్పటి సీఐ, మల్లికార్జున్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు మేరకు సంఘటన జరిగిన ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు దిన కార్యాలను కానాయిపల్లి శివారులోని శివాలయంలో శివాలయంలో నిద్ర చేయుటకు వెళ్లారు అదే రోజు రాత్రి భోజనం చేసిన అమ్మాయి అత్త, మామ బాబాయిలతో కలిసి ఇంటి ముందు పడుకున్నారు. వారిని గుర్తించిన నేరస్తుడు చెన్నయ్య నిద్రపోతున్న అమ్మాయి దగ్గరికి వెళ్లి నోట్లో చున్నీ కుక్కి బలవంతంగా అక్కడ నుండి తమ ఇంట్లోకి ఎత్తుకెళ్లి శారీరకంగా అత్యాచారానికి పాల్పడ్డాడు.

నిద్రలో మేల్కొన్న మా మామ అత్త ఇరువురు లేచి అమ్మాయి కోసం వెతుకుతుండగా నేరస్థుడు భయంతో వదిలిపెట్టి పారిపోయాడు ఇది గుర్తించిన చుట్టు ప్రక్కన వారు తమ సమీప బంధువులు పోలీసులకు సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేశారు. దీనిలో భాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి సీఐ మల్లికార్జున్ రెడ్డి, ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసు నమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రస్తుత సీఐ, రాంబాబు, ఎస్సై, ఆనంద్, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి కె.సత్యం, హెడ్ కానిస్టేబుల్ జి.మన్యంకొండ, కోర్టు కానిస్టేబుల్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శ్రీనివాసచారి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి, ఎం.ఆర్.సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## బోయిన్ పల్లి మార్కెట్ లో

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

### - తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ- శ్రమే జీవితం,శ్రమే లక్ష్యం : ఆర్ ఆనంద్ బాబు- శ్రమతోనే కార్మికుల భవిష్యత్తు: డిబి దేవేందర్ బహుళ జాతి కంపెనీల మాయలోనే నలుగుతున్న కార్మికులు



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 01 తెలంగాణ పత్రిక : శ్రమే దైవం శ్రమే మన ఇలవేల్పు శ్రమలోనే నే కార్మికుల భవిష్యత్తు దాగివుంది అన్ని ఎం.నరసింహ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఏఐటియుసి హమాలి యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించిన 139వ మే డే వేడుకలుకు ముఖ్య అతిథులుగా బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందబాబు,వైస్ చైర్మన్ దుద్దు దేవేందర్ హాజరై ఏఐటియుసి హమాలి యూనియన్ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందబాబు, వైస్ చైర్మన్ డి.బి దేవేందర్ ను కార్మిక నేత ఎం నరసింహ శాలువాతో సన్మానించారు. ఏ విధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ ను చైర్మన్, వైస్ చైర్మన్ లు శాలువా కప్పి,పూలగజమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ మాట్లాడుతూ 1886 లో చికాగోలో హే మార్కెట్లో యాజమాన్యం కార్మికులకు మధ్య పోరాటంలో కార్మికులు రక్తం చిందించారని,అమరవీరుల స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా మే డే ను కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నారని ఎం.నరసింహ అన్నారు.కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు కేంద్రం బహుళ జాతి కంపెనీలకు హక్కు కల్పించిందని ఫలితంగా కార్మికులు తమ ప్రాణాలు అర్పించి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం నేడు మాయమైపోయిందని,విలువైన కార్మిక చట్టాలను రూపుమాపి,కార్మికుల నడ్డి విరిచేందుకే పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను,కేంద్రం ఫోర్ కోడ్స్ అమలు చేస్తుందని,అసంఘటిత కార్మిక రంగంలోని కార్మికులు ఐక్యంగా ఉండి సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని కార్మికులకు పని భద్రత కల్పించాలని పిఎఫ్ ఈపీఎఫ్ గ్రాంట్ ఇవ్వాలని కార్మికుల హక్కులను పోరాడి సాధించుకోవాలని,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ విమర్శించారు.మేడే సందర్భంగా పోరాడితే పోయేది ఏమీ లేదు,బానిస సంకెళ్లు తప్ప అన్న సూక్తిని పాటించి కార్మికులు మే డే స్ఫూర్తిని కొనసాగించాలని ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి,కార్మిక నేత ఎం.నరసింహ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శ్రమజీవులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏఐటియుసి జండాలతో బోయిన్ పల్లి మార్కెట్లో కార్మికుల నినాదాలతో చేస్తూ ఊరేగారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ ఎల్లయ్య, వైస్ ప్రెసిడెంట్స కే.ఐలయ్య,పి.ఎన్. రాజు, ఏ.రాజయ్య,డి.రాజు,జనరల్ సెక్రెటరీ గరటయ్య, ట్రెజరీ బి.సమ్మయ్య,సెక్రటరీలు కొమరయ్య,లింగం,కే.రాజు,స్వామి,మహేందర్, సాదయ్య,సంపత్,అంజి,కే.కుమార్,బి శ్రీశైలం, పి.ఉదయ్ హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

మల్లాపూర్ మే 01 (తెలంగాణ పత్రిక) , మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామాల్లో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని, సీరియల్ రిజిస్టర్ ప్రకారం ధాన్యం మ్యాచింగ్ చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల లోపు మిల్లులకు తరలించాలి అని అన్నారు అలాగే, ట్యాబ్ డేటా ఎంట్రీ నమోదు, లారీ ట్రక్ సెట్ తప్పనిసరిగా ఎంట్రీ చేయాలన్నారు. ప్రతి రోజు ఎన్ని లారీలు తరలించబడుతున్నాయి, ఎంత ధాన్యం వస్తుంద నీ ఒక్కో లారీలో ఎన్ని బస్తాలు అనే వివరాలు నిరంతరం నమోదు చేసి, తగిన రికార్డులు నిర్వహించాలి అని సూచించారు. ధాన్యం సెంటర్లలో తప్పనిసరిగా ప్యాడి క్లీనర్ ఉంచాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, నీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.



ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని హమాలీలు ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డివిజనల్ అధికారి శ్రీనివాస్ డి ఆర్ డి ఓ రఘువరన్ మండల తాసిల్దార్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మేడే జెండాను ఆవిష్కరించిన భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు సార నవీన్

నర్సంపేట మే 01 (తెలంగాణ పత్రిక) సిఐటియు ఆధ్వర్యంలో దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామంలో 139వ మే డే ను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా భావన నిర్మాణం లో పనిచేయుచున్న కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగరవేసి చికాగో అమరవీరులకు జోహార్ లు, అర్పించి మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకంకండి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అంటు కార్మికులు నినదించటం జరిగినది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు సార నవీన్, ఉప అధ్యక్షులు సానబోయిన నరసింహ స్వామి, కార్యదర్శి కానుగుల అశోక్, సహాయ కార్యదర్శి మంద కోరనేల్, గౌరవ అధ్యక్షులు కానుగుల కుమారస్వామి, కమిటీ మెంబర్ సోమిడి మలహల్రావు, పోన్నం జనార్ధన్ ,కొలుగూరి మధుకర్ ,కానుగుల రాజేష్ ,దండు అనిల్ ,మంద రమేష్ ,పూల మహేందర్ ,కాడబోయిన స్వామి, తదితరులు పాల్గొన్నారు



## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక -జితేందర్ రెడ్డి

వెల్గటూర్ మే 01(తెలంగాణ పత్రిక)ఉమ్మడి వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎండపెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన వెల్గటూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ శిక్షణ శిబిరాలు మే 1 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిక్షణ శిబిరాన్ని మంజూరు చేసిన వట్టి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు మంచి శిక్షణ తీసుకొని రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు ఈ సందర్భంగా డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ కి మరియు అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి జగిత్యాల



జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారంపల్లి కృష్ణారెడ్డి,మారేపల్లి రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వాలీబాల్ కోచ్ బైకనీ కొమురయ్య,అథ్లెటిక్స్ కోచ్ బైకని శివమణి,సబ్బు సంతోష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## -ఇబ్రహీంపట్నంలో ఘనంగా మే డే కార్మిక దినోత్సవ వేడుకలు




ఇబ్రహీంపట్నం మే 01 (తెలంగాణ పత్రిక): -కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి అన్నారు.మే డే కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు పాలకుర్ల ఐలేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో గురువారం కార్మిక జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని చెప్పారు. కార్మిక చట్టాలని కలుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కార్మిక లోకం తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్(మామ),నాయకులు రాజు,భాస్కర్,ప్రేమ్ కుమార్,జహంగీర్ ,నగేష్,రవిక ుమార్,సంతోష్,కర్ణాకర్ రెడ్డి,కృష్ణ,జంగయ్య,వెంకటేష్,భరత్ రెడ్డి,శ్యామ్ లాల్,ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు జియావుద్దీన్,యాదగిరి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ



ఊరుకొండ మే 01 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో గురువారం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయు ప్రక్రియలో భాగంగా జగబోయినపల్లి, రాచాలపల్లి, బొమ్మరాసిపల్లి, ముచర్లపల్లి, గుండ్లగుంటపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల జనాభా ప్రాతిపాధికన గుర్తించడం జరిగింది. ఈ యొక్క గ్రామాల్లో లక్ష్మణ్ ఎంపీఓ, మహేందర్ ఏ. ఈ. పి ఆర్, ఇందిర సాయిరూప, హరికృష్ణ, శ్రీనివాసులు, బాలస్వామీ,మహేష్, పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ జి రావు ట్రస్ట్ అర్హత లపరీక్షకు భారీ స్పందన



సిరిసిల్ల టౌన్ మే 1 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రంగినేని మోహన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో గురువారం ఆర్ జి రావు ట్రస్ట్ అర్హత పరీక్ష జరిగింది. ఈ అర్హత పరీక్షకు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆర్ జి రావు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ బొంత దామోదర్, బొంత నర్సింగరావు ఇతర ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ట్రస్ట్ కాలేజీలో ఉచితంగా రెండేళ్ల ఇంటర్ విద్యతో పాటు ఐఐటి శిక్షణ కొరకు ఈ అడ్మిషన్ అర్హత పరీక్ష నిర్వహించారు. మొదటి బ్యాచ్ లో పదిమంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించాలని కాలేజీ ఇన్చార్జ్ దినేష్ ఈ సందర్భంగా తెలిపారు. ట్రస్ట్ పరీక్షలో అర్హత సాధించిన వారికి వారి ఆర్థిక పరిస్థితిని చూసి రెండేళ్లపాటు ఉచిత విద్యను అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు, ఆర్ జి రావు ట్రస్ట్ మేనేజర్ రాజేష్, ట్రస్ట్ కాలేజీ ఇన్చార్జ్ దినేష్, అధ్యాపకులు సలావుద్దీన్, శంకర్, విష్ణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు

కొత్తగూడెం టౌన్ మే 01( తెలంగాణ పత్రిక )దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలో 2020 ఫిబ్రవరి నెలలో జరిగిన హత్య కేసులో ఐదుగురు నిందితులకు యావజీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా కోర్టు ఈ రోజు తీర్పును వెలువరించడం జరిగింది. కేసులో ప్రధాన ముద్దాయిలు అయిన సోందే ముద్ద రాజు, లచ్చిగూడెం గ్రామం,సోందే రవి లచ్చిగూడెం గ్రామంలకు మరియు మృతుడు కారం రామకృష్ణ లచ్చిగూడెం లకు మధ్య భూవివాద నేపథ్యంలో సోందే ముదిరాజు మరియు సోందే రవిలు మరొక ఐదుగురు నిందితులతో కలిసి కారం రామకృష్ణ చంపడానికి కుట్ర పన్ని, తేదీ 10.02.2020 రాత్రి సమయంలో కారం రామకృష్ణ తన ఇంట్లో భార్య పిల్లలతో నిద్రిస్తుండగా కత్తులు,కర్రలతో వెళ్లి కారం రామకృష్ణను హత్య చేసి అడ్డు వెళ్లిన భార్యను తీవ్రంగా గాయపరచడం జరిగింది. మొత్తం 08 మంది నిందితులపై హత్యా నేరం మోపగా,విచారణ సమయంలో ఇద్దరు ముద్దాయిలు మరణించగా ఒక ముద్దాయిని నిర్దోషిగా విడుదల చేయడమైనది. మిగిలిన ఐదుగురు ప్రధాన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష మరియు ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఈ రోజు తీర్పును వెలువరించనైనది. తీర్పు అనంతరం జిల్లా జడ్జి ఉత్తర్వుల మేరకు నిందితులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం జిల్లా జైలుకు తరలించనైనది. ఇట్టి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన విచారణ అధికారి అయిన ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అయిన రాధా కృష్ణ, పీవిడి లక్ష్మీ మరియు నోడల్ ఆఫీసర్ ఎస్సై ప్రవీణ్, లైజన్ ఆఫీసర్ వీరబాబు మరియు దుమ్ముగూడెం కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తిరుపతిని ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# సమ్మెను విరమించండి తె.యూ వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు

## - పి.టి.ఎల్ ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం సానుకూలం

## - సమ్మెను విరమింపజేసిన వీసీ యాదగిరి రావు

కామారెడ్డి ,మే 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరల్ అసోసియేషన్ పిలుపు మేరకు గత పది రోజులుగా రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలో నిరవధిక సమ్మెను చేస్తున్న పి.టి.ఎల్ (పార్ట్ టైం లెక్చరర్) అధ్యాపకుల సమ్మెలో బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో చేపట్టిన మహా ధర్నా విజయవంతమై ప్రభుత్వం దృష్టికి పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పలువురు ప్రజా ప్రతినిధుల, నాయకుల నుండి వెళ్ళగా ప్రభుత్వం రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిచ్పల్లి, భిక్కనూర్, సారంగాపూర్ క్యాంపస్ లోని పార్ట్ టైం అధ్యాపకులు నిరవధిక సమ్మెలో పాల్గొనగా, తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యదగిరిరావు పార్ట్ టైం అధ్యాపకుల సమ్మె టెంట్ వద్దకు వచ్చి ప్రభుత్వం మీ సమస్యలపై సానుకూలంగా స్పందించిందనీ, త్వరలోనే మీ సమస్యలు పరిష్కారం అవుతాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ తమకు తెలిపారని అన్నారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో నేనెప్పుడూ ముందుంటానని



వీసీ తెలిపారు. కావున మీరు సమ్మెను విరమించి విధులలో చేరాలని వారిని కోరారు. ఈ సందర్భంగా తె.యూ పార్ట్ టైం అధ్యాపకులు మాట్లాడుతూ, గత పది రోజులుగా నిరవధిక సమ్మెకు సహకరించిన అన్ని యూనివర్సిటీల పార్ట్ టైం అధ్యాపకులకు, అందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన పార్ట్ టైం అధ్యాపకులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య భద్రత పై అవగాహన సదస్సు

గరిడేపల్లి మే1(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలోని,విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే లో భాగంగా ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాక్సినేషన్ మరియు టీకాలు వేస్తూ వారికి సరైన పోషణ నిమిత్తం తగు సూచనలు, వ్యక్తిగత శుభ్రత, సాధారణ డెలివరీ వంటి విషయాలపై అవగాహన కలిపించి. గ్రామంలోని పిల్లల పోషణ స్థితిని అలాగే గర్భిణీ మరియు బాలింతల యొక్క ఆరోగ్య స్థితిని, గ్రామంలోని పారిశుద్ధ్య అంశాలను గురించి వివరించి. పిల్లల యొక్క బరువులు మరియు తూచి, వాటి ద్వారా లోప పోషణ గల పిల్లలను గుర్తుంచి . ఎవరైనా పిల్లలు తీవ్ర లేదా అతి తీవ్ర పోషణ లోపంతో, అతి తక్కువ బరువు ఉన్నట్లు గుర్తించినట్లయితే అట్టి పిల్లలకు గుర్తించిన నాటి నుండి మూడు రోజులలోపు ఆరోగ్య పరీక్షల నిమిత్తము ప్రాదమిక ఆరోగ్య కేంద్రానికిన తరలించి వైద్యాధికారి చేత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వైద్యాధికారి సూచనమేరకు అట్టి పిల్లలకు ప్రత్యేక వైద్య సదుపాయం కొరకు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలోగల న్యూట్రిషన్ రిహబిలిటేషన్ సెంటరుకు పంపించి కమ్యూనిటీ స్థాయిలో నివారించ తగిన లోప పోషణ ను వైద్యాధికారిచే ఇవ్వబడిన మందులను వినియోగిస్తూ, అంగన్వాడీ ద్వారా అందించబడుతున్న బాలామృతం ప్లస్ అనే బలవర్ధకమైన పోషణ విలువలు కలిగిన పిండి పదార్థాన్ని పిల్లలకు వారి బరువును ఆధారం చేసుకుని తగిన మోతాదులో ప్రతిరోజు తినిపించే విధంగా ఆ పిల్లల యొక్క తల్లిదండ్రులకు లేదా పర్యావేక్షకులకు అవగాహన కలిపించారు. అంగన్వాడీ కార్యకర్త, గుర్తించబడిన అతి తీవ్ర మరియు తీవ్ర పోషణ లోపం గల పిల్లల యొక్క బరువు మరియు ఎత్తులను క్రమం తప్పకుండా అనగా అతి తీవ్ర లోపు పోషణ గల పిల్లలకు



నెలలో రెండుసార్లు (మొదటి తారీకు అలాగే 15వ తారీకు) తీవ్ర పోషణలోకం గల పిల్లలకు నెలలో మొదటి రోజున తూచి వారి పోషణ స్థితిని పరీక్షించి అంగన్వాడి కార్యకర్త, ఆశ మరియు %ూచీవీ% లు సంయుక్తంగా ప్రతి గ్రామంలో ఒక జాతర మాదిరిగా ప్రతినెల . గ్రామంలోని పిల్లలను మరియు వారి తల్లి దండ్రులను, కిశోర బాలికలను ఆహ్వానించి వారికి బిడ్డకు పాలిచ్చే విధానాలను, డివామింగ్, %×ఖీూ ం% విటమిన్ %ూ% ల ప్రాముఖ్యతతోపాటు సురక్షిత త్రాగునీరు, వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రతల పై అవగాహన తెలియజేస్తారు. ఐసిడిఎస్ సిడిపిఓలు మరియు ప్రాథమిక వైద్య కేంద్రంలోని వైద్యాధికారులు సంయుక్తంగా ప్రతి ప్రాథమిక కేంద్రానికి మరియు పల్లె దావఖానాలకు %ఎనూచీణ% సూక్ష్మ ప్రణాళికలను రూపొందిస్తారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి టీచర్ యల్లవుల మల్లమ్మ, పంచాయతి సెక్రటరీ జానకి, ఏఎన్ఎం రాజకుమారి, ఆశ వర్కర్ రమాదేవి, అంగన్వాడి ఆయా శాంతికుమారి, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాయద్దు...

## - మే డే సందర్భంగా హమాలీ కార్మికులకు సన్మానం

## ...లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్...

కోనరావుపేట మే1 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం జై సేవాలాల్ ఊరు తండాలో మేడే సందర్భంగా హమాలీ కార్మికులను లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోతు నరేష్ నాయక్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులంతా కూడా నిరంతరంగా పనులు చేయడం వల్ల అనేకమంది కార్మికులు మరణించారని,పనిగంటల తగ్గింపు కోసం చేసిన పోరాటంలో కార్మికుల విజయం సాధించడంతో మేడేను కార్మికుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే విధంగా పని గంటల పెంచే ప్రయత్నం చేస్తుందని, ఎల్ అండ్ టి,ఇన్ఫోసిస్, నీతి ఆయోగ్ ఎక్స్ సీఈవో అనేక కార్పొరేట్ కంపెనీల చైర్మన్లు కూడా దేశంలోని పేదరికం నిర్మూలించేందుకు పని గంటలను పెంచాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని, దీనితో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల అందరిపై పని ఒత్తిడితో అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ ఎంప్లాయిస్ మీద శ్రమదోపిడి చేస్తున్నారని, ప్రైవేట్ సెక్టార్ లో కూడా జరుగుతున్నందున ప్రభుత్వం వాటిపై ప్రత్యేకమైన నిఘా పెట్టాలని ఆయన డిమాండ్



చేశారు. సమాన పనికి సమాన వేతనం లభించినప్పుడే దేశంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఉచిత పథకాలను ప్రజలకు అలవాటు చేయకుండా విద్యావ్యవస్థను మెరుగుపరిచి నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక మీడియా ఇంచార్జి రాజు నాయక్, మండల కోఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, గంగాధర్, గిరిజన నాయకులు హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపుకు ఎక్కువ సంఖ్యలో లారీలు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 1:రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడా లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న జిల్లా కలెక్టర్ లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేసి తక్షణమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు.

ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ స్పందించనందుకు గాను లారీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .అవసరమైతే కాంట్రాక్టర్ కు చెల్లింపులు ఆపాలని చెప్పారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్య తప్పదని ఆమె హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. మిల్లర్లు సైతం వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని



అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిట్యాల లో ఉన్న ఉదయ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని,హమాలీలు సైతం త్వరితగతిన ధాన్యాన్ని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు 7,8 లారీలు మాత్రమే ఏర్పాటు చేయగా, ఇంకా ఎక్కువ మొత్తంలో లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన చల్మెడ



వేములవాడ, మే 01(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామానికి చెందిన కప్పల వంశీ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరుగగా గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు,మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, సీనియర్ నాయకులు బాబు, రవిచందర్ రావు, వెంకట్ రమణ, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, సందీప్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఎర్రం ముత్తయ్య, విష్ణుకిరణ్, శేఖర్, తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కామారెడ్డి, మే 1 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన ఓ మహిళపై అత్యాచారం జరగడంతో పాటు హత్యకు గురైనట్లు గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామానికి చెందిన చిదుర కవిత (35) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లిన కవిత రాత్రయినా ఇంటికి రాకపోయేసరికి వెళ్లి చూడగా చెట్టుకు చీరతో ఉరేసుకున్నట్టుగా వేలాడుతున్న కవిత మృతదేహం కనిపించింది. కాగా కవిత ఒంటిపై పుస్తెల తాడు, బంగారు ఆభరణాలు, కాళ్ళ కడియాలు కనిపించడం లేదని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కవిత గొంతుపై గాయం ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి ఆభరణాలు దోచుకుని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి ఉంటారని గ్రామసులు అనుమానం వ్యక్తం చేశారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 01భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో కేంద్రప్రభుత్వం జనాభా లెక్కలతో పాటే కులగణన జరిపే విధంగా తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దయ్య లక్ష్మినర్సయ్య, కాసోజీ ప్రతాప్,కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి,కంటే రాజం, మల్యాల శ్రీకర్, కోడిపెల్లి అనీల్, గంగామల్లయ్య, కోరుట్ల రాజేష్,చారి,మారుతి, శ్యామ్,శ్రీకాంత్ పాల్గొన్నారు

## నీలగిరి పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వడి కృష్ణారావు

మెట్టుపల్లి, మే, 01, ( తెలంగాణ పత్రిక ) కోరుట్ల నియోజకవర్గం మల్లా పూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ని నీలగిరి పెద్దమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలకోసం మెట్టుపల్లి పట్టణంలో అర్ధకంఈరోజు కార్యక్రమము అనంతరం ఎదుర్కోలుకార్యక్రమం ప్రారంభించారు. సాంప్రదాయబద్ధంగా మెట్టుపల్లి పట్టణంలో పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా ముత్యంపేట గ్రామ వరకు అమ్మవారిని తీసుకెళ్లి ఘనంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జాతరలో ఈరోజు మెట్టుపల్లి పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు జువ్వాడి కృష్ణారావు వెంట మెట్టుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు నాయిని సురేష్ గాజరాజ రెడ్డి పోట్ట రాజేశ్వర్ దాసరి బాబు విజయ్ సోమిడి శివ ఇతర సంఘ నాయకులు ముద్దుపేట గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## మే 11 లోగా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక): ఇండియన్ ఎయిర్ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిసియన్) ఉద్యోగాల భర్తీకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నోటిఫికేషన్ విడుదల చేసిందని.... ఈ అవకాశాన్ని జిల్లాలోని ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 01 జనవరి 2005 నుండి 01 జులై 2008 మధ్య జన్మించి మెట్రిక్యులేషన్/ 10 వ తరగతి పాసై లేదా తస్సమాన పరీక్ష పాసైన వారు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 11 లోగా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. శారీరక పరీక్ష, ప్రావీణ్య పరీక్ష, రాత పరీక్ష మరియు గ్రూప్ డిస్కషన్ ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్ బెంగళూర్(కర్ణాటక) లో ఉంటుందని అన్నారు.ఇతర వివరాల కొరకు 09511947457 నెంబర్ ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## చెక్కులు పంపిణీ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, మే01(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండలంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పెద్దమాసన్ పల్లి గ్రామానికి చెందిన మెరుపుల పద్మకు రూపాయలు 60000/-, గుడికందుల గ్రామానికి చెందిన గంట లక్ష్మికి రూపాయలు 22000/-, వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కొహెడ సాగర్ కు 34000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి నరేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు ప్రవీణ్, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయికుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ -1 అంతర్గత బిటి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి



గోదావరిఖని:మే1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు ఈరోజు స్థానిక 11వ డివిజన్ లో సింగరేణి %=+%-1 అద్వర్యం లో అంతర్గత బిటి రోడ్స్ పనులను నిన్న ప్రారంభించడం జరిగింది.%మీూా% ఆదేశాల మేరకు రోడ్డు పనులను పర్యవేక్షించిన రామగుండము మున్సిపాల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,సీనియర్ నాయకుడు కాల్వ లింగస్వామి,మజి కార్పొరేటర్ ముస్తఫా, నాయిని ఓదెలు శంకరన్న సింగరేణి సివిల్ %ణ+వీ% వర ప్రసాద్, సింగరేణి శ్రీనివాస్ %చీూఖ×% దాసరి విజయ్ కుమార్ గుడికందుల రవి నేరెళ్ల రమేష్ గౌడ్ సాయి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్యవేక్షించడం జరిగింది.

## చాతకొండ 6 వ బెటాలియన్ క్యాంపును సందర్శించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 1 (తెలంగాణ పత్రిక) కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ 6 వ బెటాలియన్ ను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శన లో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను మరియు వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు (సి ఎస్ ఈ బి ) యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్ మరియు బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

## మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం -8గంటల పని విధానాన్ని కాపాడుకుందాం







యాచారం మే 01 (తెలంగాణ పత్రిక):-మేడే సందర్భంగా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి,కొత్తపల్లి,చౌదర్పల్లి,గుంగల్,చింతపట్ల,చింతుల్ల ,నల్లవెల్లి,మాల్,తమ్ములోని గూడ,నంది వనపర్తి,మిషన్ భగీరథ కేంద్రం దగ్గర,క్రీడ వ్యవసాయ కేంద్రం దగ్గర,ఆటో ట్రాన్స్పోర్ట్ యూనియన్,గ్రామపంచాయతీ యూనియన్,భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ,సిఐటియు జెండా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం యాచారం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి సిపిఎం పార్టీ సిఐటియు జెండాలను ఆవిష్కరించి సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పగడాల యాదయ్య గారు హాజరై జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో 1886 సంవత్సరం మే 1న పని గంటల కోసం కార్మికులు చేపట్టిన సమ్మె సందర్భంగా ఆనాటి పాలకుల ఆదేశాలతో చికాగో నగరంలోని హే మార్కెట్ లో కార్మికులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు మరణించారని అనేకమంది కార్మికులు రక్తం చిందించారని ఫలితంగా మరణించిన కార్మికులను స్మరిస్తూ 1989లో రెండవ ఇంటర్నేషనల్ సమావేశంలో అంతర్జాతీయంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి మెరుగైన పని పరిస్థితుల కొరకు పోరాడే దినంగా మేడేను జరపాలని పిలుపునిచ్చారని ఆనాటి నుండి మేడేను కార్మిక వర్గం దీక్షా దినంగా పాటిస్తూ ఉన్నారని తెలిపారు.నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని వీటి ఫలితంగా 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని కనీస వేతనాలు కూడా లేకుండా చేశారని తెలిపారు.మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.అదేవిధంగా గ్రామంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ,కార్మిక శ్రేణులు పనిచేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు ఫార్మాసిటీ పెడతామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.నిషేధిత జాబితాలో పెట్టిన భూములను వెంటనే ఆన్లైన్లో చేర్పించాలని అదేవిధంగా ఫార్మాసిటీ బాధితులకు ప్లాట్ ఇస్తామని చెప్పి ఇప్పుడు దాకా పొజిషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని ప్రభుత్వాన్ని విమర్శించారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య,సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య,మండల కమిటీ సభ్యులు పిరియాటి వెంకటయ్య,కే తావు నాయక్,డి పెద్దయ్య,ఎం లాజర్,కావలి జగన్,విప్లవ కుమార్,మౌనిక, యూనియన్ నాయకులు బి కృష్ణ,అండాలు,పద్మ,యాదయ్య,బుగ్గ రాములు, స్వరూప,శోభారాణి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిలు భూషణ్,యాదయ్య,శివ,జంగయ్య,శ్రీరాములు,బోడ సత్యనారి,బర్ల మల్లేష్,శ్రీశైలం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలి:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 1:చదువుతోపాటు, విద్యార్థులను పాఠ్యాంశేతర విషయాల పట్ల నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.పాఠ్యాంశేతర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు.శిక్షణ శిబిరానికి వచ్చిన పిల్లలతోజిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ సబ్జెక్టు అంటే ఇష్టమని ?ఎలాంటి ఆటలు ఇష్టమని, డ్రాయింగ్,పెయింటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో చెస్ ఆడి చెస్ ను నైపుణ్యంగా ఎలా ఆడి గెలవాలో మెలకువలను తెలియజేశారు.విద్యార్థులు చిన్నప్పటినుంచే చదువుతోపాటు ,అన్ని విషయాలలో ముందు ఉండాలని అన్నారు. శిక్షణ శిబిరాన్ని నల్గొండ పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు ,స్కెచ్ పెన్లు, వాటర్ కలర్స్ పంపిణీ చేశారు .పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, డాన్స్ ,హస్తకళలు, డ్రాయింగ్ మరియు పెయింటింగ్, కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు, స్టోరీ టెల్లింగ్ తదితర అంశాలలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి, నాగార్జునసాగర్ బాలకేంద్రం పర్యవేక్షకులు, నల్గొండ బాల కేంద్రం ఇంచార్జ్ బాలు, ఉన్నారు .

## పది ఫలితాల్లో ఘన విజయం సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



భీమారం (తెలంగాణ పత్రిక) మే 1 పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి నిన్నటి రోజున వెలువడిన పదవ తరగతి ఫలితాల నేపథ్యంలో భీమారం మండల%శీ%లోని వెంకట్రావుపేట గ్రామంలో హై స్కూల్ విద్యార్థులు ఉమ్మడి మేడిపెల్లి మండలంలోనే 1వ ర్యాంక్ చిలువెరి విధుష(568), 2వ ర్యాంక్ ఎ.ఆకాంక్ష (546), 3వ ర్యాంక్ బి.అక్షయ (546) మండలంలోనే అత్యధిక మార్కులు సాధించడం జరిగింది.13 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారు. భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆ విద్యార్థులను ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో చదివి తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు మరియు గ్రామ ప్రజలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి దేశానికి ఉపయోగపడే విధంగా ఉన్నతమైనటువంటి స్థానాలకు ఎదగాలని చెప్పి ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మండలంలో ఆయా గ్రామాలలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థులు లకు శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అజేయ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మజీ ఉపసర్పంచ్ ఎండి మబ్బుల్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, అడ్లగట్ల ప్రేమ్, చెట్పల్లి నాగరాజ్, అవా శంకర్, సురకంటి రాజిరెడ్డి, పడాల వెంకటచారి, బాలసని మారుతి, బక్కురి నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి మే 01 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి, ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు. గురువారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇటీవల ఫలితాలు పొందిన మంథని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల, మైనారిటీ బాలికల గురుకుల కళాశాల 10వ తరగతి ఇంటర్ విద్యార్థులు కలిసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షమంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. మంథని లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 10వ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించిందని, అత్యుత్తమ మార్కులు సాధించిన ఎం అజయ్ కుమార్ 573, ఆర్ అభినవ్ 566, ఆర్ కౌశిక్ భార్గవ్ 563,పి .చందు 561,డి.శివ చరణ్ తేజ 558 మార్కులు విద్యార్థులను, ఫలితాలు రావడానికి కష్టపడ్డ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలురు (మంథని) 96% ఉత్తీర్ణతతో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు. జె, శ్రీనివాస్ యం పి సి 983 మార్కులు, జె సంతోష్ 963 అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, ఫలితాలు రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని లో ఉన్న బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 93% విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించారని , మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్మా జబీన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా – ప్రతినిధి( సాయన్న) మే 1 ( తెలంగాణ పత్రిక ) జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సిఎంఆర్ సరఫరాలో ప్రతీ మిల్లరూ గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇక నుంచి రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని కేటాయించాలంటే వారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తామన్న ఒప్పందం చేసుకుంటేనే వారికి ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, యాక్షన్ ప్యాడికి సంబంధించిన మిగిలిన మొత్తం వెంటనే డిపాజిట్ చేయాలని సూచించారు. రైస్ మిల్లులలో హమాలీల సంఖ్యను పెంచి మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సరఫరా చేసిన సిఎంఆర్, మిగిలిన ధాన్యం, రోజువారీగా తరలిస్తున్న లారీల వివరాలను రైస్ మిల్లుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు మిల్లుల్లో ధాన్యం నిల్వ, సామర్థ్యం, అన్లోడింగ్ పరిస్థితులు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, రోజువారీ నివేదికలు అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, ఎల్డిఎం రామ్ గోపాల్, పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

కొత్తగూడెం క్రైమ్ 01 మే( తెలంగాణ పత్రిక)మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందినటువంటి విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న బి.మౌనిక 564/600 మార్కులు సాధించి మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. బి .భానుప్రియ 562/600 మార్కులు సాధించి మండల స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు 45 మందికి గాను 45 మంది ఉత్తీర్ణులు అవ్వడమే కాకుండా 26 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించారు .15 మంది విద్యార్థులు 450 కి పైన మార్కులు సాధించారు. ముగ్గురు 400 మార్కుల సాధించారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.భాస్కర రావు జన విజ్ఞాన వేదిక స్టేట్ కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్ సమన్వయ మరియు ఉపాధ్యాయులు బి వీరేందర్, ఐ నవీన్, ప్రసాద్, మల్లన్న ,వీరిని అభినందించి సన్మానించారు.



## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...



కోనరావుపేట మే1 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులదన జనగణన నిర్ణయం చాలా గొప్ప విషయమని ఈ నిర్ణయంతో ప్రజలకు అనేక మేలులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జింక వెంకటి, దుర్గశంకర్,వేల్పుల తిరుపతి,చింతల పర్శా రాములు, పాక మహేష్, చల్ల జితేందర్ రెడ్డి, జలేందర్ యాదవ్,పొన్నం మహేష్, లంబ వేణు విజయ్ రాజేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ వైద్యాధికారిణి అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు



పెద్దపల్లి (ప్రతినిధి) మే 1 ( తెలంగాణ పత్రిక) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం లో విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించు చుండగా అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా వారి విధులకు అడ్డుపడడం ఆపై వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగులచే కేసు పెట్టించడం సమంజసం కాదని ఈ సంఘటనను జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి తీవ్రంగా ఖండిస్తున్నమని సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం డాక్టర్లు అందరు కలిసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

## గీసుకొండలో చలివేంద్రం ప్రారంభించిన మామునూరు ఏసిపి తిరుపతి గీసుకొండ సిఐ మహేందర్







పరకాల మే 01 (తెలంగాణపత్రిక) గీసుకొండ మండల కేంద్రంలో, బ్యాంక్ ప్రధానకూడలి వద్ద, గీసుకొండ గ్రామ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి గీత లక్ష్మీనారాయణ దంపతుల సౌజన్యంతో, స్థానికులు కత్తి హేమలత వెంకటేశ్వర్లు దంపతులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మామునూరు ఏసిపి తిరుపతి గీసుకొండ సిఐ మహేందర్ కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో స్థానికులు ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి,రజిత, పొగాకు కిష్టయ్య, రమ, ముల్క స్రవంతి,కోల రజని ,పసుల శివన్నారాయణ, దేవేందర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏసిపి తిరుపతి మాట్లాడుతూ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ ,తాను పుట్టిన గ్రామంలో చేపట్టిన వివిధ సేవాకార్యక్రమాలను తెలుసుకొని వారిని అభినందించారు.

## సమ్మర్ కోచింగ్ క్యాంపులను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ : 01(తెలంగాణ పత్రిక ప్రతినిది)డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కోదాడ కె ఆర్ ఆర్ కళాశాల మైదానంలో ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ కోదాడ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు సమ్మర్ క్యాంపులు దోహదపడతాయని కోదాడ కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత పీడీ వే నేపల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు లు అన్నారు. గురువారం కోదాడ కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో ఖేలో ఇండియా కబడ్డీ అకాడమీ కోదాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కబడ్డీ కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించి మాట్లాడారు. క్రీడాకారులు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోచ్ జాతీయ క్రీడాకారుడు నామ నరసింహారావు మాట్లాడుతూ కోదాడలో సమ్మర్ కబడ్డీ క్యాంప్ ఏర్పాటుకు అనుమతులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ సహకరించిన జిల్లా యువ జన క్రీడల అధికారి రామచంద్రరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## బి ఆర్ టి యు ఆధ్వర్యంలో

# ఘనంగా మే డే ఉత్సవాలు



కోదాడ: మే 01(తెలంగాణ పత్రిక ప్రతినిది)కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం అయిన బి ఆర్ టి యు ఆధ్వర్యంలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు, బి ఆర్ టి యు జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ నయీమ్ జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.1886 మే 1వ తారీఖునాడు అమెరికా నడిబొడ్డున చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేస్తున్న ర్యాలీ పై ఆనాటి ప్రభుత్వం పెట్టుబడి దారులతో కుమ్మక్కై నిర్దాక్షిణ్యంగా కార్మికులపై విచక్షనా రహితంగా కాల్పులు జరిపించి రక్తపుటేరులు పారించారు. అయినా సరే కార్మికులు పనిగంటలు తగ్గించాలని ఉద్యమాన్ని ఉదృతి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం దిగొచ్చి పనిగంటలు తగ్గించారు. ఈ పోరాటంలో అసువులు బాసిన కార్మిక అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే 1 వ తేదిన ప్రపంచ వ్యాప్తంగా కార్మికులందరూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు. అని మేడే విశిష్టత గురించి వివరించారు. గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో ఉన్న సంఘటిత అసంఘటిత కార్మికులకు అనేక విషయాలలో చేయూతనిస్తూ వారి భద్రతకు భరోసా కల్పించిందని ఆయన గుర్తు చేశారు. కార్మికులను కంటికి రెప్పలా కాచుకున్న ముఖ్యమంత్రిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతాడని ఆయన అన్నారు. ఇప్పుడే కాదు ఎప్పుడైనా కార్మికులకు అండగా ఉంటూ వారి తరపున ఎటువంటి పోరాటానికైనా బిఆర్ఎస్ పార్టీ బి ఆర్ టి యు అండగా ఉ ంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ పయిడిమర్రి సత్యబాబు, మాజీ కౌన్సిలర్స్ మేదర లలిత, మామిడి రామారావు, అలవాల వెంకట్, షేక్ సాధిక్, సంపెట ఉపేందర్ గౌడ్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, లారీ వర్కర్స్ యూనియన్ నాయకుడు మునిర్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, చల్లా ప్రకాష్, కర్ల సుందర్ బాబు, షేక్ అబ్బు బకర్, షేక్ ఆరీఫ్, చలిగంటి వెంకట్, బొజ్జా గోపి, దొంగరి శ్రీను, కాసాని మల్లయ్య గౌడ్, చీమ శ్రీనివాసరావు, గంధం శ్రీనివాస్, పొదిల క్రాంతి, భవన నిర్మాణ కార్మిక నాయకుడు చింతల లింగయ్య, పెయింటింగ్ వర్కర్ యూనియన్ నాయకులు కర్ల నరసయ్య, జానీ, డోర్ పాలీష్ వర్కర్స్ నాయకులు రఫీ, సిలివేరు నర్సయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుడు షేక్ సలీమ్, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు సిహెచ్.బుచ్చారావు, మండల బి ఆర్ టి యు నాయకుడు కోళ్ళూరి వెంకట్, కుడుముల సైదులు, ఆనందం వెంకటరావు, పంది లక్ష్మయ్య, షేక్ నాగుల్ మీరా మువ్వా గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా టి వి ఆర్ ఎస్ లిజండా ఆవిష్కరణ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ముదిగొండలి రాంబాబు



తెలంగాణ పత్రిక దమ్మపేట మే 1 ఈరోజు అశ్వారావుపేట మండల కేంద్రంలో బుక్కురి బుచ్చిబాబు అధ్యక్షతన ఆధ్వర్యంలో మేడే సందర్భంగా టీవీ ఆర్ఎస మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు ముదిగొండ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ మే డే అనేది కార్మికుల పండుగ అని కార్మిక కర్శిక కష్టజీవుల బానిస సంఖ్యలను తెగిన రోజని ఇది అందరూ కార్మికులు జరుపుకోవాలని పండుగ అని అన్నారు అదేవిధంగా ఈరోజు అశ్వారావుపేట మండలం రజకులు మేడే జెండా ఆవిష్కరణకు వచ్చి కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు అని ఆనాడు చాకలి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పని చేశారని ఆమె స్ఫూర్తి యావత్ రజకులు అనుసరించాలని రజకులందరు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం వెంటనే 50 సంవత్సరాల ప్రతి రజకుడికి పెన్షన్ విధానాన్ని మంజూరు చేయాలని రజకులు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వం 6గ్యారంటీ పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంద్రమ్మ ఇలు రాజీవ్ యువశక్తి పథకంలో రజక జనాభా దామాషా ప్రకారం పథకాలు రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గాడి చర్ల శ్రీను ,తలుపుల నాగేశ్వరరావు, గుమ్మడి ఆదినారాయణ , అలాంటి రామ్ సాయి, బండి కృష్ణ , బండి రాము , గాడిచర్ల వెంకటేశ్వర్లు , రాయల కృష్ణ , సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు ఇట్లు -:అశ్వారావుపేట మండల అధ్యక్షులు బుక్కురీ బుజ్జిబాబు మరియు మండల కమిటీ 9542180167

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### -ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం

### -వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 01 తెలంగాణ పత్రిక: శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, మే 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు.

సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

## భారత దేశ కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం



- బీజేపీ యువ నాయకులు బోల్లం దివాకర్ గౌడ్ఊరుకొండ మే 01 (తెలంగాణ పత్రిక ) స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన పార్టీ కాంగ్రెస్. వారు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు.అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు.అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారు.బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు. 60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు. 2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని. మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుందని. ఇది హర్షణీయం అని. ఓబీసీలకు గొప్ప గుర్తింపు.రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి అని. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము.మోదీకి మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ మరియు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉ ంటుందని బుధవారం జరిగిన కేబినెట్ మీటింగ్ లోని నిర్ణయం నిరూపించింది అని బీజేపీ యువ నాయకులు దివాకర్ గౌడ్ తెలిపారు.

## భవనంపై నుంచి దూకి వివాహిత ఆత్మహత్య

కామారెడ్డి ,మే 1,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో భవనంపై నుంచి దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పూజిత(20) కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో నివాసముంటోంది. ఏడు నెలల క్రితం సాయికుమార్?తో పూజితకు వివాహం కాగా పెళ్లైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. భర్త వేధింపులు భరించలేక పూజిత ఆత్మహత్య చేసుకుందని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్?కు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.”

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక ):తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన న్యూ పోర్టల్ భూ భారతి అవగాహన సదస్సులో భాగంగా తలకొండపల్లి మండల కేంద్రానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ని , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని ఠాకూర్ బాలాజీ సింగ్ ని మర్యాదపూర్వకంగా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ కలవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ నారాయణ రెడ్డి ఎల్ఈడి స్క్రీన్ లో డిస్ప్లే చేస్తూ ప్రజలకు వివరంగా భూభారతి పోర్టల్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, ఎంఆర్ఓ, ఎంపీడీవో, అగ్రికల్చర్, హెల్త్, ఎంఎంఎస్, డిపార్ట్మెంట్స్ ఏఎంసి ఫ్యాక్స్ చైర్మన్ డైరెక్టర్స్ తలకొండపల్లి మండల నాయకులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో దరఖాస్తు స్వీకరణ




కోటగిరి తెలంగాణ పత్రిక మే 1. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలుర )నిజామాబాద్ జిల్లా కోటగిరిలో 2025- 26 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ లో ఎంపీసీ బైపిసి మొదటి సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియంలో అర్హులైన మైనార్టీ, మైనార్టీయేతర అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సూచించారు.

## జిల్లా వైద్యాధికారిణి అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు



పెద్దపల్లి (ప్రతినిధి) మే 1 ( తెలంగాణ పత్రిక) స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం లో విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించు చుండగా అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా వారి విధులకు అడ్డుపడడం ఆపై వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగులచే కేసు పెట్టించడం సమంజసం కాదని ఈ సంఘటనను జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి తీవ్రంగా ఖండిస్తున్నమని సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. అనంతరం డాక్టర్లు అందరు కలిసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.



# చిన్నకోదూరు మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు

చిన్నకోదూరు, మే 01, (తెలంగాణ పత్రిక): మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చిన్నకోదూరు మండల కేంద్రంలో గురువారం కార్మిక దినోత్సవాన్ని హమాలీ కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో హమాలి కార్మికులు కలిసికట్టుగా ర్యాలీగా వెళ్లి మార్కెట్ యార్డ్ వద్దకు చేరుకొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికులు మాట్లాడుతూ 139 సంవత్సరాలకు పూర్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి వెట్టి చాకిరి చేపిస్తున్న సమయంలో కడుపు మండిన కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం సమ్మె చేస్తే సమ్మె చేస్తున్న కార్మిక వర్గంపై ఆనాటి ప్రభుత్వాలు కాల్పులు జరిపి 8 మంది కార్మికులను చంపిందన్నారు. చికాగో అమరవీరుల అమరత్వంతో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఆగ్రహ జ్వాలలతో 8 గంటల పని దినంకై నినదించి పోరాడారన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు భయపడిన ప్రభుత్వాలు



యాజమాన్యాలు కార్మికులకు 8 గంటల పని దినం, కొన్ని హక్కులు సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు హమాలీ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు 8 మంది ఎంపిక ...

## - జిల్లా తరపున రాష్ట్ర పోటీలలో ఆడనున్న గట్లమల్యాల విద్యార్థులు

నంగునూరు, మే 01(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఏప్రిల్ 26 వ తేదీన జడ్పీహెచ్ఎస్ గట్లమల్యాలో జరిగిన జూనియర్ సాఫ్ట్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో వీరిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన వారిలో బి.ఈశ్వరి, ఎం.వైష్ణవి, ఎస్.కిరణ్మి, బి.షణ్ముఖ ప్రియ, డి.అను, బి.అశ్విని, బి.హరిణి ప్రియ, బి.అఖిల అనే విద్యార్థినులు ఉన్నారు. వీరితో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల టీంకు ఎంపికైన క్రీడాకారులకు 26 వ తేదీ నుంచి మే 1 వ తేదీ వరకు గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రమేశ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గట్లమల్యాల ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల




రాజ్ కుమార్ ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సాఫ్ట్ బాల్ క్రీడలో మెళకువలు నేర్పించారు. వీరు ఈ నెల 2 వ తేదీ నుండి 4వ తేదీ వరకు జగిత్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా తరపున బాలికల జట్టులో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. రమేశ్ తెలియజేశారు. రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ దర్శనాల రాజకుమార్ ను ఉపాధ్యాయ బృందంతో పాటు ఆప్ కమిటీ చైర్మన్, గ్రామస్తులు అభినందించారు.

# కార్మికుల శ్రమ, కృషి మరువలేనివి..

## - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్.

హుస్నాబాద్ ప్రతినిధి, మే 01 (తెలంగాణ పత్రిక)దేశ అభివృద్ధిలో కార్మికుల సేవలు, శ్రమ,ఫలితం మరువలేనిదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్ అన్నారు గురువారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని సిపిఐ అనభేరి భవన్ లో జెండా ఎగరవేసి కార్మికుల ఐక్యతను చాటారు. అనంతరం మాట్లాడుతూ నేటి కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని కార్మికులకు సరైన వసతులు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం కావడం జరుగుతుందని ఆయన అన్నారు.అనంతరహుస్నాబాద్ మండలం గాంధీనగర్ లో మేడే జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగీర్ సత్య నారాయణ,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు



కొయ్యడ కొమురయ్య,ఎగ్గోజు సుదర్శన్ చారి,గూడ పద్మ,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పోదిల కుమారస్వామి,కాల్వల ఎల్లయ్య,వంగోజు భాస్కరాచారి,పోదిల కనకస్వామి,ఎండి అక్బర్,గడిపె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కులగణనచారిత్రాత్మకనిర్ణయం రాజకీయాలకు అతీతంగా మద్దతివ్వండి...

## - ఇది మోదీ సర్కార్ ఘనతే.. రాష్ట్ర ప్రభుత్వ సర్వే అంతా తప్పుల తడక.
## - లక్ష్మీదేవి పల్లి. మండలం బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్.

కొత్తగూడెం ఆర్సి మే 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కులగణనను చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు దీనికి సహకరించాలని వారు విజప్తి చేశారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా జనాభా వివరాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరుగుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు వ్యతిరేకి అని, ఆ పార్టీ ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన



సర్వే తప్పుల తడక అని ఆరోపించారు. కేంద్రం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు గాంధీ నాయక్ చెప్పారు. దేశంలో కొన్ని ఏళ్ల తర్వాత మోదీ ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం పారదర్శక పాలనకు నిదర్శనమని గాంధీ కొనియాడారు. దేశాన్ని 48 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదని పార్లమెంట్ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు విమర్శించారు. బీజేపీ 2014లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసిందని, కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 గురు మైనారిటీలకు స్థానం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో. గోవిందా చారి. కవిత. ధనలక్ష్మి. పారపర్తి వెంకన్న .నవీన్ కుమార్ అరుణ. కళాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి.రావు ట్రస్ట్ అర్హత పరీక్షకు బారి స్పందన

సిరిసిల్ల, మే 01,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో రంగినేని మోహన్ రావు చారిటబుల్ ట్రస్ట్ అవరాణలో ఆర్.జి.రావు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ బొంత దామోదర్ , బొంత నర్సింగ రావు ఇతర ట్రస్ట్ సభ్యుల ఆదేశాల మేరకు వారు నిర్వహిస్తున్న ట్రస్ట్ కాలేజీ లో ఉచిత రెండు సంవత్సరాలు ఇంటర్ తో పాటు ఐఐటీ శిక్షణ కొరకు అడ్మిషన్ అర్హత పరీక్ష కు 500 మంది విద్యార్థులు హాజరయ్యారు.మొదటి బ్యాచ్ లో 10 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు అని కాలేజీ ఇంచార్జి దినేష్ తెలిపారు. వారు మాట్లాడుతూ ట్రస్ట్ పరీక్ష లో అర్హత సాధించిన వారికి వారి ఆర్థిక పరిస్థితి లు చూసి వారికి 2 సంవత్సరాల పాటు ఉచిత విద్యను అందిస్తాము అని తెలిపారు.ఈ రోజు జరిగిన కార్యక్రమంలో రంగినేని ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు , ఆర్.జి.రావు ట్రస్ట్ మేనేజర్ రాజేష్, ట్రస్ట్ కాలేజీ ఇంచార్జి దినేష్, అధ్యాపకులు సాలవుద్దీన్, శంకర్, విష్ణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.





# 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం...

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా, ఎంసీపీఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో, ఘనంగా" మేడే" దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం వీధి, బస్టాండ్ సెంటర్ చంద్రు గూడెం ఏపూరు, మచ్చర్ల, సీతానగరం, గ్రామాలలో పార్టీ జెండాలను మండల కార్యదర్శి బంధాల వీరస్వామి, టౌన్ కార్యదర్శి తాడం నరసయ్య, ఈసం రామయ్య, కటకం బుచ్చిరామయ్య, గుండ గాని సత్తయ్య , ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నూకల ఉపేందర్, ఎం సిపిఐ (యు) మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. వేలాదిమంది రక్తం చిందించి, ఎనిమిది గంటల పని దినాలు అమలుకు సామ్రాజ్యవాద శక్తుల మెడలు వంచి, తమ హక్కులను సాధించుకున్న రోజు ప్రపంచ కార్మిక దినంగా ప్రపంచ దేశాలలో, కార్మిక విజయోత్సవ దినంగా పండగ జరుపుకోవడం. ఈ "మేడే "కష్టజీవులకు నిజమైన పండుగ రోజు అని గుర్తు చేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు, కార్మిక వర్గాలు, ఉద్యోగ వర్గాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న, అనేక హక్కులను చట్టాలను కాలరాసేందుకు అవసరమైన విధానాలన్నీ పాటిస్తూ, కనీస వేతనాలు ఉద్యోగ భద్రత, పని గంటల సమయాలను పాలకవర్గాలు తమ





చెప్పు చేతుల్లో పెట్టుకొని, చట్టాలను తుంగలో తొక్కుతున్నారని వీటికి తోడుగా ప్రపంచీకరణ నయా ఉదారవాద ఆర్థిక విధానాలను అమలు చేయడం. దీని ఫలితంగా సామ్రాజ్యవాద దేశాలన్నీ ఆర్థిక సంక్షోభంలో కు రుకపోతున్నాయని, అనేక పెట్టుబడి దారుల దేశాలలో వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పేద మధ్యతరగతి వర్గాలు నిరసనలు చేయడం జరుగుతుందని, కార్మికులు మన దేశంలో కూడా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండారి సత్యం, పిట్టల నవీన్,ఓర్సు సురేందర్, బండి శ్రీను, ఏ. రమేష్, కె. రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన జిల్లా విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్

సిరిసిల్ల, మే01,(తెలంగాణ పత్రిక) పదో తరగతి ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపగా, వారిని కలెక్టర్ అభినందించారు. పదో తరగతి ఫలితాలు బుధవారం వెలువడగా, జిల్లాకు చెందిన వివిధ విద్యాలయాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపగా, వారిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, సన్మానించారు అలాగే జిల్లా నుంచి పీ వర్షిణి 591/600 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలువగా, కలెక్టర్ అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆయా విద్యాలయాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.





# కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు

కుకునూరుపల్లి, మే 01,(తెలంగాణ పత్రిక): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో గురువారం మేడే (కార్మిక) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్మికులు అందరు ర్యాలీగా బస్టాండ్ వద్దకు చేరుకొని, జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కుకునూరుపల్లి మండల భవన నిర్మాణ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య మాట్లాడుతూ కార్మికుల యొక్క ఐక్యత, కార్మికుల యొక్క శ్రమ ఉన్నతమైనవని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల సానుకూల దృక్పథముతో ఉండి వారి సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రమ దోపిడీ లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులందరిని ఏకం చేసి ప్రపంచవ్యాప్తంగా మే డే వేడుకలను జరుపుకోవడం జరుగుంతుందన్నారు. సఫాయి కార్మికులందరికి భవన నిర్మాణ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, సిఐటియు నాయకులు అమ్ముల బాల నర్సయ్య, బోగి సాయి కుమార్, కార్మిక సంఘం నాయకులు కాగిత నాగులు, ఇండ్ల రాములు, రాచకొండ కనకయ్య, శ్రీను, ఈగ తిరుపతి, మలగల ముత్తయ్య, మలగల బాలనర్సు, అన్నోళ్ల నర్సయ్య, ఈగ శంకరయ్య, గొడుగు బాబు, వెంకటమ్మ, రాజవ్వ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి...

## -ఎఐటియుసి

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మే 01 (తెలంగాణ పత్రిక):-ఎ ఐ టి యు సి తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమితి ఆధ్వర్యంలో యంజాల్ ఎక్స్ రోడ్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి.శివకుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) 1886లో అమెరికాలోని చికాగోలో ఆవిర్భవించిందనీ,ఎన్నో ఉద్యమాల పోరాటాల ద్వారా,కార్మికుల రక్తం నుండి పుట్టిన ఎర్ర జెండా ఇప్పటికి 139 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు.1920లో మొట్టమొదటిసారిగా భారతదేశంలో మే డే ను నిర్వహించడం జరిగిందని,అప్పటినుండి 106 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ఎ ఐ టి యు సి కార్మికుల హక్కుల కోసం,కనీస వేతనాల కోసం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.బిజెపి ప్రభుత్వం కార్మికులు కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కుతూ ఆ కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన విమర్శించారు.కార్మిక శక్తులన్నీ ఏకమై తీవ్ర స్థాయిలో ఉద్యమించి కార్మిక హక్కులను సాధించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని తెలిపారు.ప్రతి సంవత్సరం ఇదేవిధంగా



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని,ఏఐటియుసి నాయకులు, కార్మికులు ఐక్యతతో కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని ఆయన అన్నారు.కనీస వేతనాలు చట్టం ప్రకారం కార్మికులకు 26 వేల జీతాన్ని అమలు చేయాలని,కార్పొరేట్ కంపెనీలు 10 గంటలకు పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించాలని,కార్మిక కుటుంబాలకు బీమా సౌకర్యాలు కల్పించాలని,పిఎఫ్,ఈఎస్ఐ నీ ప్రతి కార్మికునికి అమలయ్యేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎ ఐ టి యు సి ఆటో,యూనియన్ నాయకులు యాదగిరి మల్లేష్,ఆనంద్,రాఘవేందర్,చెక్క యాదగిరి,బి ఓ సి నాయకులు పిల్లి కృష్ణ,సుందరమ్మ,సురేషు,భాస్కర్,రాములు కోటియా నాయక్,జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కండి...

# మల్లారెడ్డిపల్లిలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 1. వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో యువజన క్రీడాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం జరిగింది. కోచ్ కర్రె నాని యాదవ్ మాట్లాడుతూ... మే 1 నుండి మే 31 వరకు మల్లారెడ్డిపల్లి పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు క్రీడా శిక్షణ కొనసాగుతుంది ఆసక్తి గల 14 సంవత్సరాలు లోపు బాలురు బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# వెల్వర్తి గ్రామంలో, జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ

**- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం.**
**- మండల పార్టీ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో.**
**- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 1.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని. వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, గ్రామ శాఖ అధ్యక్షులు,ఉక్కుర్తి స్వామి,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో వెల్వర్తి గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఎక్స్ ఎంపీటీసీ ఎడవెల్లి యాదగిరి సత్తమ్మ, బత్తేపు అంజయ్య కలుకూరి చంద్రయ్య చెవ్వ నాగరాజు హరికృష్ణ ఉపేందర్ సైదులు సీనియర్ నాయకులు, విక్రమ్ వెంకటేశం సిహెచ్ ఎల్లయ్య బూడిద బిక్షం ఉపేందర్ పిట్టల గణేష్ శివ వెంకటేశం ఎడవల్లి నరసింహ ఎడవల్లి మల్లేశం పిట్టల లక్ష్మయ్య మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి



సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగెలగూడెం కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త బరిగేల ప్రవీణ్ కుమార్ వయస్సు 30 సంవత్సరలు గత వారం రోజుల క్రితం హఠాత్తుగా మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న నాఫ్కబ్ చైర్మన్ కరీంనగర్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మరణించిన రోజున వచ్చి అంత్యక్రియలో పాల్గొన్నారు ఆ ఇంటికి పెద్దదిక్కు ప్రవీణ్ మరణించడంతో భార్య భవాని కూతురు అద్విత 5 సంవత్సరాలు తల్లి పుష్పలత దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రవీందర్ రావు వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందజేయాలని ముందు వచ్చారు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలపగా వారు బాధిత కుటుంబ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందించడం జరిగింది భవిష్యత్తులో వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని వారు తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో. గంభీరావుపేట మాజీ ఎంపిటిసి సభ్యులు ఏగదండి స్వామి. సీనియర్ పార్టీ నాయకులు గ్యార దేవరాజ్ బార ధనరాజ్ ఎల్లవ్వ ఎర్రోళ్ల బాల ఎల్లయ్య పిట్ల శ్రీధర్ ఎగదండి అర్జున్ బండ రాజు సాయిలు తదితరులు ఉన్నారు

# సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రామికవర్గాన్ని రక్షించేది 'ఎర్ర జెండానే'...

**- ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ 'మేడే'**
**- చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక, కర్షకులు రాజ్యాధికారంకోసం పోరాడాలి**
**- కమ్యూనిస్టులు బలపడితేనే పేదవర్గాలకు న్యాయం**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**- కొత్తగూడెంలో రెపరెపలాడిన 'అరుణ పతాక'**
**- సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు**
**- అరుణమయమైన కొత్తగూడెం పురవీధుల**
**- 283 కేంద్రాల్లో ఎగిరిన ఎర్రజెండా**





కొత్తగూడెం టౌన్ మే 1( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



కోదాడ: మే 01(తెలంగాణ పత్రిక ప్రతినిది) నిత్యజీవితం లో శ్రమించే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను అమలు చేస్తున్నాయని. వాటి గురించి కార్మికులు అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం కోదాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికుల పని గంటలు, వేతనాలు వంటి అంశాలపై పలు చట్టాలు ఉన్నాయన్నారు. కార్మిక చట్టాల గురించి అవగాహన పెంచుకొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, చలం, హుస్సేన్, ధనలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు వేజెల్ల రంగారావు, గట్ల నరసింహారావు, రాజన్న, మందా వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోర్టు సిబ్బంది పలువురు కార్మికులు పాల్గొన్నారు

# మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి సిద్ధం కావాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**
**- కొత్తగూడెంలో ఘనంగా మేడే దినోత్సవం**





కొత్తగూడెం టౌన్ మే 1( తెలంగాణ పత్రిక)మేడే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.నూట ముప్పై తొమ్మిదవ మే డే సందర్భంగా కొత్తగూడెంలో మేడే కార్యక్రమాలలో పాల్గొని జండా ఆవిష్కరణ చేసి ప్రసంగించారు.సిపిఎం జిల్లా కార్యాలయంలో అరుణ పతాకాన్ని మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని నూట ముప్పై తొమ్మిది సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం, అలాగే ఏడుగురు అమరవీరులు బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని ఆయన తెలియజేశారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి చికాకు అమరవీరుల పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పాలక ప్రభుత్వాలు మే డే స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని ఆయన విమర్శించారు. ఒకవైపు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో కార్మికుల శ్రమ తగ్గాలి కానీ దానికి విరుద్ధంగా కార్మికులను తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల సంఖ్యను తగ్గించి తక్కువ మంది పై అదనపు భారం మోపుతున్నారని శ్రమకు తగ్గ వేతనం కూడా లభించడం లేదని పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న నిరుద్యోగ సైన్యం అరకొర వేతనాల కోసం కూడా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడుదారి సమాజం కార్మికుల నా ఐక్యం కాకుండా యూనియన్లు పెట్టుకునే హక్కుని కాలరాస్తూ సమ్మె హక్కుని కాలరాస్తూ నియంతృత్వం అవలంబిస్తుందని కార్మికులను శ్రమ దోపిడీ చేస్తుందని ఆయన ఆరోపించారు. పాలకవర్గాలు శ్రామిక వర్గాన్ని ఐక్యం కాకుండా కులం మతం పేరుతో విచ్ఛిన్నం చేస్తూ తమ దోపిడీ విధానాన్ని కొనసాగిస్తున్నారని ఇది కార్మిక వర్గం పసిగట్టి తిరగబడాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన తెలియజేశారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చి కార్మిక వర్గంపై తీవ్రమైన పనిభారాన్ని పెంచుతుందని ఆరోపించారు. ఏ కార్మిక వర్గం అయితే తమకు పద్దెనిమిది గంటల పని విధానం వద్దని పోరాటం చేశారు అదే కార్మిక వర్గంపై నేడు మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని రుద్దుతోందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక మైత్రితో ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆ పోరాటంలో భాగమే మే 20వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రపంచీకరణ నేపథ్యంలో పని భారం పెరుగుతోంది. టెక్నాలజీ పెరిగింది. దీన్ని ఉపయోగించుకుంటూ కార్మికులను ఉద్యోగాల్లోంచి తొలగిస్తున్నారనీ ,కాంట్రాక్టు కార్మికులు పెరిగారనీ, ఉపాధి కరువై నిరుద్యోగులవుతున్నారనీ అన్నారు. అభద్రతాభావం పెరిగిందనీ,పనిగంటలు, సమ్మె చేసే హక్కు పెన్షన్ తదితర హక్కుల్ని తొలగిస్తున్నాయనీ ఆరోపించారు. అమర వీరుల త్యాగాలు వృధా పోకుండా కార్మికులు తమ హక్కులు కోసం పోరాటం చేస్తున్నారనీ ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా కరోనా ముసుగులో సరళీకరణ విధానాలు కొనసాగిస్తూ , పనిచేస్తున్నాయి ఇవన్నీ అమెరికాలాంటి సంపన్న దేశాల కోసం అమలు చేస్తున్నవే అందుకే అన్ని దేశాల్లోని కార్మికులు, ఉద్యోగులు "ఉపాధి రహిత అభివృద్ధి" పేరిట జరిగే సంస్కరణలను వ్యతిరేకిస్తూ 'మేడే' స్ఫూర్తితో ఐక్య పోరాటాలను నడపాల్సిన అవసరం ఉందనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ నాయకులు కే సమ్మయ్య కేహెచ్ ప్రసాద్ నాగకృష్ణ రాజారావు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ అమర్ సింగ్ ఇందిరా వాణి సక్రం రామ్ చరణ్ బాలకృష్ణ విజయలక్ష్మి రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక అందజేత



**- గంభీరావుపేట ఆక్స్ ఫర్డ్ ఉన్నత పాఠశాలలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ ఉన్నత పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి వారికి అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఇంక మంచి ఫలితాలు సాధిస్తూ క్రమశిక్షణతో తల్లిదండ్రులకు గురువులకు మనం పుట్టి పెరిగిన గడ్డకి మంచి పేరు తీస్సుకురావాల్సిందిగా తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి సిద్ధం కావాలి

**- సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**
**- కొత్తగూడెంలో ఘనంగా మేడే దినోత్సవం**



కొత్తగూడెం టౌన్ మే 1( తెలంగాణ పత్రిక)మేడే స్ఫూర్తితో పన్నెండు గంటల పని విధానం రద్దుకై మరో చికాగో పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు పిలుపునిచ్చారు.నూట ముప్పై తొమ్మిదవ మే డే సందర్భంగా కొత్తగూడెంలో కూలిలైన్,పాత కొత్తగూడెం ప్రగతి నగర్ లలో మేడే కార్యక్రమాలలో పాల్గొని జండా ఆవిష్కరణ చేసారు.ఆయన మాట్లాడుతూ పద్దెనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కావాలని నూట ముప్పై తొమ్మిది సంవత్సరాల క్రితం అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చేసిన గొప్ప పోరాటం, అలాగే ఏడుగురు అమరవీరులు బలిదానం ఫలితంగా నేటి కార్మిక వర్గానికి హక్కులు చట్టాలు సాధించబడ్డాయని ఆయన తెలియజేశారు. నేడు కార్మికులు సాధించుకున్న హక్కులు నాటి చికాకు అమరవీరుల పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత పాలక ప్రభుత్వాలు మే డే స్ఫూర్తికి విగాథం కలిగిస్తూ కార్మికులపై పని భారాన్ని మోపుతున్నారని ఆయన విమర్శించారు. ఒకవైపు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న క్రమంలో కార్మికుల శ్రమ తగ్గాలి కానీ దానికి విరుద్ధంగా కార్మికులను తగ్గిస్తున్నారని ఆయన ఆరోపించారు. కార్మికుల సంఖ్యను తగ్గించి తక్కువ మంది పై అదనపు భారం మోపుతున్నారని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వట్లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తూ నాలుగు లేబర్ కోళ్లు తీసుకొచ్చి కార్మిక వర్గంపై తీవ్రమైన పనిభారాన్ని పెంచుతుందని ఆరోపించారు. ఏ కార్మిక వర్గం అయితే తమకు 18 గంటల పని విధానం వద్దని పోరాటం చేశారు అదే కార్మిక వర్గంపై నేడు మోడీ ప్రభుత్వం పన్నెండు గంటల పని విధానాన్ని రుద్దుతోందని ఆయన విమర్శించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆ పోరాటంలో భాగమే మే 20వ తేదీన జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు సందకూరు లక్ష్మి టౌన్ కమిటీ సభ్యులు ఆవుల శ్రీరాములు ఆలేటి శ్రీను నాగకృష్ణ లింగయ్య రామ్ చరణ్ ముత్తేష్ పవన్ షాహేబీ తదితరులు పాల్గొన్నారు

# బాబు జాగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల ప్రత్యేక శిబిరం





**- రైతులు పిచికారి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యొక్క ప్రారంభోత్సవ వేడుకలు గ్రామంలోని కాపు సంఘం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి . పి.లక్ష్మీ రాజం, మాట్లాడుతూ , ఈ సేవ పథకంలో భాగంగా ప్రతి యొక్క విద్యార్థి తమ వంతు సేవ ఈ గ్రామానికి అందించాలి అని తెలిపారు. తర్వాత కళాశాల అసోసియేట్ డీన్ డా. కె. పి.సునీత దేవి, మాట్లాడుతూ ఈ ప్రత్యేక శిబిరం ఏడు రోజుల పాటు గ్రామంలో నిర్వహిస్తారని,ఇందులో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. శిశు సంక్షేమ అధికారిని రోజా, మాట్లాడుతూ, శిశు మరియు గర్భిణీ స్త్రీల సంక్షేమ, బాల రక్షణ, వయోవ్యాధుల సంక్షేమం గురించి తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారిని ప్రణిత, మాట్లాడుతూ, వారి అనుభవాలు మరియు రైతులతో మార్పు గురించి తెలిపారు. మే డే సందర్భంగా పరిశుద్ధ కార్మికులు కట్ట దుర్గయ్య , కట్ట చంద్రయ్య, నాగి అంజయ్య, మరియు కొనగంటి రాజయ్యలను, సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారులు లక్ష్మీరాజం,రోజా,అసోసియేట్ డీన్ డా.సునీత దేవి, ఏఓ ప్రణీత, పిఏసిఎస్ అధ్యక్షులు గుడి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. టి అరుణ్ బాబు,డా. పి మాధవి,విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.మొదటి రోజు కార్యక్రమం నేపథ్యంలో విద్యార్థులు అందరూ కలిసి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించడంతో పాటు సస్య రక్షణ చర్యలో భాగంగా పిచికారి చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు గ్రామస్థులకు రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

# సాయిబాబా ఆలయానికి విరాళం..

**- మొదటి జీతాన్ని అందించిన సూరెడ్డి సంజనా రెడ్డి**



పినపాక, మే 1(తెలంగాణ పత్రిక)పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామానికి చెందిన సూరెడ్డి సుజాత, తిరుపతి రెడ్డి (బుల్లి రెడ్డి) ల కుమార్తె సూరెడ్డి సంజనా రెడ్డి ఉన్నత ఉద్యోగం సాధించడంతో తన మొదటి జీతాన్ని 1,55,652 రూపాయలను సాయిబాబా గుడికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సూరెడ్డి దంపతులను శాలువాతో సన్మానించారు. గ్రామ విద్యార్థిని ఉన్నత ఉద్యోగం సాధించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొండ తిరుపతిరెడ్డి, మాలపాటి రామిరెడ్డి, శిరసాని రాంబాబు, ఆలయ పూజారి అంబడిపూడి ప్రసాద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిపాక గ్రామంలో, జై బాపు, జై భీమ్, జై సమ్మిధన్, కార్యక్రమం నిర్వహణ...

**- ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం మండల పార్టీ నాయకుల సమక్షంలో,**
**- భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడు కాపాడుకోవాలి.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 1.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని. కెర్చుపల్లి , మొగిలి పాక, వెల్వర్తి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమీదాన్,కార్యక్రమం మండల పార్టీ నాయకుల మరియు మొగిలి పాక కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య,సమక్షం లో. గాంధీజీ విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మీడియా ద్వారా మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మనము కాపాడుకోవాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని రాజ్యాంగ నియమాలను రాజ్యాంగ సంస్కరణలను, మార్చాలని ప్రయత్నిస్తుందని, దీనిని దేశ ప్రజలు బడుగు బలహీన వర్గాల వారు అందరూ కలిసికట్టుగా ఎదిరించాలని,మండల నాయకులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తూ కోరినారు,ఈ కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ శాఖ కమిటీ సభ్యులు యూత్ సభ్యులు, ముద్దసాని రఘుపతి రెడ్డి ముద్దసాని జయసింహారెడ్డి యాస అంజిరెడ్డి మొగిలిపాక పాపయ్య మొగిలిపాక నరసింహ నరేందర్ చారి నిషాకారెడ్డి యాదవ సంఘం అధ్యక్షులు మర్ల మచ్చగిరి, ఎం స్వామి మచ్చ ఏడుకొండలు జడిగే నరసింహ మొగిలి పాక హైదర్ లాల్ మరియు మండల నాయకులు గరిసె రవి చెరుకు శివయ్య గౌడ్ సహదేవు బోల్ల శీను మామిడి సత్తిరెడ్డి ఈతాప రాములు కాసుల వెంకన్న పాల్సం సతీష్ గౌడ్ కొండూరు సాయి సిలుముల సత్తిరెడ్డి మండల నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**- టి యు సి ఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు పిలుపు**



పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- మే 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో, దేశంలో మోడీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి, కార్మికులను కట్టు బానిసలను చేయడం సరైంది కాదని, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు అన్నారు. ఇలాంటి వ్యతిరేక విధానాలను తీసుకువస్తున్న ప్రభుత్వాలను గద్దె దించే విధంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎనిమిది గంటల పని దినం కొనసాగించే విధంగానే, కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడ, ఓటాయి, గుంజేడు గ్రామాలలో టీ యు సి ఐ అధ్వర్యంలో ఘనంగా మేడే 139 వ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా నాయకులు కంగాల పాపన్న, జితేందర్, చిర్రబోయిన పాపన్న, కిరణ్, పెండ్యాల సారంగం, గట్టి రాములు, కట్టమల్లు, మండల రాంచందర్, సోమిరెడ్డి, సైదులు, బుగ్గల కొమరయ్య, ల్యాదల్ల సోమ నరసయ్య, భూక్యా సురేష్, వల్లేపు రమేష్, మొరలి, నాగరాజ్, చంద్ర మొగిలి, మచ్చ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాపాడాలి కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు..





**- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1( తెలంగాణ పత్రిక)అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో "అంకిత ఎన్జీవో టీం" వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, అనంతరం అంకిత ఎన్జీవో టీం తరపున కార్మికులకు ఐడి కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రామిక, కర్షక, కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని తెలిపారు చారిత్రాత్మక మే డే ఆవిర్భావ నేపథ్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకుని మేడేస్ఫూర్తితో శ్రామికుల హక్కులను కాపాడుతూ వారి జీవన భద్రతకు భరోసాను పెంచాయన్నారు.ఈ కార్యక్రమంలో అంకిత ఎన్జీవోస్ టీం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ బ్రహ్మం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిహార్ అహ్మెద్,సి ఎస్ సి కోఆర్డినేటర్ గణేష్ భారతీయ జనతా పార్టీ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, సురేష్ కుమార్, భాను, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# 139 వ మే డే సందర్భంగా తండ్రి స్తూపం వద్ద జెండా ఆవిష్కరించిన తనయుడు..



మందమర్రి టౌన్ మే01 (తెలంగాణ పత్రిక) మందమర్రి లో ని హెచ్.పీ గ్యాస్ గోదాం దగ్గరలో గల తన తండ్రి స్తూపం వద్ద, పూలమాలవేసి జెండా ఆవిష్కరించిన మోట పలుకుల మహేందర్, అనంతరం మహేందర్,మాట్లాడుతూ, తన తండ్రి గతంలో ఏ ఐ టి యు సి సెంట్రల్,వైస్ ప్రెసిడెంట్,గా కేకే 5 గని లో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తూ గుండెపోటు తో మరణించడం జరిగిందని వారసత్వంగా తండ్రి ఉద్యోగాన్ని చేస్తున్న మహేందర్, అర్జీ టు ఏరియా ఓసిపి 3,ప్రాజెక్ట్ లో ఈ పి ఆపరేటర్,గా విధులు నిర్వహిస్తున్నాడు ఏ ఐ టి యుసి లో ఫిట్ సెక్రటరీగా చేస్తున్నాడు తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న మహేందర్, ప్రతి సంవత్సరము మేడే రోజున మందమర్రిలో గల తండ్రి స్తూపం వద్దకు వచ్చి పూలమాలవేసి జెండా ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు

# దోపిడీ నిర్మూలనకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి

**- మే డే వేడుకల్లో టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల పిలుపు**



సిరిసిల్ల టౌన్ మే 1(తెలంగాణ పత్రిక)మే డే సందర్భంగా సిరిసిల్ల, బి వై నగర్ లోని %జ×ుఖ% భవన్ వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పాల్గొంది. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పర్కాల రవిందర్ మాట్లాడుతూ తరాలు మారినా శ్రామికుల తలరాతలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దోపిడీ రూపం మారింది మినహా కార్మికులు సాధించ వలసిన సమస్యలు చాలా ఉన్నాయన్నారు. ఈ ఆధునిక యుగంలో శ్రామికులు ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. 8 గంటల పని దినం కోసం1886 లో అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ ముందు జరిగిన ప్రదర్శనలో కాల్పులకు మరణించిన వారి సాక్షిగా కార్మిక, శ్రామికుల పోరాటానికి చిహ్నంగానే ప్రతి సంవత్సరం మే డే జరుపుకుంటున్నామనీ , ఇప్పటికీ అనేక రంగాల్లో శ్రమ దోపిడీ జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. బహుళ జాతీయ కంపెనీలు అనేక రకాలుగా కార్మికులను దోచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో %ుూఖుఖీ% రాజన్న సిరిసిల్ల జిల్లా కోశాధికారి అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు ఆడెపు శివ కుమార్, కొత్వాల్ ప్రవీణ్, కోటగిరి లక్ష్మణ్, గాలిపెల్లి సంతోష్ కుమార్, దాసరి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ మే డే సభ కు ముఖ్యఅతిథిగా ఆకారపు అరుణ్ కుమార్ పటేల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక )మేడే సందర్భంగా రామంతాపూర్ లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ మే డే సందర్భంగా అందరికి శు భాకాంక్షలు తెలియజేస్తూ, శ్రమదోపిడీని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ. వేసిన ముందుఅడుగే మే డే అందరూ 1886 లో స్టార్ట్ అయినా ఈ ఉద్యమం ప్రపంచవాప్తంగా సంచరించి ప్రతి ఒక కార్మికుడుకి స్ఫూర్తితో మే డే... గా ఏర్పడిందన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉ ప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టి కి మీ సమస్యలను తీసుకెళ్లి మీకు కావాల్సిన ఎలక్ట్రీషియన్ వాళ్లకి స్థలం, ప్రభుత్వ పథకాలు, యువవికాసం, ఇందర్మిళ్ళు, హాస్పిటల్ లో చికిత్స కోసం ఎల్ ఓ సి సీఎం రిలీఫ్ ఫండ్ కానీ మీకు కావాల్సిన సౌకర్యాలను నా తరుపున జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ అధ్యక్షులు కొండా బాలిరెడ్డి రామంతాపూర్ అధ్యక్షులు గణేష్ వారు అడిగిన మాట ప్రకారం కమిటీకి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేష్ రెడ్డి తో మాట్లాడి మీకు ఏర్పాటు చేస్తాను అని మాట ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో నరేందర్ వెంకటేష్ గౌడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు,

## చేనేత కార్మికులు ఘనంగా మే డే వేడుకలు



గంగాధర (తెలంగాణ పత్రిక మే 01)గర్శకుర్తి గ్రామంలో చేనేత కార్మికులు 139 వ మే డే ను పురస్కరించుకుని కార్మిక సంఘం భవనం వద్ద కార్మికులతో కలిసి అధ్యక్షుడు అలువాల శ్రీశైలం జెండాను ఎగురవేశారు, అధ్యక్షుడు మాట్లాడుతూ చేనేత కార్మికునికి కష్టానికి తగిన ఫలితం రావడంలేదని. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు తయారీ చేయడం వల్ల రోజు వారి కూలి గిట్టుబాటు అయింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత కార్మికులకు చేతి నిండాపని కల్పిస్తాం అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెప్పారు ఇంతవరకు ఎలాంటి పని కల్పించడం లేదు దయచేసి ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చేనేత జౌళి శాఖ ద్వారా మానేత కార్మికులకు గవర్నమెంట్ కు సంబంధించిన వస్త్ర ఉత్పత్తి పని కల్పించాలని పనికి తగ్గ కూలి ఉండేలా చూడాలని ఎమ్మెల్యే ను కోరారు మరియు నేత కార్మికులు అందరూ ఐక్యమత్యంగా ఉండి ప్రతి సంవత్సరం మేడే ఎప్పటికీ ఇలాగే జరుపుకోవాలని మాట్లాడారు, తదుపరి స్వీట్ పంపిణీ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సామల శంకరయ్య, ఉపాధ్యక్షుడు రేణి కుంట దయానంద్, మాజీ అధ్యక్షులు దూస గంగారం, గడ్డం నారాయణ, నేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## రామన్న త్వరగా కోలుకోవాలని అంజన్నకు ప్రత్యేకపూజలు చేసిన కంచర్ల రవి గౌడ్



సిరిసిల్ల, మే 01,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని భారత రాష్ట్ర సమితి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో చంద్రంపేట భక్తంజనేయ స్వామి వారి దేవస్థానము లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు జిమ్ లో వ్యాయామం చేస్తూ గాయపడ్డారు అని వైద్యుల సూచనల మేరకు తగిన విశ్రాంతి తీసుకుంటూ వారు తొరగా కోలుకొని ప్రజా సేవలో వుండాలి అని ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడాలి అని వారు ఎల్లపుడూ ఆయు ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు ప్రజా సేవలో వుండాలి అని ఆ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్ నాయకులు ముగ్ధం అనిల్. జగన్ .బాలకిషన్ . సాయి మనోజ్ .తదితరులు పాల్గొన్నారు.

## జశ్వి కు ఆర్థిక ప్రోత్సహం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు



సత్తుపల్లి, మే 01, (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన నేరేటి సుధాకర్, లక్ష్మి దంపతుల కుమార్తె జశ్వి ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 993 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్ర స్టేట్ నాలగవ ర్యాంక్ సాధించి సత్తుపల్లి నియోజకవర్గం కు పేరు తీసుకు వచ్చిన సందర్భంగా గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు జశ్వి ను సన్మానించి, ఆర్థిక ప్రోత్సహం అందజేశారు. నేరేటి జశ్వి తల్లీ తండ్రులను అభినంధించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో మే డే వేడుకల్లో మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 01, (తెలంగాణ పత్రిక)ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఐఎన్ టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆర్టీసీ కార్మికులతో కలిసి మే డే వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించి, కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, ఐఎన్ టియుసి నాయకులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ఘన విజయం సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

### - ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్

గంగాధర మే 1 (తెలంగాణ పత్రిక) :బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అధిక శాతం పాస్ రేట్‌తో కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు పోటీనిచ్చే స్థాయిలో విజయాన్ని నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగంపై తీసుకున్న సంస్కరణలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పట్ల చూపిన ప్రత్యేక శ్రద్ధ ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన "మన ఊరు-మన బడి" , 'ఇంగ్లీష్ మీడియం పరిచయం', వంటి పథకాలు విద్యార్థుల విద్యా నాణ్యతను మెరుగుపరిచాయి. నూతనంగా నియమించిన మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి ఆధునికీకరణ చర్యలు విద్యార్థులపై సానుకూల ప్రభావం చూపాయి. ఇటీవల విడుదలైన ఫలితాల ప్రకారం, ప్రభుత్వ పాఠశాలల పాస్ శాతం గతేడాది కంటే 1. 47% పెరిగింది. కొన్ని జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో మొదటి పదిలో నిలిచాయి. పలు పాఠశాలల విద్యార్థులు 550 పైన సాధించి, తమ ప్రతిభను చాటారు. ఇది కేవలం విద్యార్థుల విజయం మాత్రమే కాకుండా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మరియు ప్రభుత్వం




కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి విజయానికైనా నాంది అని మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యకు ప్రత్యామ్నాయంగా నిలబడగలుగుతున్నాయి. ఇది ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకమైన ముందడుగు" అని విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం వారిని మెచ్చి అభినందించిండం అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల స్థాయిని మరింతగా పెంచడానికి చర్యలు కొనసాగుతాయని ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ (దిలీప్ )తెలిపారు.

# దేశ వ్యాప్త కులగణన చారిత్రాత్మకం...

### - సాకారం కానున్న బీ సి ల దశాబ్దాల "కల"

ఉమ్మడి వరంగల్ జిల్లా మే 01 (తెలంగాణ పత్రిక)భారత దేశంలో జనగణనతో పాటు కులగణనకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చారిత్రాత్మకం . సమాజంలో నివసిస్తున్న మానవుల మధ్య అసమానతలు తొలగాలని సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా ఉద్యోగరంగాలలో వృత్తుల సందర్భంగా ఏర్పడ్డ కులాలకు వారి వారి జనాభాకి నిష్పత్తి ప్రకారం వాటాదక్కాలనేది మేదావి, బుద్ధి జీవుల సంకల్పం. రాజ్యాంగ బద్దంగా ప్రతి పది సంవత్సరాలకు జనాభ లెక్కల లాగే కులాల లెక్కలు తేల్చాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించిన విషయం విదితమే. గత కొన్ని దశాబ్దాలుగా సమాజంలో నూటికి పదిశాతం కూడ లేని అగ్రవర్ణాలే 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రాకుండా ఎస్సి, ఎస్టీ,బీసి, మైనార్టీలను కేవలం ఓట్లువేసె ఓటర్లుగానే చూడడం చట్టాల ను తమకు అనుకూలంగా మార్చుకుంటూ వస్తున్నారు. కాగా తమ కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం వాటా దక్కాలని అందుకు దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన జరగాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దేశంలోని పలు రాష్ట్రాలలో బి.సి కులసంఘాలు దశాబ్దాలుగా ఉద్యమిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గత 2023 డిసెంబర్ లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ముందు భారత్ జోడో యాత్ర చేపట్టిన సందర్భంగా జనగణనతో పాటు దేశవ్యాప్తంగా కులగణన జరగాలనే సంకల్పంతో పాదయాత్ర చేసిన విషయం తెలిసిందే. రాహుల్ గాంధీ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో సీ.యం రేవంత్ రెడ్డి టీం రాష్ట్రంలో కులగణను ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర అసెంబ్లిలో బీసి బిల్లును, ఎస్సి వర్గీకరణ బిల్లును, ప్రవేశపెట్టి ఆమోదించిన వెనువెంటనే కేంద్రానికి పంపడం బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. దేశంలోని ఆయా రాష్ట్రాలు సైతం హర్షం వ్యక్తం చేశాయి. దేశంలోని పలు రాష్ట్రాలలోని



బి.సి. సంఘాల ఒత్తిడితో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సైతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్నే అనుసరించడం ఆయా రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారడం విశేషం. బీసి మేధావులు కుల సంఘాల నేతలు గత కొన్ని దశాబ్దాలుగా కులాల లెక్కలు తేల్చాల్సిందేనన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతుండడంతో ఎట్టకేలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మోడి ప్రభుత్వం వారి కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగణన చేపట్టాలని తీర్మాణించడంతో బీసి కులాల దశాబ్దాల కల సాకారం కానుంది. కేంద్ర ప్రభుత్వం వారి మంత్రివర్గం దేశవ్యాప్త కులగణనకు సై అనడంతో సుదీర్ఘంగా కులగణన కోసం పోరాడుతున్న బీసి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. కేంద్ర%శీ% పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా వున్న కాంగ్రెసు పార్టీ అగ్రనేతరాహూల్ గాంధీ, ఆపార్టీ ఎంపీలు పలుమార్లు పార్లమెంటు వేదికగా కోరడంతో పాటు తెలంగాణ రాష్ట్రం సాహసం చేయడం కూడ ఇందుకు బీజం నాటిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసిల పట్ల సానుకూలంగా వుందనే సంకేతాలు ఇచ్చింది. దేశంలోని బీసిలు, ప్రతిపక్ష పార్టీలు, కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. కులాల లెక్కలు తేలాకనైనా వారి జనాభా థామాషా ప్రకారం రాజ్యాధికారం దక్కాలని ఆర్థిక అంతరాలు తొలగాలని కోరుకుందాం.

**వ్యాస కర్త సోమిడి అంజన్ రావు (బీసి ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు)**

# మేడే స్ఫూర్తితో కార్మిక ,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

### - దూపటి వెంకటేష్ సిపిఎం ఆలేరు మండల కార్యదర్శి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మే 01కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి విధానాలను ఎండ గడుదామని నాటి మేడే స్ఫూర్తితో హక్కుల రక్షణకై పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం రోజున మండల వ్యాప్తంగా 'మేడే' సందర్భంగా శర్బన పురం , గొలనుకొండ గ్రామాల్లో జండావిష్కరణలు జరిగినాయి .అనంతరం ఏర్పాటు చేసిన సభలకు ముఖ్య అతిథిగా హాజరైన మండలకార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ..కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ కార్మికులకు హక్కులు,అవకాశాలు లేకుండా చేస్తున్నారని ప్రాచీన యుగంలో శ్రామికులను శ్రమదోపిడి చేసుకున్న విధంగా నేటి సమాజంలో పని గంటల ను పెంచి పురాతన వ్యవస్థను తీసుకువచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు పని గంటలు పెరగడంతో కార్మికులపై తీవ్రమైన భారం పడి వారు నిరుద్యోగులుగా మారుతున్నారని దీంతో నిరుద్యోగం మరింత తీవ్రమవుతుందన్నారు, కార్మికులకు పని గంటలను 8 నుండి 12 గంటలకుపెంచి కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో సమ్మె చేసే హక్కు,పోరాడే హక్కు ప్రశ్నించే హక్కులు లేకుండా



చేయడం కోసం అనేక కుట్రలను ముందుకు తెస్తుందని బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగి ప్రజల ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని రైతులు కూలీలుగా మారుతున్నారని విమర్శించారు .కేంద్ర బిజెపి ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్ల, పెట్టుబడుదారుల బొజ్జ నింపుతుందన్నారుఅదేవిధంగా దేశంలో 50% మంది ప్రజల వద్ద 3% శాతం సంపద కూడా లేకుండా పోయిందన్నారు. మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులను కూలీలుగా మార్చే ప్రయత్నాలు చేసిందని రైతాంగ తిరుగుబాటుతో వెనక్కు తగ్గిందన్నారు. దేశంలో రోజు కూలి 300 రూపాయలకు పడిపోయిందని ప్రజలు మూడు పూటల పౌష్టికాహారంతో కూడిన తిండి తినలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిధుల లేమితో నీరుగార్చే ప్రయత్నం చేస్తూ పథకాన్ని తొలగించే కుట్రలు చేస్తుందన్నారు ప్రజలు, కార్మికులు, కర్శకులు బిజెపి పాలనపై తిరగబడి వారి విధానాలను ఎండగట్టాలని మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, సంగీరాజు, మధ్యబోయిన ఉప్పలయ్య , కారే రాజు , మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ గడ్డమీద నరేష్ బుగ్గ ఎర్రయ్య, బోడ హనుమంతు, సంఘీ ఉపేంద్ర,బాకీ సంపూర్ణ, మాటూరు మంగ,బద్దం ముత్తిరెడ్డి,రామ చర్ల సిద్ధులు,సూదగాని నరేందర్,మల్లేష్,అంగడి శ్రీను, జహంగీర్,యాదగిరి అశోక్ ,శ్రీను,బాబు,శ్రీమాన్ హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలి...



### - రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 1 ( తెలంగాణ పత్రిక )రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో మల్కాజిగిరి జోన్ లోని నేరేడ్ మెట్ సీపీ కార్యాలయంలో మెగా హెల్త్ క్యాంప్ ను విజయవంతంగా నిర్వహించారు. రాచకొండ కమిషనర్, ఆర్కేఎస్సీ చైర్మన్ జి.సుధీర్ బాబు ఐపీఎస్ ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా వైద్య సేవలను అందుకున్నారు. అనంతరం రాచకొండ సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల దృష్టి సారించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ ఆరోగ్య శిబిరంలో మామోగ్రఫీ, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ నోటి క్యాన్సర్ స్క్రీనింగ్తో పాటు ఎక్స్రే



అల్ట్రాసౌండ్ స్కానింగ్తో సహా వివిధ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందించారు. దీనికి అదనంగా, సోలిస్ ఐ కేర్ హాస్పిటల్స్ డిజిటల్ ఉచిత కంటి పరీక్ష అందించగా, సౌజన్య దంత సంరక్షణ ఆసుపత్రులు దంత సంరక్షణకు అవసరమైన పరికరాలు మౌలిక సదుపాయాలను అందించాయి. డాక్టర్ కె.కల్పన రఘునాథ్ క్యాన్సర్ ని ముందుగానే గుర్తించడం, దాని నివారణ చికిత్సా, జీవనశైలి మార్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీలు పద్మజ ఐపీఎస్, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డిసిపి ఉషా విశ్వనాథ్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డిసిపి సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, ఉమెన్ ఫోరం జాయింట్ సెక్రటరీ రాధిక నాథ్, ఆర్కేఎస్సీ చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా సైదులు మృతి భాధాకరం...



మఠంపల్లి, మే 1(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లిలో హార్ట్ స్ట్రోక్తో మరణించిన జిట్ట సైదులు మృత దేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదురి కిషోర్ రెడ్డి ఆయన వెంట శుభోదయయువజన సంఘం అధ్యక్షులు గాదె జయభారత్ రెడ్డి, ఏసమల్ల రాములు, గోపయ్య, వీరస్వామి, వీరయ్య, ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

# పదిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 1.వీణవంక మండలం చల్లూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో పది పరీక్షలు రాసిన 60 మంది విద్యార్థులకు, 60 మంది ఉత్తీర్ణులు కాగా, ఎన్ నక్షత్ర 562 మార్కులు సాధించి, మండల్ సెకండ్ ర్యాంకర్ గా, ప్రభుత్వ పాఠశాలలకు టాప్ ర్యాంకర్ గా నిలిచింది.విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి , హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోనే ప్రథమ స్థానాల్లో నిలిచారు. గురువారం అత్యుత్తమ ప్రతిమ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ అభిలాష్ రెడ్డి, ఎస్సై తిరుపతి హాజరయ్యారు. ఉత్తమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... విద్యార్థుల తలరాతలు మార్చేది విద్య అని, ఉత్తమైన విద్యతోనే దేశ భవిష్యత్తు మారుతుందని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, దేశం గర్వించే స్థాయికి ఎదగాలని



కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార చారి, ఉపాధ్యాయులు ఉమా రెడ్డి, సునీత, రాజేంద్రప్రసాద్, రామస్వామి, సుమాంజలి, తిరుపతి, రజిని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కోదాడ: మే 01(తెలంగాణ పత్రిక ప్రతినిది) కోదాడలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టియు సి) జిల్లా అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూనియన్ అధ్యక్షులు యాతాకుల మధుబాబు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తెస్తున్నటు వంటి వైద్య ఆరోగ్యశాఖ యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు అనేక ఏళ్లుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు నిర్దిష్ట వేతనం అందించాలని. ఆరోగ్య భీమా కల్పించాలని, ఆశా కార్యకర్త చనిపోతే ఆ కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు, తెలంగాణ ఉద్యమకారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు



రాయపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్లు కత్తిబోయిన శీను, పెండే వెంకటేశ్వర్లు, రాజు, ఆశా కార్యకర్తల నాయకులు కలమ్మ, విజయలక్ష్మి, బి.అరుణకుమారి, సునీత, లక్ష్మి, జి అరుణ, ముత్యాల రాణి ,రాధా, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కొత్తగూడెం టౌన్ మే 01( తెలంగాణ పత్రిక )మే డే కార్మికుల దినోత్సవ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో కొత్తగూడెం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరించి, మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సలహాదారులు గుమ్మడి ప్రసాద్, ట్రెజరర్ కుడిపాక కోటేశ్వరరావు, కమిటీ మెంబర్లు మంగీలా కాసిం, రియాజ్, సారయ్య, సల్లూరి భాస్కర్, అల్లం నాగేశ్వరరావు, సుబ్బారావు, కార్మికులు పాల్గొన్నారు.



# ఆనంద ఉత్సాహంతో అంగన్వాడీ టీచర్లు

**- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

వనపర్తి జిల్లా పెబ్బేరు01మే (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కాలం నుంచి ఎండాకాలం సెలవులు ఇవ్వాలని పోరాడిన అంగన్వాడి టీచర్లు, ఈనాటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎండాకాలం సెలవులు ప్రకటించడంతో ఆనంద ఉత్సాహంతో,పెబ్బేరులో గురువారం రోజు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు సిఐటియు అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



# సీఎం సహకార నిధి చెక్కు పంపిణీ చేసిన నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా- మామడ- మండల్ రిపోర్టర్ మే, 1,( తెలంగాణ పత్రిక)మామడ మండలంలోని పోన్కల్ గ్రామానికి చెందిన వెలుమల గంగవ్వ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకుంది అధిక ఖర్చులు కావడంతొ నిర్మల్ డిసిసి అధ్యక్షులు కూచాడీ శ్రీ హరి రావు గారి వద్దకు వచ్చి సీఎం సహాయనిధి ఇప్పించగలరని ఆ యొక్క కుటుంబ బాధితులు కోరడంతో ఆ కుటుంబానికి డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు చొరవ తీసుకోవడంతో గురువారం రోజున సీఎం సహకార నిధి నుండి 28000 చెక్కును అందజేయడం జరిగింది ఇందులో నాయకులు లింగన్న శేఖర్ నర్సారెడ్డి వారి వెంట ఉన్నారు



# ఘనంగా మేడే వేడుకలు...



దుబ్బాక ప్రతినిధి, మే01(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలొ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గురువారం కార్మికల జెండాను హమాలి కార్మికుల సంఘము అధ్యక్షడు చిక్కుడు దుర్గయ్య జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కృషి చేయాలన్నారు.అనంతరం మిఠాయిలు పంచుకొని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తోగుట ప్రెస్అధ్యక్షడు ఊళ్లేంగాల సాయి, నాయకులు చిక్కుడు గోపాల్, శ్రీశైలం, బోయిని బాలరాజ్, బర్రెంకల యాదయ్య, దూలం రామగౌడ్, ఐకేపి సిబ్బంది. హమ్మలి కార్మికులు చిక్కుడు స్వామి, యాదయ్య, గొపని విజయ్ కుమార్, పిల్లిట్ల సంజీవ్, యాదగిరి, బర్రెనకల బాల్ రాజ్, లింగాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసు లో ఉన్న ఎడ్లను అనధికారికంగా, దుర్వినియోగం చేస్తే గోశాల యజమానులపై కఠిన చర్యలు

**- ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- మే 01 :- గుడిహత్నూర్ నందు కామధేను గోశాల యజమాని, నిర్వాహకుని పై కేసు నమోదు.గోషాల యజమానులకు కోర్టు ఆధీనంలో, కేసులో ఉన్న ఎడ్లను జాగ్రత్తగా కాపాడాలి అని సూచన.వివరాల ప్రకారం :-క్రైమ్ నెంబర్ 51 /25 చెందిన కేసులో 15 ఎడ్లను కామదేను గోశాలకు పంపగా, కామదేను గోశాల గోశాల యజమాని ఆర్యన్, నిర్వాహకుడు రాజు అందులోని 11 ఎడ్లను ఇతరులకు అనధికారికంగా, దుర్వినియోగం చేసి ఇవ్వడం జరిగిందని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. ఈ విషయంపై గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు సుమోటో గా కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎ1 ఆర్యన్ , ఎ2 రాజు పై క్రైమ్ నెంబర్ 80/25 తో అండర్ సెక్షన్ 316(3), 314 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గోశాల యజమానులకు పలు సూచనలు చేస్తూ కోర్టు ద్వారా కానీ, కేసు నమోదు ద్వారా గోశాలలో తాత్కాలికంగా ఉంచిన ఎడ్లను అమ్మడం గానీ, ఇతర రైతులకు కిరాయికి గాని ఇవ్వడం చేయరాదని, వాటిని



దుర్వినియోగం చేసుకోకుండా ఉండాలని సూచించారు. దుర్వినియోగం చేసిన, ఇతర చత్ర వ్యతిరేక పనులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# ఫలించిన బీసీల పోరాటం...

**- దేశవ్యాప్తంగా కులగనన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

సిరిసిల్ల, మే 01,(తెలంగాణ పత్రిక)దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు,సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం రోజున బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్ మరియు ఇతర బీసీ కులసంఘాల నాయకులతో కలిసి పర్శ హన్మాండ్లు మాట్లాడారు,కులగణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం సందర్భం గా బీసీ శ్రేణులతో కలిసి స్వీట్స్ పంచుకున్నారు,అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ,దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్రంలో బీసీలకు ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక దశాబ్దాలుగా బీసీలుగా ఉద్యమిస్తున్నామని పర్శ హన్మాండ్లు అన్నారు,గతంలో సుప్రీంకోర్టులో మేము బీసీ కుల గణన చేయ%శీ% అని ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆఫిడవిట్ కూడా సమర్పించారని కానీ మా బిసి సంక్షేమ సంఘం అదేవిధంగా దేశంలోని అనేకమైన ఓ బి సి సంఘాలు, ప్రజాసంఘాల పోరాట%శీ%, ఉద్యమాల వల్ల మా డిమాండ్ కు తలొగ్గి నెరవేరుస్తున్నారని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు అన్నారు, అందులో భాగంగా కేంద్రం పైన ఒత్తిడి చేస్తున్నామని ఆ ఒత్తిడికే ఈ ప్రధాన డిమాండ్లో ఒకటైన కులగనను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని అందుకు మేము హర్షం వ్యక్తం చేస్తున్నామని పర్శ హన్మాండ్లు అన్నారు,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా దేశవ్యాప్తంగా కులగనన డిమాండ్ ను జాతీయస్థాయిలో ఒక ఎజెండా అంశంగా తీసుకొచ్చారని అందుకు రాహుల్ గాంధీ ఈ సందర్భంగా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పర్శ



హన్మాండ్లు పేర్కొన్నారు, 11సంవత్సరాల నుండి బీసీల కొరకు ఒక్క మంచి పని కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయలేదని ఇదే ఈ బీజేపీ చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని బీసీలుగా మేము చెప్పుకునేందుకు ఇది ఒక అవకాశం అని సందర్భంగా పర్శ హన్మాండ్లు అన్నారు,ఏది ఏమైనా ఆలస్యమైనా బీసీల చిరకాల వాంఛను ఆచరణలోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా వర్ష హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు,మేము ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన పోరుబాట ధర్నా అందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కేంద్రం దిగివచ్చిందని పర్శ హన్మాండ్లు తెలిపారు,తెలంగాణ , బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై సామాజిక రిజర్వేషన్లపై 50% రిజర్వేషన్ ఎత్తివేయాలి తెలంగాణలో 42 శాతం బీహార్లో 65 రిజర్వేషన్ కేంద్రం వెంటనే ఆమోదించాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు ,దేశవ్యాప్తంగా కుల గణన మొదలుపెట్టి వేగవంతంగా పూర్తి చేసి మాట మీద నిలబడి చిత్తశుద్ధితోబీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు బీసీల పోరాటం ఆపేది లేదని పర్సన్ హనుమాన్లు అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు కమలాకర్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు గొప్పదేవయ్య ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్,ఇల్లంత కుంట తిరుపతి , బచ్చు ప్రసాద్ ,సామల తిరుపతి,కొండ విజయ్,తొట్ల మల్లేశం,తొట్ల మల్లేశం,రోహిత్ యాదవ్ ,కొండయ్య,దామోదర్ ,శ్రీనివాస్ ,నరేందర్,శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

# ఘనంగా మే డే వేడుకలు....

నంగునూరు, మే 01(తెలంగాణ పత్రిక):అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల వ్యాప్తంగా సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘాల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంగునూరు లో సీఐటీయూ మండల అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి, అక్కెనపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి అప్పిస వెంకటయ్య, రైతు బంధు సమితి మండల మాజీ చైర్మన్ బద్దిపడగ కిష్టారెడ్డి, సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద హమాలీ కార్మిక సంఘం, మగ్దుంపూర్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన సంఘాల నాయకులు మాట్లాడుతూ 1886లో అమెరికాలో 8 గంటల పని దినం కోసం కార్మికులు సమ్మె చేశారని చెప్పారు. చికాగోలోని హేమార్కెట్ స్క్వేర్‌లో జరిగిన ఒక నిరసన హింసాత్మకంగా మారడంతో చాలా మంది కార్మికులు, పోలీసులు మరణించారని తెలిపారు. ఈ సంఘటనను గుర్తు చేసుకోవడానికి, కార్మికుల ఐక్యతను చాటడానికి 1889లో



ఇంటర్నేషనల్ సోషలిస్ట్ కాంగ్రెస్ మే 1వ తేదీని అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెదురు తిరుపతి, బంగారు నర్సింలు, పరకాల తిరుపతిరెడ్డి, బెదురు మల్లేశం, గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షురాలు బాలనర్సవ్వ, వెంకటనర్సయ్య, పిడిశెట్టి రాజయ్య, నాగరాజు, రఘుపతి, రామచంద్రం, రాజమల్లు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఎండలు మండుతున్నాయ్...

వేసవి కాలం వచ్చేసింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు కేవలం సాధారణ ప్రజలకే కాకుండా, మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారికి అదనపు సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను (బ్లడ్ షుగర్ లెవెల్స్) అదుపులో ఉంచుకోవడం ఈ కాలంలో మరింత కీలకంగా మారుతుంది. వేడి వాతావరణం శరీరం ఇన్సులిన్‌కు స్పందించే తీరును, చక్కెర స్థాయిల నియంత్రణను ప్రభావితం చేస్తుంది. మరి వేసవి వేడి షుగర్ లెవెల్స్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది, దానిని ఎలా ఎదుర్కోవాలో వివరంగా తెలుసుకుందాం.వేసవిలో ఎదురయ్యే ప్రధాన సమస్య డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం). ఇది రక్తంలో చక్కెర గాఢతను పెంచి, షుగర్ లెవెల్స్ పెరగడానికి కారణమవుతుంది. అధిక దాహం, అలసట, తల తిరగడం, నోరు పొడిబారడం వంటి లక్షణాలు డీహైడ్రేషన్‌ను సూచిస్తాయి. వేసవిలో చాలామంది శారీరక శ్రమ, వ్యాయామాలు పెంచుతారు. ఇది సాధారణంగా షుగర్ లెవెల్స్ తగ్గడానికి మంచిదే అయినా, అధిక వేడి వల్ల త్వరగా అలసిపోవడం, డీహైడ్రేషన్‌కు గురవడం జరిగి, చక్కెర స్థాయిల నియంత్రణపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. ఎక్కువ సేపు అధిక ఉష్ణోగ్రతలకు గురికావడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి, గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. మధుమేహం ఉన్నవారికి వడదెబ్బ (హీట్ స్ట్రోక్) లేదా వేడి సంబంధిత అనారోగ్యాల (హీట్ ఎగ్జాషన్) ప్రమాదం ఇతరులతో పోలిస్తే ఎక్కువ.